నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

గురువారం | 21 ఆగస్టు 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 301
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం త్రయోదశి మ.12.54 వరకు, పుష్యమి రా.1.19 వరకు వర్జ్యం ఉ.9.30 నుంచి 11.12 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.58 నుంచి 10.39 వరకు తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు

### ఇండియాకు అగ్రరాజ్యం
# తీవ్ర అన్యాయం

● ప్రస్తుతం సవాళ్లతో కూడిన పరిస్థితి ఎదుర్కొంటున్న భారత్ ● భవిష్యత్తులోను భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం ● అగ్రరాజ్యం అడుగడుగునా అడ్డుకట్టలేసేందుకు ప్రయత్నం ● రష్యా దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ ఆగ్రహం



6లో

తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్ పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు.

### భారత్‌పై అమెరికా
# ద్వంద్వ వైఖరి


● నిజమైన శత్రువును కాకుండా ఎప్పుడూ భారత్‌నే టార్గెట్ చేస్తోంది ● దాదాపు 35 ఏళ్ల క్రితం నుంచి ఇదే పరిస్థితి ● 1989లోనే ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు ● అన్ని రంగాలలో భారత్ అభివృద్ధికి అడ్డు పుల్లలు ● 'రష్యా, చైనాల నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఎడతెగని ప్రయత్నాలు



6లో

అగ్రరాజ్యం అమెరికా భారత్ పట్ల ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. మనం పోటీపడుతున్న ప్రతి రంగంలోనూ అది అడ్డంకులు సృష్టిస్తోంది అని భారత వాణిజ్య శాఖామంత్రి పేర్కొన్నారు. 1989లో ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు చేపట్టింది. దీనిని విమర్శిస్తూ రాజీవ్ గాంధీ సర్కార్లోని వాణిజ్య మంత్రి దినేశ్ సింగ్ చేసిన ఆరోపణలే అవి.

### లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5లో

● రాణించిన ఐటీ స్టాక్స్
● మళ్లీ 25 వేల ఎగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. ఐటీ స్టాక్స్ మద్దతుతో లాభాల్లో స్థిరపడ్డాయి.

### ఢిల్లీ సీఎంపై
# దాడి..!



● ప్రజా దర్బార్‌లో చెంపపై కొట్టిన దుండగుడు ● నిందితుడిని అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది ● సీఎంకే రక్షణ లేకపోతే ఎలా అని కాంగ్రెస్ ప్రశ్న ● రాజధానిలో మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన

వివరాలు-6లో

### ఉప రాష్ట్రపతి పదవికి
# ఎన్డీయే అభ్యర్థి




వివరాలు-6లో

# ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రా

● స్టార్టప్‌లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ● అమరావతితో పాటు ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు ● రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు ● ఆర్టీఐహెచ్ ప్రారంభంలోనే ఇన్నోవేషన్ బిజినెస్ స్టార్టప్ లకు రికార్డు స్థాయి రిజిస్ట్రేషన్లు



2లో



సూర్య వెబ్‌సైట్



సూర్య ఈ - పేపర్

### స్వపక్షంలో కుమ్ములాటలు
# మిత్రులతో విభేదాలు

● కూటమి నేతల మధ్య పొలిటికల్ ఫైటింగ్..? ● సర్ది చెప్పలేక మూడు పార్టీల నేతలు సతమతం ● ఎవరి వాదన వారిదే ● ఫస్ట్ టైం ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనే సమస్య




2లో

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలోని. భాగస్వామి పక్షాలైన తెదేపా, జనసేన, బిజెపి పార్టీల మధ్య అక్కడక్కడ అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయని తెలుస్తోంది. అయితే ఈ విషయంలో మొదటిసారిగా ఎమ్మెల్యేలు గెలిచిన వారు ప్రాతినిధ్య వహిస్తున్న నియోజకవర్గాల్లో ఈ సమస్య లు ఎక్కువగా వస్తున్నట్లు తెలుస్తోంది.

### అర్హులైన నేతన్నలకు
# ముద్ర రుణాలుఇస్తాం

● డిసెంబర్ నాటికి 70 శాతం మేర లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి ● నూతన చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేయండి ● నేతన్న సంక్షేమ పథకాలపై సక్సెస్ మీట్‌లు నిర్వహించండి ● చేనేత, జౌళి శాఖ సమీక్షలో మంత్రి సవిత

అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఫలాలు అందజేసేలా గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.



3లో

### ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తాం

● సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందాం ● సమస్యల పరిష్కారానికి అందరం కృషిచేద్దాం ● రష్యా,యూరోపియన్ యూనియన్ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి!


### స్వదేశీ ఆటలను
# ప్రోత్సహిద్దాం



2లో

● టోర్నమెంట్‌లో తలపడనున్న 8 జట్లు ● యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్ 2025 ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

### అంతా ఇంతే!




గురువు గారూ సదా మీ సేవలో !

### ఆన్‌లైన్ గేమింగ్‌కు
# అడ్డుకట్ట



6లో

● ఇక ఈ చట్టం పరిధిలోకి సెలబ్రిటీలు ● ప్లే, విన్ అంటూ చేసే ప్రచారాలు, డబ్బులకు ఆశపడి మోసపోతున్న యువకులు ● కీలక చర్యలు తీసుకునే దిశగా కేంద్రం అడుగులు

### ఇన్నోవేషన్ ఆఫ్ ఇండియాగా ఏపీ
# తీర్చుదిద్దుతాం

● విద్యార్థి దశ నుంచే యువత ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి ● ప్రతిఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలి ● ప్రతి ఒక్కరం ముందుకు సాగుదాం ● ఆవిష్కర్తలకు సహాయ, సహకారాలు అందిస్తాం ● రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు, వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం. ప్రతి యువకుడు విద్యార్థి దశ నుంచే మెరుపులాంటి ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. మంగళగిరి సమీపంలో ఎన్ హెచ్ -16 పక్కన కొత్తగా నిర్మించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.




2లో


### ఆరోపణల ఆధారంగానే పదవులు
# ఊడుతాయా?

● పీఎం, సీఎం తొలగింపు బిల్లులపై ఎంపీల నిరసన ● ఆరోపణలు, అరెస్టుల ఆధారంగానే పదవీ గండం ● కొత్త బిల్లులు పూర్తిగా విధ్వంసకరమైనవని ఆగ్రహం ● సంయుక్త పార్లమెంటరీ కమిటీకి బిల్లులు



6లో


ప్రపంచాన్ని మార్చడం ముఖ్యం కాదు. ముందు నువ్వు మారడం ముఖ్యం.
- ఆరుద్ర



ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు, హృదయంలో ఉంటుంది.
- ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ




నిన్న నుంచి నేర్చుకో, నేటి కోసం జీవించు, రేపటి గురించి ఆశించు
- ఆశావాది ప్రకాశరావు



# ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రా

**● స్టార్టప్‌లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ● అమరావతితో పాటు ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు ● ఆర్టీఐహెచ్ ప్రారంభంలోనే ఇన్నోవేషన్ బిజినెస్ స్టార్టప్‌లకు రికార్డు స్థాయి రిజిస్ట్రేషన్లు ● 24 గంటల్లో రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ● రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు**



అమరావతి, ఆగస్టు 20: ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. యువత ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదు చోట్ల ఇన్నోవేషన్ కేంద్రాలను హబ్ అండ్ స్పోక్ మోడల్ లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. బుధవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నాం. రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక సమయం. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారు. రతన్ టాటా ఆలోచనల్ని భవిష్యత్ తరాలకి అందించాలన్న లక్ష్యంతోనే ఇన్నోవేషన్ హబ్ లను ప్రారంభించాం. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురంలోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయి. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో ఇన్నోవేషన్ కేంద్రాలు ఉండాలని నిర్ణయించాం. యువతకు ఉన్న వినూత్న ఆలోచనల్ని క్రోడీకరించి ప్రోత్సహించేలా ఈ ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుంది. యువపారిశ్రామిక వేత్తలు అవకాశాలను వాడుకోండి. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను. ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటీకి సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా. అగ్రిటెక్ లో ఇన్నోవేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, ఇలా అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. అని సీఎం వివరించారు.

**ఇంటికో పారిశ్రామిక వేత్త**

ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామిక వేత్త రావాలనేదే నా నినాదం. ఈ లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు పనిచేస్తాయి. సరైన ప్రభుత్వ విధానాలు అవలంభిస్తే ఆదాయం, సంపద వస్తుంది. భవిష్యత్ అంతా ఐటీ రంగానిదేనని నాడు గుర్తించాను. దేశంలో ఎవరూ చేయనంతగా ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాం. సంపద సృష్టి జరగాలంటే ఆర్థిక వృద్ధి అవసరం. గత 10 ఏళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. అప్పుడు సంపద మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి నగరాన్ని సిద్ధం చేస్తున్నాం. ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రచించాం. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు నాకిచ్చాడు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధించటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్ గా అభివృద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం. అని చంద్రబాబు చెప్పారు.




**సంపద ఫుల్... సంక్షేమం డబుల్**

మరింత సంపద సృష్టించాలి. అప్పుడు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది... సంక్షేమం చేయవచ్చు. కమ్యూనిజం, కేపటలిజం ఏమీ ఉండదు. టూరిజమే ఉంటుంది. టూరిజం కూడా అత్యధిక ఉపాధి కల్పించే రంగం. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యం. ఒక వైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పీ4 కింద పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఓవైపు సంపద సృష్టి.. మరోవైపు పేదల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మారుస్తాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటమే లక్ష్యం. 704 పౌర సర్వీసులు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజలకు అందుతున్నాయి. డేటా లేక్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం, పౌరసేవలు ఇలా అన్నిటినీ అనుసంధానం చేశాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం డిజైనర్స్ సెంటర్ ప్రాజెక్టులోనూ టాటాలో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం కుప్పంలో అమలు అవుతోంది. దీనికి సంజీవని అని పేరు పెట్టాం. సంజీవని ద్వారా ప్రపంచంలో ఉన్న వైద్య చికిత్సల టెక్నాలజీని ఒక చోటకు తెచ్చి రాష్ట్రంలోని అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది మా లక్ష్యం. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ...స్టార్టప్స్ లకు ఎన్నో అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ కేంద్రాల ద్వారా ఆరోగ్యం, డిఫెన్స్, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో పరిష్కారాలకు అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ హబ్ ల ద్వారా స్థానిక, ప్రాంతీయ, దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అంశాలకు పరిష్కారం దొరుకుతుంది. ఎన్నో ఆలోచనల సమాహారంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మారుతుందని ఆశిస్తున్నా. సీఎం చంద్రబాబు తన దార్శనికతతో కొద్ది సమయంలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు రూపం ఇచ్చారు. అని చెప్పారు.

**రికార్డుల స్థాయిలో రిజిస్ట్రేషన్లు**

ఏపీలో ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్ ల కోసం రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 24 గంటల్లో ఈ స్థాయి రిజిస్ట్రేషన్లు జరగటంపై ఏపీ ఇన్నోవేషన్ సొసైటీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైంది. గిన్నిస్ వరల్డ్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు అందచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో వివిధ స్టార్టప్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ ఛైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ ఛైర్మన్ గల్లా జయదేవ్ తదితరులు హాజరయ్యారు.

# ఇన్నోవేషన్ ఆఫ్ ఇండియాగా ఏపి

**● విద్యార్థి దశ నుంచే యువత ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి ● ప్రతిఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలి ● ప్రతి ఒక్కరం ముందుకు సాగుదాం ● ఆవిష్కర్తలకు సహాయ, సహకారాలు అందిస్తాం ● రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు, వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం. ప్రతి యువకుడు విద్యార్థి దశ నుంచే మెరుపులాంటి ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. మంగళగిరి సమీపంలో ఎన్ హెచ్ -16 పక్కన కొత్తగా నిర్మించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఇన్నొవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఎపిని తీర్చిదిద్దేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో కలసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈరోజు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మీ ముందు నిలబడటం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాదు రాష్ట్రంలోని లక్షలాది యువతకు ఆశాకిరణం, విశ్వాస ప్రకటన, ఆంధ్రప్రదేశ్ ఏదైనా సాధించగలదనే వాగ్దానం. ఈ హబ్ భరతమాత ముద్దుబిడ్డ రతన్ టాటా జీ అత్యున్నత నైతిక విలువలు, మహోన్నత వ్యక్తిత్వ స్ఫూర్తితో నెలకొల్పబడింది. నేడు ఈ హబ్‌ను దివంగత రతన్ టాటాజీ ఆదర్శాలకు అంకితం చేస్తున్నాం. రాజకీయ నాయకుడిగానే మీకంతా తెలిసిన చంద్రబాబు ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త. అయితే హెరిటేజ్ ప్రారంభానికి ముందు ఆయన మూడు కంపెనీలు పెట్టి విఫలమయ్యారు. ఆ తర్వాత చిత్తూరు జిల్లాలో రైతులకు సాయం చేయాలన్న సంకల్పంతో హెరిటేజ్ ప్రారంభించారు. ఆ సంస్థ ఈరోజు 12 రాష్ట్రాలకు విస్తరించి రూ.5వేల కోట్ల వ్యాపారం చేస్తోంది. వైఫల్యాలతో ఆయన తన ప్రయాణాన్ని ఆపలేదు. ఏదైనా సాధించాలంటే పట్టుదల, నిబద్ధత, ఓర్పు ఉండాలి. అప్పుడే మనం అద్భుతమైన ఫలితాలను సాధించగలం. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబు నాయుడు ఆ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ లో పునరావృతం చేయాలని నేను కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది చంద్రబాబు లక్ష్యం. అమరావతిని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. బాబు నేతృత్వంలో రెండోసారి మంత్రిగా పనిచేస్తున్నాను. ఆయనతో కలిసి పనిచేయడం చాలా కష్టం. ఉదయం 10గంటలకు టాస్క్ ఇచ్చి, కేవలం 15 నిమిషాల వ్యవధిలో ఆ పని ఎక్కడవరకు పూర్తయిందని అడుగుతారు. ఆంధ్రప్రదేశ్ లో గత 14 నెలల కూటమి పాలనలో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలను అమలు చేస్తూ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించగలిగాం. గత అయిదేళ్లపాలన తాలూకు అవలక్షణాలను తొలగించి అభివృద్ధి పథంలో ప్రత్యేక గుర్తింపు తేగలిగాం. ఎపి పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్ గా అంగీకరించి, మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు రతన్ టాటాజీ కన్నుమూసినవుడు మేం క్యాబినెట్ మీటింగ్ లో ఉన్నాం. వెంటనే ముంబాయి వెళ్లి ఆయనకు నివాళులర్పించి తిరిగి వచ్చేటప్పుడు దేశానికి ఎంతో సేవలందించిన ఆ మహనీయుని పేరిట ఏదో ఒకటి చేయాలని భావించాం. ఆయన ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేశాం. దీనిద్వారా పారిశ్రామికవేత్తలకు పూర్తిస్థాయి మద్దతు ఇచ్చేందుకు పారదర్శకమైన యంత్రాంగాన్ని తయారుచేశాం. ఆవిష్కరణలు అంటే కేవలం ఐటి ఆధారిత సాంకేతికలు మాత్రమే కాదు. గ్రామాల నుంచి గ్లోబల్ స్థాయి వరకు అన్నిరంగాల్లో ఆవిష్కరణలు జరగాలి. యువత వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తే యావత్ ప్రపంచం మీరు తయారుచేసే ఉత్పత్తులను ఆదరిస్తుంది. ఆరోగ్య సంరక్షణ, బయో డిగ్రేడబుల్ వంటి రంగాల్లో ఔత్సాహికులకు అపారమైన అవకాశాలున్నాయి. యువత తమ వినూత్నమైన ఆలోచనలకు పదును పెడితే వారికి అన్నివిధాలా సహకరించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. విద్యతోపాటు నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకే రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటుచేశాం. అమర్ రాజా బ్యాటరీ, గ్రీన్ కో, జిందాల్, అదానీ, టాటా గ్రూప్ వంటి పరిశ్రమ దిగ్గజాలు మా వద్ద ఉన్నారు, మీ ఆలోచనలను తదుపరి దశకు తీసుకెళ్లడానికి మార్గదర్శకత్వం వహించేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. ఔత్సాహికులకు వనరులతోపాటు అన్నివిధాలా అండగా నిలిచేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ఒక వినూత్నమైన నమూనాను రూపొందించాం. యువత చేపట్టే నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో చంద్రబాబునాయుడు ఎల్లప్పుడూ ముందుంటారు. గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటి ప్రొఫెషనల్ ఉండాలని ఆయన అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతికుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆయన కోరుకుంటున్నారు. రాష్ట్రంలో 1.3 కోట్ల కుటుంబాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మీకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందించేందుకు నాలాంటి యువమంత్రులు సిద్ధంగా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయస్థాయిలో స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి అద్భుతమైన కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. మేకిన్ ఇండియా వంటి పథకాల మద్దతు కూడా పొంది మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా ఎపిని తీర్చిదిద్దేందుకు కలసికట్టుగా ముందడుగు వేద్దాం. సవాళ్లను



అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుదాం. టాటాగ్రూప్, అమర్ రాజా, గ్రీన్ కో వంటి సంస్థల తమ ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడంలో ముందున్నారు. దేశీయంగా అనుసరిస్తున్న సులభతర, వేగవంతమైన వ్యాపార విధానాలు ఔత్సాహికులకు సహాయకారిగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కారు చురుగ్గా పనిచేస్తోంది. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశ ఆవిష్కరణల కేంద్రంగా తయారవుతుందని నేను హామీ ఇస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టిజి భరత్, టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, భారత్ ఫోర్జ్ ఛైర్మన్ బాబా కళ్యాణి, అమర్ రాజా గ్రూప్ ఛైర్మన్ గల్లా జయదేవ్, ఎపి పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వపక్షంలో కుమ్ములాటలు..! మిత్రులతో విభేదాలు..!!




**● కూటమి నేతల మధ్య పొలిటికల్ ఫైటింగ్..? ● సర్ది చెప్పలేక మూడు పార్టీల నేతలు సతమతం ● ఎవరి వాదన వారిదే ● ఫస్ట్ టైం ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనే సమస్య**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలోని. భాగస్వామి పక్షాలైన తెదేపా, జనసేన, బిజెపి పార్టీల మధ్య అక్కడక్కడ అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయని తెలుస్తోంది. అయితే ఈ విషయంలో మొదటిసారిగా ఎమ్మెల్యేలు గెలిచిన వారు ప్రాతినిధ్య వహిస్తున్న నియోజకవర్గాల్లో ఈ సమస్య లు ఎక్కువగా వస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూడు పార్టీల మధ్య ఉన్న పొర పొచ్చాలని తొలగించటానికి ఆయా పార్టీల అధినేతలు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఫస్ట్ టైం గెలిచిన ఎమ్మెల్యేల నియోజకవర్గంలో మాత్రమే ఈ సమస్య జఠిలం అవుతున్నట్లు కొంతమేరకు గుర్తించారు. అయినా సమస్య పరిష్కారానికి మాత్రం చొరవ చూపటం లేదని ఆయా పార్టీల నేతల నుంచి విమర్శలు వస్తున్నాయి. జనసేన ఎమ్మెల్యేలు గెలిచిన చోట తెదేపా, బిజెపి కార్యకర్తలను, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట తెదేపా, జనసేన నాయకులను, ఎమ్మెల్యేలు ఉన్నచోట జనసేన, బిజెపి నాయకులను పక్కన పెట్టేస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వెళ్లి వెతుకుతున్నాయి. కొన్నిచోట్ల ఆయా పార్టీల అధిష్టాన వర్గం సరి చేయలేనంత గా. వివాదాలు నడుస్తున్నాయని కూడా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. రాష్ట్రంలో సీనియర్ నాయకులకు, జూనియర్ నేతలకు మధ్య గ్యాప్ పెరుగుతోంది. వాస్తవానికి గ్యాప్ మం చిది కాదని ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు అధిష్టానానికి తరచూ చెబుతూనే ఉన్నారు. ముఖ్యంగా కృష్ణ, గుంటూరు, ప్రకాశం, ఉభయగోదావరి జిల్లాలో ఈ సమస్యలు పార్టీ నేతలకు బొప్పి కట్టిస్తున్నాయి. అంతేకాకుండా మరో విషయాన్ని గమనించవచ్చు. ఒకే పార్టీలో ఉన్న నాయకులకు మధ్య కూడా ఈ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. కొత్తగా ఎన్నికైన వారు. సర్దుకుపోవడం లేదు. పాత నేతలు.. వారికి సర్దిచెప్పరు. దీంతో పొలిటికల్గా పార్టీల్లో ఫైటింగ్ అంత గ్గతంగా జోరుగా సాగుతోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో టీడీపీ కొత్తవారికి అవకాశం ఇచ్చింది. ఇక, జన సేన కూడా.. సీనియర్లు సహా కొత్తవారికి ఛాన్స్ ఇచ్చింది. అయితే.. క్షేత్రస్థాయిలో వీరంతా టికెట్లు త్యాగం చేసిన ఇతర పార్టీల నేతలు, లేదా సొంత పార్టీల నాయకు లు టికెట్ వస్తుందని చివరి నిమిషం వరకు ఎదురు చూసి.. ఏర్పాట్లు చేసుకున్న నేతలుతో కలిసి పోవాలి. ఇది జనసేన, టీడీపీ అధిష్టానాల నుంచి కూడా వస్తున్న సూచన. కానీ, క్షేత్రస్థాయిలో గెలిచిన వారికి.. వారికి టికెట్లు త్యాగం చేశామని చెప్పుకొంటున్న సీనియర్లకు కూడా.. పడడం లేదు. అంతేకాదు.. కొందరు పొరుగు పార్టీల నుంచి వచ్చి పోటీ చేసి విజయం దక్కించుకున్నారు. ఉదాహరణకు మైలవరం, నూజివీడు, కోవూరు(నెల్లూరు) వంటివి స్పష్టంగా ఉన్నాయి. వీటికితోడు.. కొన్ని నియోజకవర్గాల్లో పొరుగు ప్రాంతాల నుంచి వచ్చి పోటీ చేసి విజయం దక్కించు కున్న వారు ఉన్నారు. వీరిలో తిరువూరు, కొవ్వూరు, అనంతవురం అర్బన్ వంటివి ఉన్నాయి. ఇలాంటి నియోజక వర్గాల్లో సీనియర్లకు, జూనియర్లకు మధ్య తీవ్ర వివాదాలు ముసురుకున్నాయి. ఇదే పరిస్థితి గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా పశ్చిమ లో తెలుగుదేశం పార్టీలోని ఎమ్మెల్యే, నగరం మేయర్ వర్గీయుల వివాదాలు ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు.అయితే.. సీని యర్లను కలుపుకొని పోవాలని.. టీడీపీ, జనసేన అధిష్టానాలు.. ఎమ్మెల్యేలకు చెబుతున్నాయి. ఈ విషయం లో ఎలాంటి సందేహం లేదు. అవసరమైతే.. వారి నుంచి సలహాలు కూడా తీసుకోవాలని సూచిస్తున్నాయి

**కానీ, గెలిచిన నేతలు**

ముఖ్యంగా ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలు మాత్రం ఈ విషయాన్ని.. తూ.చ. తప్పకుండా.. పక్కన పెట్టేశారు. అంతేకాదు.. సీనియర్లను ఏమాత్రం పట్టించుకోలేదు. పైగా.. త్యాగాలపై కూడా.. చిన్న చూపు చూస్తున్నారు. ఈ పరిణామాలతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 నియోజకవర్గాల్లో జనసేన, టీడీపీ నాయకుల మధ్య వివాదాలు.. విభేదాలు పెద్ద ఎత్తున రాజకీయ రచ్చ రేవుతున్నాయి. అందరూ కలివిడిగా ఉండాలన్న అధినేతల మాటలు.. నీటి మూటలుగా మారుతున్నాయి. ఇదే.. అసలు సమస్యగా మారిందన్నది విశ్లేషకులు చెబుతున్న మాట. దీనిని పరిష్కరించేందుకు తరచుగా.. ఉమ్మడి సమావేశాలు అధిష్టానం స్థాయిలో జరిగితే బెటర్ అన్న సూచనలు వస్తున్నాయి. ఎక్కడికక్కడ ఆయా జిల్లాల్లో మూడు పార్టీ నేతలను సమావేశపరిచి వారి మధ్య ఉన్న అంతర్గత విభేదాలను తొలగించటానికి పార్టీ అధినేతలు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఇంతింతై వటుదింతై అన్నట్లు విభేదాల అగాధం పూడ్చ లేనంతగా ఏర్పడుతుందని ఆయా పార్టీ నాయకులే వ్యాఖ్యానించడం విశేషం.

## స్వదేశీ ఆటలను ప్రోత్సహిద్దాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్2025 పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కబడ్డీ వంటి స్వదేశీ ఆటలకు ప్రోత్సాహం అందించడం, యువత ప్రతిభను వెలికితీయడం ఈ ఛాంపియన్‌షిప్ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. భవిష్యత్తులో తెలుగు కబడ్డీ లీగ్ కు చేరే క్రీడాకారులకు ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో 8 జట్లు పోటీ పడుతున్నాయని మంత్రి చెప్పారు.

## ఆవిష్కరణలకు వేదికగా టాటా ఇన్నోవేషన్ హబ్



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలవనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు అందుబాటులోకి వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి మయూరి టెక్ పార్కు నుంచి బుధవారం ప్రధాన హబ్ తో పాటు విశాఖ కేంద్రంగా వీఎంఆర్డీఏ డెక్ భవనంలో ఏర్పాటు చేసిన స్పోక్ (స్వతంత్ర) సెంటరను కూడా ప్రారంభించారు. ఈ క్రతువులో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు వేపాడ చిరంజీవిరావు, గణబాబు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, పల్లా శ్రీనివాసరావు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఏపీ గ్రోవర్స్, సీడ్స్ అండ్ ఆయల్ ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లాలోని విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టార్ట్ అప్స్ ప్రదర్శన స్టాళ్లను వారంతా పరిశీలించారు. అనంతరం జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

నష్ట భయాలను దాటి ముందుకు రావాలి : విప్ వేపాడ చిరంజీవిరావు

భారతీయుల్లో నష్ట భయాలను భరించే శక్తి తక్కువగా ఉంటుందని, అందుకే మేధ, జ్ఞానం ఉన్నప్పటికీ ఆశించిన మేరకు ఫలితాలు సాధించలేకపోయామని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు అన్నారు. నష్ట భయాలను అధిగమించి ముందడుగు వేసినప్పుడే అద్భుతమైన ఫలితాలను సాధించగమలమని పేర్కొన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు బాసటగా నిలుస్తుందనే నమ్మకం ఉందని, దీని ద్వారా ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ప్రతి ఒక్కరూ ఎదగాలని ఆకాంక్షించారు. మన దేశంలో యువత అధిక సంఖ్యలో ఉన్నారని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ కూడా ఎక్కువగా ఉందని అందువల్ల ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోందని పేర్కొన్నారు.

విశాఖ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుంది : విప్ గణబాబు

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ సెంటర్ రాకతో విశాఖపట్టణం బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందని, ఒన్ ఫ్యామిలీ ఒన్ ఎంట్రప్రెన్యూర్ అనే లక్ష్యం సాధ్యపడుతుందని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. అందమైన సువిశాల తీరంతో పాటు విశాఖలో అన్ని అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గతంలో ఇక్కడ ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటికీ ఆశాజనక ఫలితాలు రాలేదని, ఇప్పుడీ ఇన్నోవేషన్ హబ్ ద్వారా ప్రధాన లక్ష్యాలు నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకుడి వల్ల 90వ దశకంలో ఐటీ విప్లవం వచ్చిందని, ఇప్పుడు ఏఐ విప్లవం రాబో తోందని పేర్కొన్నారు. ఈ స్పోక్ సెంటర్ ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని, యువ తకు ఉజ్వల భవిష్యత్తు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర అభివృద్ధి కొత్త దిశను చూపుతుంది : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్ర అభివృద్ధి కొత్త దిశను చూపుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నంలోని ఉపకేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక మైలురాయి అని, భవిష్యత్తు తరాలకు ఈ హబ్ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్ల రాష్ట్రం ఎన్నో రంగాల్లో ముందంజలో ఉందని, గ్లోబల్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందబోతోందని అన్నారు. విశాఖపట్నంలో ప్రారంభమైన ఉప కేంద్రం కొత్త అవకాశాలను కల్పిస్తుందని, త్వరలోనే అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉత్తరాంధ్ర పురోగతికి గేమ్ ఛేంజర్ కానుంది : జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం కేంద్రంగా వీఎంఆర్డీఏ డెక్ భవనంలో ఏర్పాటు చేసిన స్పోక్ సెంటర్ ఉత్తరాంధ్ర అభివృద్ధి, పురోగతిలో ఒక గేమ్ ఛేంజర్ కానుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభివర్ణించారు. యువతకు అద్భుతమైన ఆలోచనలు ఉన్నప్పటికీ వాటిని ఆచరణలో పెట్టడమే పెద్ద సాహసంతో కూడిన ప్రక్రియ, దాన్ని అధిగమించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తగిన ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అన్ని రకాల సాంకేతిక అంశాలను సమన్వయం చేసుకునేందుకు వీలుగా ఈ స్పోక్ సెంటర్ నిర్వహణలో విద్యావేత్తలను, పారిశ్రామిక వేత్తలను, అధికారులను భాగస్వామ్యం చేశామని స్పష్టం చేశారు.

## వినాయక మండపాల అనుమతి ఆన్‌లైన్‌లో తీసుకోండి



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని, వినాయక ఉత్సవ మండప నిర్వాహకులు సింగిల్ విండో విధానం ద్వారా, ఆన్ లైన్లో అనుమతులు పొందడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ రూపొందించిన. వెబ్ సైట్ ganeshutsav.net ను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. వినాయక ఉత్సవ మండప నిర్వాహకులు ఆన్ లైన్లో తమ, తమ వివరాలను నమోదు చేసుకుని నిరభ్యంతర పత్రం పొందవచ్చని తెలిపారు. మండప నిర్వాహకులు అనుమతులు కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ముఖ్యాధికారి మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వినాయక ఉత్సవ మండపాలకు కోడ్ తో కూడినా ... (నిరభ్యంతర పత్రం) జారీ చేస్తారని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక ఉత్సవ మండపాలకు మాత్రమే ఈ అనుమతులు అవసరం అని డీజీపీ స్పష్టం చేశారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.



జీవితం అనే యుద్ధంలో గెలవడానికి ధైర్యాన్ని మించిన ఆయుధం లేదు.
అల్లసాని పెద్దన



చీమను చూసి క్రమశిక్షణ నేర్చుకో. భూమిని చూసి ఓర్పును నేర్చుకో.
కనుపర్తి వరలక్ష్మమ్మ



ఆహారం రుచిగా లేదని ఫిర్యాదు చేసే ముందు తినడానికి ఏమీలేని పేదల గురించి ఆలోచించు.
కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

# అర్హులైన నేతన్నలకు ముద్రా రుణాలుఇస్తాం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- డిసెంబర్ నాటికి 70 శాతం మేర లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి
- నూతన చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేయండి
- నేతన్న సంక్షేమ పథకాలపై సక్సెస్ మీట్ లు నిర్వహించండి
- చేనేత, జౌళి శాఖ సమీక్ష లో మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఫలాలు అందజేసేలా గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, ముఖ్యంగా నూతన డిజైన్లతో తయారు చేసిన చేనేత దుస్తులపై సోషల్ మీడియా ద్వారా వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. మంగళగిరిలో చేనేత, జౌళి శాఖ కమిషనరేట్ లో బుధవారం ఆ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్నారు. కమిషనర్ రేఖారాణి చేనేత, జౌళి శాఖలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్ డిస్ట్రిక్ %-% వన్ ప్రొడక్ట్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 36 ఉత్పత్తులు గుర్తించినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ గా కింద జిల్లాలో మరిన్ని ఉత్పత్తులను ఎంపిక చేయాలని సూచించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో 9 అవార్డుల ఏపీకి రావడం ఆనందకరమంటూ అభినందించారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మరమగ్గం కలిగిన 11,488 కుటుంబాలకు 500 యూనిట్లు అందజేస్తున్నామన్నారు. చేనేతలకు ఇచ్చే ఉచిత విద్యుత్ పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

**నూతన సంఘాలు ఏర్పాటు చేయండి**

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోందని మంత్రి సవిత వెల్లడించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సహకార సంఘాల ఏర్పాటులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుపై తరుచూ సమీక్షలు చేయాలని కమిషనర్ రేఖారాణిని మంత్రి సవిత ఆదేశించారు.

**డిసెంబర్ లోగా 70 శాతం మేర ముద్ర రుణాలివ్వాలి.**

2025-26లో ముద్ర రుణాలు ఎంతమందికి ఇచ్చినట్లు మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నేతన్నలందరికీ ముద్ర రుణాల సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్న బ్యాంకర్లతో చర్చించి, రుణాల మంజూరు ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి నిర్దేశించిన లక్ష్యంలో 70 శాతం మేర ముద్ర రుణాలు అందించాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు.

**ఆప్కో అమ్మకాలు పెంచండి**

రాష్ట్రంలో ఉన్న 92 ఆప్కో షో రూమ్ ల ద్వారా అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షో రూమ్ ల ద్వారా గతేడాది 35.60 కోట్ల అమ్మకాలు జరిగాయన్నారు. ఈ ఏడాది అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందించాలని, షో రూమ్ లను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. నూతన డిజైన్లతో రూపొందించిన దుస్తులను షో రూమ్ ల్లో ప్రదర్శనగా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు పెంచాలన్నారు. చేనేత దుస్తుల సోషల్ మీడియా ద్వారా చేనేత దుస్తులపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎయిర్ పోర్టుల్లో ఉన్న ఆప్కో షో రూమ్ ల్లో చేనేత దుస్తులతో పాటు హస్త కళా రూపాలను కూడా అమ్మకానికి పెట్టాలని మంత్రి సవిత ఆదేశించారు.


**సక్సెస్ మీట్ లు నిర్వహించండి**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేతల సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాల గురించి సక్సెస్ మీట్ లు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఇటీవల ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా మంజూరు చేశామన్నారు. 5 శాతం మేర జీఎస్టీ మినహాయింపుపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్న భరోసా పథకం పేరుతో చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో సక్సెస్ మీట్ లు నిర్వహించాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వివిధ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తాం

- సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందాం
- అందరం కలిసి సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం
- రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి!
- ఆక్వా రైతులకు పవర్ టారిఫ్‌లు తగ్గింపుపై చర్చించి నిర్ణయం
- ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్

ఉండవల్లిః రాష్ట్రంలో ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తామని, సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్, వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు, అధికారులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాది మంది ఆక్వారంగంపై ఆధారపడి ఉన్నారు. ఈ రంగం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇప్పటికే ఆక్వా ఎగుమతులపై అమెరికా 25శాతం సుంకాలను విధించింది. మరో 25 శాతం సుంకాలు పెంచే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆక్వా ఇండస్ట్రీ కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేద్దాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలోనూ ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దలకు వివరించడం జరిగింది. రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తి వ్యయం తగ్గించడంతో పాటు పవర్ టారిఫ్ లపైనా చర్చించాల్సిన అవసరం ఉంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు. లిదేశీయంగా రొయ్య వినియోగం పెంచేందుకు చర్యలు!లి వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా దేశీయంగా రొయ్య వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర దేశాల మార్కెట్ పైనా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఆర్మీ మెనూలోనూ రొయ్యని చేర్చే విషయంపై కేంద్రంతో చర్చిస్తామన్నారు. లిఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలిలి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీడ్ కంపెనీలతో మాట్లాడి ధరలు తగ్గేలా కృషిచేసినందుకు ఆక్వా రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని



సమావేశంలో పాల్గొన్న ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు కోరారు. పవర్ సబ్సిడీ త్వరగా అమలుచేయాలని రైతులు అభిప్రాయపడ్డారు. ఫీడ్ ధర, ఇతర పన్నులపైనా సమావేశంలో చర్చించారు. లిత్వరలోనే కేంద్రానికి నివేదికలి ప్రస్తుతం ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించేందుకు సమావేశంలో చర్చించిన అంశాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే కేంద్రానికి నివేదిస్తామని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఏహెచ్, డీడీ అండ్ ఫిషరీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది మార్చికల్లా 10 లక్షల ఇళ్ల నిర్మాణం

- నెల రోజుల్లో 3 లక్ష ల కుటుంబాలకు గృహప్రవేశాలు
- ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే
- గృహ నిర్మాణ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- ఏడాది కాలంలో రూ.2,013 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధవారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం....రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు :** రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్ధిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం :2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్ధిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

# ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళల్లో ఆనందం

- సీఎంకు జేజేలు పలుకుతున్న మహిళలు
- విజయవాడ బస్టేషన్ నుంచి ఉండవల్లి వరకు మంత్రి సవిత ప్రయాణం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య.ప్రధాన ప్రతినిధి స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. బుధవారం పండిట్ నెహ్రూ బస్టేషన్ లో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై మహిళల అభిప్రాయాలను బుధవారం మంత్రి ఎస్. సవిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయవాడ బస్టేషన్ నుంచి అమరావతి వెళ్లే బస్సులో ఉండవల్లి వరకు మంత్రి ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మహిళా ప్రయాణికులతో ప్రభుత్వ పథకాల గురించి, స్త్రీ శక్తి పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.లి ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మీడియాతో మాట్లాడుతూ మహిళలను గౌరవించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఆకాశంలో సగం అవనిలో సగం అంటూ మహిళలు కూటమి పాలనలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించటం ఆనందంగా ఉందన్నారు. బస్ స్టేషన్ లో అవ్వని, అమ్మనీ, ఎవ్వరిని పలకరించినా ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కు జేజేలు పలుకుతూ, హృదయ పూర్వకంగా అభినందనలను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం వల్ల మహిళలు ఎంతో ఆనందంతో బస్సుల్లో ప్రయాణించడం చూస్తుంటే ఎంతో ఆనందంగా కల్గుతుందన్నారు. సూపర్ సిక్స్ లో ఇప్పటికే ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాలను అమలు చేయడం జరిగిందని, పెన్షన్ లను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యత ఇచ్చిన వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో ఆస్తి హక్కు కల్పించారన్నారు. తదనంతరం అదే ఒరవడిని కొనసాగిస్తూ వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. గత ప్రభుత్వం ధరలను పెంచి పేదవాడిని పలు ఇబ్బందులకు గురిచేసిందన్నారు. మా ప్రభుత్వం పేద వారికి బాసటగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో వారికి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్త్రీ శక్తికి ఎదురులేదని వారు ఆర్థికంగా స్థిరపడే విధంగా వారికి



అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలకు అవకాశాలిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు నెలకు కనీసం రూ. 3,000 వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవటంతోపాటు ఏడాదికి రూ. 36,000 ప్రయాణ ఖర్చు కలిసి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు కృషి చేస్తోందన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే భోజనం, టిఫిన్ అందిస్తున్నామన్నారు.

# ఉద్యోగుల సమస్యలకు సానుకూల పరిష్కారం

### ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి కె.విజయానంద్



అమరావతి :రాష్ట్రంలో పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ ఉద్యోగులు,ఫెన్షనర్ల సమస్యల సానుకూల పరిష్కారానికి అవసరమైన ప్రయత్నం చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సిఎస్ అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈసమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉద్యోగులకు సంబంధించి పెండిగ్ డిఏలు,పిఆర్సి బకాయిలు,ఆర్జిత సెలవుల నగదు చెల్లింపు బాకాయిలు తదితర అంశాలను సిఎస్ దృష్టికి తెచ్చారు.అనంతరం సిఎస్ మాట్లాడుతు ఈప్రభుత్వం వచ్చాక మొదటి సారి జరిగిన ఈ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపిన అన్ని అంశాలను నమోదు చేయడం జరిగిందని వాటన్నిటినీ ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి తీసుకువెళ్ళి సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ ఉద్యోగ సంఘాలకు చెప్పారు. ఈసమావేశంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్,వైద్య ఆరోగ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు,రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి,టిఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,ఆర్థిక,ప్రణాళికా శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్,వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు,కళాశాల విద్యా డైరెక్టర్ భరత్ గుప్త,ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడ తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే ఉద్యోగ సంఘాల నుండి ఎపి ఎన్జిజిఓ అధ్యక్షులు విద్యాసాగర్,ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ మోహన్,రాష్ట్ర టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్,ఎపి ప్రోగ్రస్సివ్ రికగ్నైజడ్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య,ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎపి యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ప్రసాద్,ఎపి టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జి.హృదయరాజు,ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సూర్యనా రాయణ,ఎపి ఉపాధ్యాయ సంఘం నుండి బాలాజీ,ఎపి ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు,ఎపి ప్రభుత్వ క్లాస్ 4 ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ నుండి మల్లేశ్వరరావు, ఎపి ప్రభుత్వ క్లాస్ 4 ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ నుండి శేఖర్,ఎపి కో ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఫణి పేర్రాజు,ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆహ్వానితులు)వెంకటేశ్వరరావు,స్టేట్ గవర్నమెంట్ ఫెన్షనర్ల అసోసియేషన్ సిఎస్ విజయానంద్ దృష్టికి తెచ్చారు.

# వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన నరేగా బిల్లులకు మోక్షం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన నరేగా పనులకు బిల్లులు చెల్లించలేదు. బిల్లులు ఇవ్వకుండా వర్కులను క్లోజ్ చేసింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శద్ద పెట్టింది. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సిఎం చంద్రబాబు ఈ విషయంపై పలు మార్లు చర్చించి నిధుల చెల్లింపులకు ఉన్న అడ్డంకులను తొలగించారు. ఇందులో భాగంగా వైసీపీ ప్రభుత్వం క్లోజ్ చేసిన 3,54,177 పనులు ప్రస్తుతం ఆన్ గోయింగ్ వర్కులుగా మార్పుచేశారు. కేంద్రం ఇచ్చిన ఈ వెసులుబాటుతో పనులు చేసిన వారికి బిల్లులు చెల్లింపు చేయడం ద్వారా న్యాయం చేసే అవకాశం ఏర్పడింది. ఈ ప్రక్రియపై సిఎం చంద్రబాబు సచివాలయంలో బుధవారం మరో సారి సమీక్ష చేశారు. మొత్తం రూ.179.38 కోట్ల బిల్లుల చెల్లింపునకు సంబంధించి 5.54 లక్షల పనులను ఆన్ గోయింగ్ వర్కులుగా నమోదు చేశారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ఇక నేరమే

### గేమింగ్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం!



ఆన్లైన్ బెట్టింగ్ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్లైన్లో బెట్టింగ్ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది.దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో పెచ్చరిల్లుతున్నాయి. ఈ యాప్స్కు బానిసలై కొందరు అప్పుల ఊబిలో చిక్కుకోగా.. మరికొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్పై నిషేధం ఉంది. అయినప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# ఆవిష్కరణలతో ఆంధ్రప్రదేశ్‌కి కొత్త వెలుగులు

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రానికి అభివృద్ధి కొత్త దిశను చూపుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నంలోని ఉపకేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ"ఈ రోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి. భవిష్యత్తు తరాల కోసం ఈ హబ్ మార్గదర్శక దీపంలా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

**చంద్రబాబు దూరదృష్టి :** "ఇరవై ఏళ్ల క్రితం ఐటీ విప్లవాన్ని ఊహించి హైదరాబాదును సాంకేతిక ప్రపంచ పటంలో నిలబెట్టిన చంద్రబాబు గారి దూరదృష్టి, నేడు అమరావతి నుంచి విశాఖపట్నం వరకు ప్రతిఫలిస్తోంది. కృత్రిమ మేధస్సు, స్టార్టప్ సంస్కృతి, వినూత్న వ్యాపారాల దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న ఆయన విజన్ వల్ల ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందబోతోంది" అని ఆయన అన్నారు.

**విశాఖపట్నం లో కేంద్రం :** నిర్మించిన ది డెక్ భవనంలో ప్రారంభమైన విశాఖపట్నం ఉపకేంద్రం, సముద్ర తీర పట్టణానికి కొత్త అవకాశాలను తెరుస్తోంది. త్వరలోనే అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ అడుగుపెట్టడం ఖాయం. విశాఖపట్నం పారిశ్రామిక శక్తిగా మలచడంలో ఇది కీలకమ్కెన అడుగు" అని శ్రీ పల్లా అభిప్రాయపడ్డారు.

**న్యార్యా లోకేష్ గారి కృషి :** రాష్ట్ర యువతకు దిశానిర్దేశం చేస్తూ, అమరావతిని క్వాంటం వ్యాలీగా, విశాఖను పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దడంలో మంత్రి నారా లోకేష్ గారి కృషి విశేషం. యువతలో ఉత్సాహాన్ని రగిలిస్తూ, భవిష్యత్తు నాయకుడిగా ఆయన చూపుతున్న సమర్థత ప్రశంసనీయం" అని ఆయన అన్నారు.

**రతన్నృటాటా స్ఫూర్తి :** భారత వ్యాపార రంగానికి మార్గదర్శకుడైన రతన్ టాటా గారి స్ఫూర్తి, నేటి యువతలో ఆవిష్కరణల పట్ల ధైర్యాన్ని నింపుతోంది. ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన ఈ హబ్, ప్రతి యువకుడి కలలకు కొత్త రెక్కలు ఇస్తుంది" అని శ్రీ పల్లా తెలిపారు.

**యువతకు పిలుపు :** ఈ రోజుల్లో ఆవిష్కరణలే భవిష్యత్తు. పశ్చిమ దేశాల యువతతో సమానంగా పోటీపడాలంటే మన తెలుగు యువతా ముందుకు రావాలి. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్త, ఒక ఆవిష్కర్త తయారవ్వాలని సీఎం గారు పిలుపునిచ్చారు. అదే ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుంది" అని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి నివాళులు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడుకి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా ఏపీ సి సి చీఫ్ షర్మిలారెడ్డి బుధవారం ఘనంగా నివాళు లు అర్పించారు.. నవ భారత నిర్మాత, నవ యువతకు స్ఫూర్తిప్రదాత మన రాజీవ్ గాంధీ షర్మిలా రెడ అన్నారు సమా.చార విప్లవానికి పితామహుడని ఆమె కొనియాడారు. టెలికమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి ముందుకు తీసుకెళ్లిన దార్శనికుడని ఆమె చెప్పారు.. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి, ఆ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. సాంకేతిక విద్యను అందుబాటులో తీసుకొచ్చిన ఘనత మన రాజీవ్ గాంధీ కే దక్కుతుంది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి అనిర్వచనీయమని వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ అంబికా



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ ఆగస్టు 20 న్యూ ఢిల్లీలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర రైల్వే మరియు జలశక్తి శాఖ సహాయ మంత్రివర్యులు వీరన్న సోమన్న నిలి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ రెండు ప్రధాన అంశాలపై మంత్రి కి వినతి పత్రాలు సమర్పించారు.రైతుల భూములపై ప్రతిపాదిత రైల్వే ట్రాక్ సమస్య ను తీర్చాలని కోరారు. అనంతపురం జిల్లా గుంతకల్లు మండలంలోని దొనుముక్కల, తిమ్మాపురం, కోనకొండల, జి.కొట్టల గ్రామాల రైతులు ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణంతో భూములు కోల్పోయారని, ఇప్పుడు ప్రతిపాదిత రైల్వే ట్రాక్ వారి పంట పొలాల మీదుగా వెళ్ళితే జీవనోపాధి దెబ్బతింటుందని ఎంపీ వివరించారు. రైల్వే ట్రాక్ మార్గాన్ని పునరాలోచించి, రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

**నర్సాపురం - ధర్మవరం ఎక్స్ప్రెస్ రైలు పొడిగింపు :** ప్రస్తుతానికి ఈ రైలు ధర్మవరం వరకు మాత్రమే నడుస్తుందని, గుంతకల్లు వరకు పొడిగిస్తే అనంతపురం, గుంతకల్లు ప్రజలకు తిరుపతి, నెల్లూరు, ఒంగోలు ప్రాంతాలకు సులభ కనెక్టివిటీ కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ పొడిగింపు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు లాభపడటమే కాకుండా, ప్రాంతీయ వాణిజ్యం, పర్యాటకం, తిమ్మాపురం, కోనకొండల, జి.కొట్టల గ్రామాల రైతులు ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణంతో భూములు కోల్పోయారని, ఇప్పుడు ప్రతిపాదిత రైల్వే ట్రాక్ వారి పంట పొలాల మీదుగా వెళ్ళితే జీవనోపాధి దెబ్బతింటుందని ఎంపీ వివరించారు. రైల్వే ట్రాక్ మార్గాన్ని పునరాలోచించి,ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు.ధర్మవరం గుంతకల్లు మధ్య ఇప్పటికే డబుల్ లైన్ ఎలక్ట్రిఫైడ్ ట్రాక్ ఉండటంతో సాంకేతికంగా కూడా ఇది సాధ్యమేనని తెలియజేశారు.

సూర్య
విజయవాడ
గురువారం
21 ఆగస్టు 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# 'సూపర్‌సాలిడ్ కాంతి' తో కొత్త విప్లవం!

ప్రపంచ శాస్త్ర పరిశోధనలలో ఎన్నో విప్లవాత్మక ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి. వాటిలో కొన్ని కేవలం శాస్త్రవేత్తల పరిశోధనలకే పరిమితం అయ్యాయి, కానీ కొన్ని మానవ జీవితాన్ని మార్చగలిగే శక్తి కలిగివుంటాయి. తాజాగా ఇటాలియన్ శాస్త్రవేత్తల "సూపర్‌సాలిడ్ కాంతి" అనే ఆవిష్కరణ కూడా ఇలాంటి ఒక ఘటన. ఈ ఆవిష్కరణ కేవలం కాంతిని ఒక కొత్త స్థితిలో మార్చడమే కాక, భవిష్యత్తులో క్వాంటమ్ సాంకేతికత, కంప్యూటింగ్, సెన్సింగ్, సమాచార ప్రసారం, మరియు శాస్త్రీయ పరిశోధనలలో కొత్త మార్గాలను తెరవగలదు.సాధారణంగా మనం కాంతిని చిన్న కణాలుగా పరిగణిస్తాము. ఈ కణాలు పదార్థాల ద్వారా వెళ్ళినప్పుడు వివిధ ప్రతిబింబాలు, శ్రేణులు, ప్రవాహాలు ఏర్పడతాయి. కానీ ఇటాలియన్ శాస్త్రవేత్తల పరిశోధనలో, కాంతి ఇప్పుడు ఒకే సమయంలో ఘన నిర్మాణాన్ని ఏర్పరచి, నిరోధం లేకుండా ప్రవహించగలిగే అద్భుతమైన లక్షణాలను ప్రదర్శించగలదని నిరూపిం చారు.సాధారణంగా మనం కాంతిని చిన్న కణాలుగా పరిగణిస్తాము. ఈ కణాలు పదార్థాల ద్వారా వెళ్ళినప్పుడు వివిధ ప్రతిబింబాలు, శ్రేణులు, ప్రవాహాలు ఏర్పడతాయి. కానీ ఇటాలియన్ శాస్త్రవేత్తల పరిశోధనలో, కాంతి ఇప్పుడు ఒకే సమయంలో ఘన నిర్మాణాన్ని ఏర్పరచి, నిరోధం లేకుండా ప్రవహించగలిగే అద్భుతమైన లక్షణాలను ప్రదర్శించగలదని చూపించారు. "సూపర్‌సాలిడ్" అనేది రెండు విరుద్ధ లక్షణాలను కలిగిన స్థితి. ఒకవైపు ఇది ఘనంగా ఉంటుంది, అంటే పదార్థం ఒక స్థిరమైన ఆకారం మరియు నిర్మాణాన్ని ఉంచుతుంది. మరోవైపు, అదే పదార్థం నిరోధం లేకుండా ప్రవహించగలదు, అంటే ద్రవంలా ప్రవర్తిస్తుంది. ఈ రెండు లక్షణాలు ఒకే పదార్థంలో కలిసే స్థితి చాలా అరుదుగా ఉంటుంది. ఇప్పటివరకు ఇది కేవలం సూపర్‌కూల్డ్ గ్యాసులలో మాత్రమే కనిపించేది. కానీ ఇప్పుడు కాంతి సూపర్‌సాలిడ్ స్థితిని చేరడం ద్వారా, భౌతిక శాస్త్రంలో మాత్రమే కాక, అనేక సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు సాధ్యమని నిరుపితమైంది. సూపర్‌సాలిడ్ కాంతి క్వాంటమ్ ప్రపంచంలో కొత్త దిశలను తీసుకురాబోతుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, సెన్సింగ్, సమాచార ప్రసారం, మరియు సాంకేతిక పరిశోధనలలో విప్లవాత్మక మార్పులు చోటు చేసు కోవడానికి ఇది దారితీస్తుంది. భవిష్యత్తులో మన జీవితంలో ఉపయోగించే సాంకేతికతల్లో దీని ప్రభావం ప్రత్యక్షంగా కనిపించే అవకాశం ఉంది.క్వాంటమ్ కంప్యూటింగ్ అనేది భవిష్యత్తులో సమాచార ప్రాసెసింగ్‌లో ప్రధాన విప్లవాన్ని తీసుకురావడానికి సిద్ధంగా ఉన్న అత్యాధునిక సాంకేతికత. సాధారణ కంప్యూటర్లు బైనరీ బిట్‌లను ఉపయోగిస్తే, క్వాంటమ్ కంప్యూటర్లు క్విబిట్‌లును ఉపయోగిస్తాయి. ఈ క్విబిట్‌లు ఒకేసారి "0" మరియు "1" స్థితిలో ఉండగలవు, దాంతో ఎన్నో గణనలను ఒకేసారి చేయగలవు. అయితే, క్విబిట్‌లు చాలా సున్నితంగా ఉంటాయి. చిన్న శబ్దం, ఉష్ణోగ్రత మార్పు, లేదా భౌతిక అంతరాయం వల్ల అవి పాడైపోవచ్చు. దీనివల్ల క్వాంటమ్ కంప్యూటర్లు విస్తృతంగా వాడడం ఇంకా సవాళ్లతో కూడి ఉంది.

సూపర్‌సాలిడ్ కాంతి ఈ సమస్యకు ఒక పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ స్థితిలో కాంతి ఘన నిర్మాణం మరియు నిరోధం లేని ప్రవాహ లక్షణాలను కలిగి ఉంటుంది. ఫలితంగా, క్విబిట్‌లు మరింత స్థిరంగా ఉంటాయి. అవి ఎక్కువకాలం శక్తిని కోల్పోకుండా, దోషాలు లేకుండా పనిచేయగలవు. దీని వలన, క్వాంటమ్ కంప్యూటర్లు వేగవంతంగా, ఖచ్చితంగా, మరియు విశ్వసనీయంగా గణనలు చేయగలవు. సూపర్‌సాలిడ్ కాంతి ఆవిష్కరణ క్వాంటమ్ సాంకేతికతలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకురానుంది. సాధారణంగా క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ఉపయోగించే క్విబిట్స్ చాలా సున్నితంగా ఉంటాయి. ఇవి చిన్న తేడా, గాలిలోని శబ్దం, లేదా ఉష్ణోగ్రత మార్పు వల్లే పాడైపోవచ్చు. ఈ స్థిరత్వ సమస్య కారణంగా, క్వాంటమ్ కంప్యూటర్లు విస్తృతంగా ఉపయోగించబడడం కష్టం అవుతుంది.సూపర్‌సాలిడ్ కాంతి ఈ సమస్యకు ఒక పరిష్కారం. ఈ స్థితిలో కాంతి ఘన నిర్మాణం మరియు ద్రవ ప్రవాహ లక్షణాలను కలిగి ఉండటం వల్ల, క్వాంటమ్ కణాలు మరింత స్థిరంగా ఉండగలవు. అంటే, క్విబిట్స్ ఎక్కువకాలం స్థిరంగా ఉంటాయి, సున్నితమైన దోషాలు తగ్గుతాయి. దీని ద్వారా క్వాంటమ్ కంప్యూటర్ల నిశ్పత్తి మరియు వేగం పెరుగుతుంది.సూపర్‌సాలిడ్ కాంతి ఆధారంగా కొత్త తరహా క్వాంటమ్ కణాలు రూపొందించవచ్చు. ఇవి క్వాంటమ్ సంకేతాలను మరింత వేగంగా మరియు సమర్థవంతంగా ప్రాసెస్ చేయగలవు. క్వాంటమ్ సెన్సింగ్ రంగంలో కూడా ఇది విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదు. సూపర్‌సాలిడ్ కాంతి పయోగించి క్వాంటమ్ సెన్సర్లు అత్యంత సున్నితమైన పరివర్తనాలను కూడా గుర్తించ గలవు, ఇది శాస్త్రీయ పరిశోధనలకు, వైద్య పరిశోధనలకు, మరియు భౌతిక పరిశోధనలకు కొత్త అవకాశాలు తెస్తుంది.సూపర్‌సాలిడ్ కాంతి ఆధారంగా రూపొందించిన సెన్సర్లు అత్యంత సున్నితమైన మార్పులను కూడా గుర్తించగలవు. వైద్య రంగంలో, శరీరంలోని సూక్ష్మ మార్పులను గుర్తించి, రోగ నిర్ధారణను వేగవంతం చేస్తాయి. భౌతిక పరిశోధనల్లో, అతి సూక్ష్మ తరంగాల ప్రకంపనలు, గాలి మార్పులు, మరియు భూకంప సూచనలు సులభంగా గుర్తించబడతాయి. అంతరిక్ష పరిశోధనల్లో, ఖగోళ మార్పులు, ఉపగ్రహ ట్రాజెక్టరీలు, మరి యు అంతరిక్ష దూకుడులను ఖచ్చితంగా ట్రాక్ చేయడానికి ఈ సెన్సర్లు ఉపయోగపడతాయి. సూపర్‌సాలిడ్ కాంతితో క్వాంటమ్ నెట్‌వర్క్‌లు స్థిరంగా, వేగంగా, మరియు భద్రతతో సమా చారాన్ని ప్రసారం చేయగలవు. ఇది భవిష్యత్తులో ఇంటర్నెట్ వేగాన్ని పెంచడానికి, డేటా లీక్ లను తగ్గించడానికి, సైన్య, వైద్య, పరిశోధనా నెట్‌వర్క్‌ల భద్ర తను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది.సూపర్‌సాలిడ్ కాంతి ఆధారంగా కొత్త తరహా ఫోటోనిక్ పరికరాలు, లేజర్ వ్యవస్థలు, మరియు సూపర్‌ఫ్లూయిడ్ ఆధారిత రవాణా వ్యవస్థలు రూపొందించవచ్చు. ఇవి కేవలం వేగవంతంగా కాకుండా, ఎక్కువ స్థిరత్వం మరియు ఖచ్చితత్వంతో పనిచేస్తాయి.సూపర్‌సాలిడ్ కాంతి ఆధారిత సాంకేతికత పరిశ్రమల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదు. ప్రత్యేకంగా,కంప్యూటర్, కమ్యూనికేషన్, వైద్య పరిక రాలు, రక్షణ, మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో కొత్త ఆవిష్కరణలకు దారితీస్తుంది. పరిశ్రమలు ఈ సాంకేతికతను ఉపయోగించి తమ ఉత్పత్తులను వేగవంతం చేయగలవు, ఖర్చులు తగ్గించగలవు, మరియు కొత్త మార్కెట్లు అభివృద్ధి చేయగలవు.సూపర్‌సాలిడ్ కాంతి ఆధారంగా రూపొందించిన క్వాంటమ్ సాంకేతికతలు, సామాజికంగా మరియు ఆర్థికంగా విప్లవాత్మక ప్రభావం చూపగలవు. అధిక వేగవంతమైన కంప్యూటింగ్, ఖచ్చితమైన వైద్య పరికరాలు, భద్రతతో కూడిన కమ్యూనికేషన్ సిస్టమ్‌లు, మరియు పరిశ్రమలలో అధిక ఉత్పాదకత సామాజిక జీవన ప్రమాణాలను పెంచగలవు. అలాగే, కొత్త పరిశ్రమలు, ఉద్యోగాలు, పరిశోధనా అవకాశాలు ఏర్పడతాయి. కేవలం కంప్యూటింగ్ మాత్రమే కాక, క్వాంటమ్ సమాచార ప్రసారం కూడా సూపర్‌సాలిడ్ కాంతి ద్వారా మెరుగు పడుతుంది. కాంతి స్థిరంగా ఉండటం వలన, సంకేతాలు ఎక్కువ దూరం దోషం లేకుండా పంపబడతాయి. భవిష్యత్తులో, క్వాంటమ్ నెట్‌వర్క్‌లు వేగవంతంగా, భద్రతతో, మరియు తక్కువ లోపా లతో పనిచేయగలవు. ఇది కేవలం సైన్స్ ల్యాబ్‌లలో మాత్రమే కాకుండా, వాణిజ్య, వైద్య, మరియు పరిశ్రమలలో ఉపయోగపడే అవకాశాలను తెస్తుంది.క్వాంటమ్ సెన్సింగ్ రంగంలో సూపర్‌సాలిడ్ కాంతి విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదు. సున్నితమైన మార్పులను గుర్తించగల సెన్సర్లు, సూపర్‌సాలిడ్ కాంతి ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, వైద్యపరిశోధనల్లో చిన్న శరీర మార్పులను, భౌతిక పరిశోధనల్లో అతి సూక్ష్మ తరంగాల ప్రకంపనలను, అంతరిక్ష పరిశోధనల్లో ఖగోళ మార్పులను కూడా గుర్తించవచ్చు. ఈ సెన్సర్ల వల్ల మనం క్వాంటమ్ సాంకేతికతను నిత్య జీవితంలో విస్తరించగలు. సూ పర్‌సాలిడ్ కాంతి ఆధారంగా ఫోటోనిక్ డివైసులు, కొత్త తరహా సెన్సర్లు, మరియు కమ్యూ నికేషన్ పరికరాలు రూపొందించవచ్చు. ఇవి కేవలం వేగవంతంగా మాత్రమే కాక, ఎక్కువ ఖచ్చితత్వం మరియు స్థిరత్వంతో పనిచేయగలవు. భవిష్యత్తులో ఈసాంకేతికత ఆధారంగా, ఇంటర్నెట్, డేటాప్రసారం, వైద్య పరికరాలు, పరిశోధనా ఉపకరణాలు అన్నీ మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. సూపర్‌సాలిడ్ కాంతి క్వాంటమ్ సాంకేతికతలో స్థిరత్వం, వేగం, ఖచ్చితత్వం, విషయాల్లో గణనీయమైన సామర్థ్యాన్ని చూపిస్తుంది. దీని వలన భవిష్య తులో క్వాంటమ్ కంప్యూటర్లు, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోవచ్చు. ఇది కేవలం శాస్త్రీయ ప్రయోగాలకే పరిమితం కాకుండా, మన రోజువారీ సాంకేతికతలలో ప్రత్యక్షంగా ఉపయోగపడే అవకాశం ఉంది.క్వాంటమ్‌సాంకేతికతలో కొత్తయుగం ఈ సూపర్ సాలిడ్ స్టేట్ తో ఆరంభం కాబోతుంది.ఈ స్థితి క్విబిట్‌ల స్థిరత్వాన్ని పెంచి, క్వాంటమ్ కంప్యూటింగ్, సమాచార ప్రసా రం, సెన్సింగ్, ఫోటోనిక్ పరికరాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురా గలదు. సూప ర్‌సాలిడ్ కాంతి ఆధారంగా రూపొందించిన సాంకేతికతలు భవిష్యత్తులో పరిశ్రమలు, వైద్య, రక్షణ, మరియు అంతరిక్ష రంగాలలో కొత్త అవకాశాలను సృష్టిస్తాయి. క్వాంటమ్ కంప్యూ టర్లు వేగవంతంగా, ఖచ్చితంగా, స్థిరంగా పనిచేస్తాయి. కమ్యూనికేషన్ సిస్టమ్‌లు భద్రతతో మరియు వేగంగా డేటాను ప్రసారం చేయగలవు. సెన్సర్లు అత్యంత సున్నితమైన మార్పులను గుర్తించగలవు, ఇది పరిశోధనలను, వైద్య పరిశోధనలను, మరియు భౌతిక-అంతరిక్ష పరిశోధనలను మరింత సమర్థవంతంగా చేస్తుంది.సూపర్‌సాలిడ్ కాంతి ఆధారంగా క్వాంటమ్ సాంకేతికత, పరిశ్రమలు, మన రోజువారీ జీవితంలో ఉపయోగించే సాంకేతికతల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇది కేవలం శాస్త్ర పరిశోధనలకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో మన జీవితాలను మరింత సులభతరం, వేగవంతం, మరియు సమర్థవంతంగా మార్చగలదు.సంక్షిప్తంగా చెప్పాలంటే, సూపర్‌సాలిడ్ కాంతి కేవలం ఒక శాస్త్రీయ ఆవిష్కరణ మాత్రమే కాక, భవిష్యత్తులో క్వాంటమ్ సాంకేతికతను, పరిశ్రమలను, మన సమాజాన్ని మార్చే విప్లవాత్మక శక్తిగా మారుతుంది.

# ఆర్థిక స్వావలంబన దిశలో రైతులు

తేజస్వి
హైదరాబాద్

■ వరి సాగు లో రికార్డులు సృష్టిస్తున్న తెలంగాణ ■ రెంట్టింపుయినా సాగు విస్తిర్ణమే ప్రధానం ■ దేశంలో అగ్రస్థాన వరి ఉత్పత్తిదారులలో ఒకటి ఎదిగిన వైనం ■ సాగునీటి ప్రాజెక్టులు, భూగర్భ జలాల వినియోగం ఓ కారణం ■ ఇందుకు అంది వవచ్చిన ఉచిత విద్యుత్తు పతకం ■ విదేశాలకు సైతం అబ్బుర పరిచే తీరులో ఎగుమతులు

ప్రభుత్వ గణాంకాల ప్రకారం, తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం గత పదేళ్లలో దాదాపు రెట్టింపు అయింది.ఇంకా ఒక ముఖ్యాంశం ఏమిటంటే, ప్రభుత్వం కేవలం ఉత్పత్తి పెంచడమే కాకుండా, రైతులకు సకాలంలో కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) చెల్లించడం, నిల్వ సదు-పాయాలను పెంచడం, రవాణా సౌకర్యాలను మెరుగు పరచడం వంటి చర్యలు తీసుకుంటోంది. దీంతో రైతులు వరి సాగుపై మరింత ఆసక్తి చూపుతున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వ్యవసాయరంగం కొత్త ఊపును అందు కుంది. ముఖ్యంగా వరి సాగు విషయంలో తెలంగాణ గణనీయమైన విజయా న్ని సాధించింది. కాళేశ్వరం, మల్లన్నసాగర్, మిడ్మనేరు వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, భూగర్భ జలాల వినియోగానికి అందిస్తున్న ఉచిత విద్యుత్, రైతు బంధు పథకం, రైతు బీమా వంటి ప్రోత్సాహక చర్యలు రైతులలో ఆత్మవి శ్వాసాన్ని పెంచాయి. ఒకప్పుడు వర్షాకాలంలో మాత్రమే పంట వేసిన ప్రాంతాల్లో ఇప్పుడు సంవత్సరానికి రెండు, మూడు పంటలు పండుతున్నాయి. ఈ మార్పుతో రాష్ట్రంలోని ధాన్యం ఉత్పత్తి క్రమంగా పెరిగి, తెలంగాణ దేశవ్యా ప్తంగా వరి ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుస్తోంది.

ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వరి సాగు విస్తృతమవుతున్నది. గోదావరి, కృష్ణా, మాణేరూ, మంచేరియల్, భద్రాద్రి, నిజామాబాద్ వంటి ప్రాంతాలు పెద్ద ఎత్తున వరి పండిస్తున్నాయి. రైతులు ఎక్కువగా సాంప్రదాయ ధాన్యం రకాలను పండిస్తున్నప్పటికీ, గత కొన్నేళ్లలో సన్నబియ్యం ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. సన్నబియ్యం రుచి, వాసన, మృదుత్వం కారణంగా మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు పొందింది. తెలంగాణలో పండించే సన్నబియ్యం కేవలం దేశీయ మార్కెట్‌కే కాకుండా, మలేషియా, సింగపూర్, యూఏఈ, ఖతార్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కూడా ఎగుమతవుతోంది. ఈ ఎగుమతులు రైతులకు అదనపు ఆదాయం అందిస్తాయి.

సాధారణ వరి ఉత్పత్తి ధరల విషయంలో స్థిరత్వం కలిగినప్పటికీ, సన్నబియ్యం రైతులకు అధిక లాభాలను అందిస్తుంది. ఈ రకానికి ఉన్న డిమాండ్ కారణం గా భవిష్యత్తులో రైతులు ఎక్కువగా సన్నబియ్యం వైపు మళ్లే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీన్ని గుర్తించి, సన్నబియ్యం ఉత్పత్తికి ప్రత్యేక బోనస్ ఇవ్వాలని ఆలోచిస్తోంది. ఇలా చేస్తే, రైతులు అధిక ఆదాయం పొందటమే కాకుండా, తెలంగాణ సన్నబియ్యం అంతర్జాతీయ మార్కెట్‌లో శక్తివంతమైన బ్రాండ్‌గా మారుతుంది.అయితే, ఈ పెరుగుతున్న ఉత్పత్తి కేవలం పరిమాణంలోనే కాకుండా, నాణ్యతలో కూడా ముందుండాలి. దీనికోసం సేంద్రియ వరి సాగు అత్యంత కీలకం. సేంద్రియ సాగులో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా, సహజ ఎరువులు, పచ్చిపొలాల ఎరువులు, గో మూత్రం, వర్మీ కంపోస్ట్ వంటి పద్ధతులను ఉపయోగిస్తారు. ఇది నేల సారాన్ని కాపాడుతుంది, నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గిస్తుంది, పంట నాణ్యతను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా సేంద్రియ సన్నబియ్యం ఆరోగ్య పరంగా ఉత్తమమైనదే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్‌లో సాధారణ ధాన్యం కంటే మూడు నుంచి నాలుగు రెట్లు అధిక ధరలకు అమ్ముడవుతుంది. సేంద్రియ వరి సాగును తెలంగాణ రైతులు ఎక్కువగా స్వీకరిస్తే, వారు కేవలం దేశీయ మార్కెట్‌కే కాకుండా, విదేశీ మార్కెట్‌లో కూడా మన్నికైన స్థానాన్ని సంపాదించగలరు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ అవకాశాన్ని మన రైతులు సద్వినియోగం చేసుకోవాలి. సేంద్రియ సన్నబియ్యం బ్రాండింగ్‌కి, ప్యాకేజింగ్‌కి, ఎగుమతుల ప్రమోషన్‌కి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తే, ఇది తెలంగాణ రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత బలపరు-స్తుంది.

తెలంగాణ వరి ఉత్పత్తి విజయగాథ కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా రైతులకు ప్రేరణగా మారాలి. ప్రస్తుతం పంజాబ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు కూడా వరి ఉత్పత్తిలో అగ్రస్థానాల్లో ఉన్నాయి. వీటిలో పశ్చిమ బెంగాల్ దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి చేసే రాష్ట్రం. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలు అధిక ఉత్పత్తితో పాటు అధునాతన యంత్రాలు, సాగు పద్ధతులను ఉపయోగించడం ద్వారా నాణ్యమైన ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాయి. ఆంధ్రప్రదే శ్‌లో గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాలు వరి సాగుకు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఒడిశా, బీహార్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు కూడా విస్తారమైన సాగునీటి వనరులతో ధాన్యం పండిస్తున్నాయి.

ఈ రాష్ట్రాలన్నీ తెలంగాణ మాదిరిగానే సన్నబియ్యం ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సాంప్రదాయ సాగు పద్ధతులు మాత్రమే కాకుండా, ఆధునిక సాంకేతిక పద్ధతులను కూడా కలిపి ఉపయోగిస్తే, ఉత్పత్తి పరిమాణం పెరగడమే కాకుండా, నాణ్యత కూడా మెరుగవుతుంది. ముఖ్యంగా సేంద్రియ సన్నబియ్యం కోసం ప్రపంచ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రత్యేక బోనస్ పథకాలు, ఉచిత శిక్షణ కార్యక్రమాలు, ఎగుమతి సహాయం వంటి చర్యలను చేపట్టాలి.పంజాబ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే తమ బాస్మతి రైస్‌ను అంతర్జాతీయ బ్రాండ్‌గా మార్చినట్లే, తెలంగాణ సన్నబియ్యాన్ని కూడా గ్లోబల్ మార్కెట్‌లో గుర్తింపు పొందేలా చేయవచ్చు.



ఇదే విధంగా, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి జిల్లాల సన్నబియ్యం, పశ్చిమ బెంగాల్‌లోని ప్రత్యేక రకాల వరి, ఒడిశా యొక్క సువాసన రైస్ వంటి రకాలను సేంద్రియ పద్ధతుల్లో పండించి, వాటిని ప్రత్యేక బ్రాండ్లుగా మారుస్తే, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. ఇక్కడ ప్రధానంగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, కేవలం ఉత్పత్తి పరిమాణం పెంచడం సరిపోదుబీ

> *తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయరంగం ప్రత్యేక ప్రాధాన్యతను పొందింది. ముఖ్యంగా వరి సాగు విషయంలో తెలంగాణ ఒక పెద్ద విజయగాథను సృష్టించింది. పుష్కలమైన నీటివనరులు, క్రమంగా పెరుగుతున్న సాగునీటి సౌకర్యాలు, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి మహత్తర నీటిపథకాలు, అలాగే రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాల ఫలితంగా వరి ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ప్రస్తుతానికి తెలంగాణ దేశంలో అగ్రస్థానం లో ఉన్న వరి ఉత్పత్తిదారులలో ఒకటి. కేవలం ఆహార భద్రత కోసం మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా మార్కెట్ అవసరాలను తీర్చడానికి, అలాగే ఎగుమ తుల కోసం కూడా రాష్ట్రం వరి సాగును విస్తరిస్తోంది.*

నాణ్యత, బ్రాండింగ్, మార్కెటింగ్ కూడా సమాన ప్రాధాన్యం కలిగి ఉండాలి. తెలంగాణలో అమలవుతున్న విధానా లు రైతు బంధు, ఉచిత విద్యుత్, కనీస మద్దతు ధర, సన్నబియ్యానికి ప్రత్యేక బోనస్ బీఇవన్నీ ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించి, తమ రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించాలి. దీనివల్ల దేశవ్యాప్తంగా రైతులు పోటీ పడగలరు, ప్రపంచ మార్కెట్‌లో భారతదేశం వరి ఎగుమతులలో అగ్రస్థానాన్ని మరింత బలపరచగలదు.

**సేంద్రియ పద్ధతుల్లోకి మారాలి :** తెలంగాణ వరి ఉత్పత్తి విషయంలో దేశంలో అగ్రస్థానంలోకి చేరినా, సేంద్రియ వరి సాగు విషయంలో మాత్రం ఇంకా ఆరంభ దశలోనే ఉంది. కొన్ని జిల్లాల్లో, ముఖ్యంగా జగిత్యాల, వరంగల్, నిజామాబాద్, సిద్దిపేట ప్రాంతాల్లో కొంతమంది రైతులు సేంద్రియ పద్ధతులను స్వీకరిస్తున్నా, మొత్తం రాష్ట్రం ఈ విధానంలోకి ఇంకా పూర్తిగా రాలేదు. సేంద్రియ సాగు అనేది కేవలం పంట నాణ్యతను పెంచడమే కాకుండా, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి, నీటి కాలుష్యాన్ని తగ్గించటానికి, దీర్ఘకాలికంగా రైతుల ఆదాయాన్ని పెంచటానికి కూడా సహాయపడుతుంది.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఎక్కువగా ఉత్పత్తి పరిమాణం పెంచడంపై దృష్టి పెట్టింది. దీని వల్ల ధాన్యం ఎగుమతులు, మార్కెట్ సరఫరా మెరుగుపడుతున్నా, గ్లోబల్ హెల్త్ ఫుడ్ మార్కెట్‌ను లక్ష్యం చేసుకోవాలంటే సేంద్రియ ఉత్పత్తుల వైపు మళ్లడం తప్పనిసరి. పంజాబ్ బాస్మతి రైస్ లేదా కేరళ యొక్క సేంద్రియ పండ్ల మాదిరిగా, తెలంగాణ కూడా తన సన్నబియ్యాన్ని సేంద్రియ రకంగా బ్రాండ్ చేయగలదు. ఇందుకోసం రైతులకు ఉచిత శిక్షణ, సర్టిఫికేషన్, ఎగుమతి సహాయం వంటి చర్యలు తీసుకోవాలి.

ఇదే సమయంలో, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్ వంటి వరి ఉత్పత్తి ప్రధాన రాష్ట్రాలు కూడా సేంద్రియ పద్ధతుల వైపు అడుగులు వేయాలి. ప్రస్తుతం ఈ రాష్ట్రాలు సాధారణ సాగు పద్ధతులపై ఆధారపడి ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, సేంద్రియ పద్ధతులు మాత్రమే రైతులకు అధిక లాభాలను అందిస్తాయి. తెలంగాణ ఇంకా పూర్తిగా సేంద్రియ దిశగా వెళ్లనప్పటికీ, ఈ మార్పు మొదలైందిబీ ఇతర రాష్ట్రాలు కూడా ఈ మార్గం లో పయనిస్తే, దేశవ్యాప్తంగా వరి ఉత్పత్తి స్థాయి మాత్రమే కాకుండా నాణ్యతలోనూ భారత్ ముందంజలో ఉంటుంది.

**బ్రాండింగ్ కూడా ముఖ్యమే:** తెలంగాణ రైతులు వరి ఉత్పత్తిలో ముందంజలో ఉన్నప్పటికీ, మార్కెటింగ్ విషయంలో ఇంకా పెద్దగా ముందుకు రాలేదు. ఎక్కువ శాతం రైతులు తమ పంటను మధ్యవర్తుల ద్వారా లేదా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయిస్తున్నారు. ఈ పద్ధతిలో రైతులు తక్షణం డబ్బు పొందగలుగుతారు కానీ, తమ పంటకు గరిష్ట ధర దక్కడం చాలా అరుదు. మార్కెట్‌లో పోటీ పెరుగుతున్న ఈ కాలంలో, రైతులు నేరుగా వినియోగదారుల వరకు చేరే వ్యూహాలను అవలంబించడం అత్యంత కీలకం.

మొదటగా, బ్రాండింగ్ అనేది రైతులకు అత్యవసరం. రైతులు తమ సన్నబియ్యం లేదా సేంద్రియ బియ్యానికి ప్రత్యేకమైన పేరు, లోగో, ప్యాకేజింగ్ డిజైన్‌ను రూపొందించుకోవాలి. ఉదాహరణకు, "మన తెలంగాణ సన్నబియ్యం", "సిద్ధి పేట ఆర్గానిక్ రైస్" వంటి పేర్లు మార్కెట్‌లో సులభంగా గుర్తింపు పొందగలవు. ఈ బ్రాండ్‌కి సరైన కథనాన్ని కూడా జోడించాలి, రైతు ఎక్కడ పండించాడో, ఏ పద్ధతిలో సాగు చేశాడో, ఆ పంట ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తుందో వంటి వివరాలు వినియోగదారుల నమ్మకాన్ని పెంచుతాయి.

రెండవది, ఆన్‌లైన్ విక్రయాలు. ప్రస్తుతం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్, జియోమార్ట్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా రైతులు నేరుగా తమ ఉత్పత్తిని అమ్మవచ్చు. ఇందుకోసం రైతులు ఈ కామర్స్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని, చిన్న ప్యాకేజింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీనివల్ల మధ్యవర్తులు లేకుండా రైతులు దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు చేరవచ్చు.మూడవది, ఫార్మర్స్ మార్కెట్‌లు మరియు ఎగుమతి మేళాలు. హైదరా బాద్, విజయవాడ, విశాఖపట్నం, ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో జరిగే వ్యవసాయ ప్రదర్శనల్లో, ఆహార ఎగుమతి మేళాల్లో పాల్గొని రైతులు తమ ఉత్పత్తిని పరిచయం చేయాలి. ఈ వేదికల్లో చాలా మంది విదేశీ కొనుగోలు దారులు కూడా ఉంటారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా రైతులను ఈ మేళాల్లో పాల్గొనడానికి ఉచిత స్టాళ్లు, రవాణా, వసతి సదుపాయాలను కల్పిస్తే, ఎగు మతి అవకాశాలు మరింతగా పెరుగుతాయి. నాలుగవది, కలసి మార్కెటింగ్ చేయడం. ఒంటరి రైతు మార్కెటింగ్ చేయడం కష్టమైన పని. అందువల్ల రైతులు సహకార సంఘాలు ఏర్పాటు చేసి, పెద్ద మొత్తంలో ఉత్పత్తిని ఒకే బ్రాండ్ కింద విక్రయించాలి. ఇది ఖర్చులు తగ్గించ డమే కాకుండా, పెద్ద ఆర్డర్లను అందు కోవడానికి సహకరిస్తుంది.

చివరగా, సోషల్ మీడియా ప్రమోషన్ కూడా ముఖ్యమే. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా రైతులు తమ పంట కథనాన్ని, ఉత్పత్తి ప్రయోజనాలను, వినియోగ విధానాలను ప్రజలకు చేరవేయవచ్చు. ముఖ్యంగా సేంద్రియ సన్నబియ్యం వంటి ఉత్పత్తులకు ఆరోగ్యసేచనతో కూడిన వీడియో లు, రీల్స్, ఫోటోలు వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తాయి.

ఈ విధంగా మార్కెటింగ్ వ్యూహాలను సమర్థంగా వినియోగిస్తే, రైతులు మధ్య వర్తులపై ఆధారపడకుండా, తమ పంటకు తగిన గరిష్ట లాభాన్ని పొందగ లు గుతారు. తెలంగాణలో ఈ మార్పు విజయవంతమైతే, పంజాబ్, ఆంధ్ర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతిని అనుస రిం చవచ్చు. దీని ఫలితంగా దేశం వరి ఉత్పత్తి మాత్రమే కాకుండా, అంత ర్జాతీ య మార్కెట్‌లో నాణ్యమైన బ్రాండెడ్ రైస్ సరఫరాదారుగా నిలుస్తుంది.

తెలం గాణ వరి ఉత్పత్తి కథ అనేది కేవలం ఒక రాష్ట్ర వ్యవసాయ పురోగతికే ప్రతీక కాదు, దేశవ్యాప్తంగా రైతులకు స్ఫూర్తినిచ్చే మోడల్. నీటి వనరుల విస్తరణ, ప్రభుత్వ ప్రోత్సాహ పథకాలు, రైతుల కృషి కలగలసి తెలంగాణను దేశంలో ఎక్కువ సన్న బియ్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా నిలిపాయి. అయితే ఈ విజయాన్ని మరింత స్థిరంగా, దీర్ఘకాలం కొనసాగించాలంటే కేవలం పరిమాణంపై కాకుండా నాణ్యతపై దృష్టి పెట్టడం అత్యవసరం.సేంద్రియ వరి సాగు, ముఖ్యంగా సన్నబియ్యం ఉత్పత్తి, తెలంగాణ రైతులకు అంతర్జాతీయ మార్కెట్ తలుపులు తెరిచే సాధనాలు. ప్రస్తుతం రాష్ట్రం పూర్తిగా సేంద్రియ సాగులోకి మారకపోయినా, ఈ దిశగా అడుగులు వేయడం ప్రారంభమైంది. దీనిని వేగవంతం చేయడానికి ప్రత్యేక బోనస్‌లు, సబ్సిడీలు, ఉచిత శిక్షణ, ఎగుమతి సహాయం వంటి చర్యలు తీసుకుంటే, తెలంగాణ సన్నబియ్యం గ్లోబల్ బ్రాండ్‌గా మారి, రైతులకు అధిక ఆదాయం తెచ్చిపెడుతుంది.

ఇతర రాష్ట్రాలు ు పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్ ు కూడా ఈ మోడల్‌ను అనుసరించాలి. ఒక్కో రాష్ట్రం తన ప్రత్యేక వరి రకాన్ని సేంద్రియ పద్ధతుల్లో పండించి, బ్రాండ్ చేసి, మార్కెట్‌లో ప్రవేశపెడితే, భారత్ మొత్తం వరి ఎగుమతుల్లో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకూ బలాన్ని అందిస్తుంది. రైతులు కేవలం పంట పండించడం మాత్రమే కాకుండా, దాని మార్కెటింగ్ లోనూ చు-రుకుగా ఉండాలి. బ్రాండింగ్, ఆన్‌లైన్ విక్రయాలు, ఎగుమతి మేళాలు, సోషల్ మీడియా ప్రమోషన్ వంటి ఆధునిక పద్ధతులను అవలంబిస్తే, మధ్యవర్తుల ఆధీనంలో ఉండకుండా, నేరుగా వినియోగదారుల దాకా చేరవచ్చు.తెలంగాణలో వరి ఉత్పత్తి విజయాన్ని నాణ్యత, సేంద్రియ సాగు, సన్నబియ్యం ప్రోత్సాహం, సమర్థవంతమైన మార్కెటింగ్ వ్యూహాలతో కలిపితే, ఈ రాష్ట్రం మాత్రమే కాదు, దేశం మొత్తం వరి ఉత్పత్తి, ఎగుమతుల్లో కొత్త శకాన్ని ఆరంభించగలదు. ఇది రైతుల ఆర్థిక భద్రతను పెంచి, భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహార సరఫరాదారుగా ప్రపంచంలో గుర్తింపునిస్తుంది.

# జవాబుదారీతనానికి పారదర్శకతకు పాతరేసిన ఎన్నికల కమిషన్

డా. ముచ్చుకోట . సురేష్ బాబు
9989988912

■ ప్రజాస్వామ్య దేశానికి సంరక్షకుడిగా ఒకప్పుడు ఓ వెలుగు ■ బీహార్‌లో "ఓట్ల దొంగతనం" ఆరోపణలను మాత్రం నిర్ద్వంద్వంగా తిరస్కరణ ■ ఇప్పటికే ఈ ఏవిఎంల విషయంలో అనేక మంది ప్రజలలో అపనమ్మకం ■ దేశంలో అనేక పార్టీలు తిరిగి బ్యాలెట్ విధానం తేవాలంటూ నినాదం ■ ఎన్నో ప్రశ్నలకు దాటవేసే ధోరణులు, నీళ్లు నమిలే సమాధానాలిస్తున్న ఈసీ

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి సంరక్షకుడిగా ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా కీర్తించబడిన భారత ఎన్నికల కమిషన్ , ఇప్పుడు తప్పుడు కారణాల, నిర్ణయాల వల్ల తీవ్ర అపనమ్మకాన్ని గురవుతోంది. బీహార్‌లో "ఓట్ల దొంగతనం" ఆరోపణలను పరిష్కరించడానికి ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, ఎన్నికల కమిషన్ సందేహాలు నివృత్తి కంటే ఎక్కువ సందేహాలను లేవ-నెత్తి సమస్యను మరింత జటిలం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాహుల్ గాంధీ ఆరోపణలను "నిరాధారమైనది" అని నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ, అఫిడవిట్ లేదా జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల నిర్వహణ, కమిషన్ నిష్పాక్షికత గురించి అనేక ప్రాథమిక ప్రశ్నలకు ఆయన సమాధానం ఇవ్వలేదు. ఎన్నో ప్రశ్నలకు దాటవేసే ధోరణి కొనసాగింది, నీళ్లు నమలడం తప్ప చేయగలిగింది ఏమి లేదని సమాధానాలు దాటవేశారు. ఓటర్లకు భరోసా ఇవ్వడానికి బదులుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రతిస్పందనలు లేకపోవడం - చట్టబద్ధమైన ఆందోళనలతో పాల్గొనడానికి ఇష్టపడని సంస్థ ఇమేజ్‌ను చిత్రించాయి. వరద ప్రభావిత బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎందుకు అమలుపరుస్తున్నారు? ఎన్నికల సంవత్సరంలో అటువంటి సవరణకు వ్యతిరేకంగా కమిషన్ స్వంత మార్గదర్శకాల ఉల్లంఘన, ఎన్నికల జాబితా ఫార్మాట్లలో ఆకస్మిక మార్పులు, ప్రతిపక్ష నాయకులు గతంలో సమర్పించిన అఫిడవిట్‌లపై చర్య తీసుకోకపోవడం వంటి ప్రశ్నలు అన్నీ పక్కదారి పట్టాయి. ఓటరు ఐడి నకిలీ, బయోమెట్రిక్ భద్రతా ప్రమాణాలు లేకపోవడం మెషిన్-రీడబుల్ రోల్స్‌పై సుప్రీంకోర్టు ఆదేశాలపై జర్నలిస్టులు కమిషన్‌ను ఒత్తిడి చేశారు. ఎన్నికల విశ్వసనీయతకు కేంద్రంగా ఉన్న పదకొండు ప్రశ్నలకు ఎటువంటి సమాధానాలు రాలేదు. కమిషన్ పక్షపాత పద్ధతిలో వ్యవహరిస్తుందనే ప్రతిపక్ష ఆరోపణను తేలికగా తోసిపుచ్చలేము. ఒక రాజకీయ నాయకుడి నుంచి అఫిడవిట్లు డిమాండ్ చేస్తూ, ఇతరులు ఇలాంటి వాదనలు విస్మరిస్తే, ఎన్నికల కమిషన్ దాని పరిశీలనలో ఎంపిక చేసుకుంటుందనే భావనను బలపరుస్తుంది. సాక్ష్యం నిరూపించబడక ముందే - పక్షపాత ధోరణి, అవగాహన కూడా పూర్తిగా ప్రజా విశ్వాసం పై ఆధారపడే సంస్థకు క్షీణిస్తుంది. ఎన్నికల కమిషన్ అధికారం రాజ్యాంగబద్ధమైనది మాత్రమే కాదు, నైతికమైనది కూడా అని గుర్తుంచుకోవడం ముఖ్యం. దాని విశ్వసనీయత రాజకీయ పోరాటాలకు అతీతంగా ఉండి, ప్రభుత్వాలు లేదా పార్టీలకు కాదు, ఓటరుకు సేవ చేయగల సామర్థ్యం పై ఆధారపడి ఉంటుంది. ఎన్నికల సమగ్రతకు కేంద్రంగా ఉన్న ప్రశ్నలను తప్పించుకోవడం ద్వారా, భారత ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేసినట్లు. పారదర్శకతను కోరుతున్న సమయంలో కమిషన్ ఆ విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదం ఉంది. బీహార్ వివాదం ఒక వివిక్త సంఘటన కాదు. జాతీయ ఎన్నికలు సమీపిస్తున్నందున, ఓటర్ల జాబితాలను నిర్వహించడం, విధానపరమైన న్యాయాన్ని నిర్ధారించడం విశ్వసనీయ ఆరోపణలకు ప్రతిస్పందించడంలో కమిషన్ ప్రవర్తన ఒక రాష్ట్ర ఎన్నికల ఫలితాన్ని మాత్రమే కాకుండా, ఎన్నికల ప్రక్రియ చట్టబద్ధతను కూడా నిర్ణయిస్తుంది. 2004లో, రాబోయే ఎన్నికల కారణంగా ఎన్నికల కమిషన్ అరుణాచల్ ప్రదేశ్ మహారాష్ట్రలలో ఇలాంటి సవరణ చర్యలను వాయిదా వేసింది. ప్రజాస్వామ్యం హామీల ద్వారా మాత్రమే నిలవదుబీ ఇది నిష్కాపట్యత జవాబుదారీతనంపై వృద్ధి చెందుతుంది. కీలక అంశాలపై కమిషన్ మౌనం వహించడం తటస్థత కాదని - అది తన బాధ్యతను వదులుకోవడమేనని గుర్తుంచుకోవడం మంచిది. విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి, అది వాస్తవాలను రికార్డులో ఉంచాలి, దాని ప్రక్రియలను పూర్తిగా వివరంగా వివరించాలి రాజకీయ నాయకులు, పౌర ప్రజా సంఘాల నుంచి అది ఆశించే పరిశీలనకు లోబడి ఉండాలి. ఎన్నికల కమిషన్ ఖ్యాతి కంటే ప్రమాదం అంచున ఉందని ప్రజలు భావిస్తే కష్టం. ఎన్నికలను భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలుగా చేసే నమ్మకం సమతుల్యత మధ్య వేలాడుతోంది. బీహార్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో, కమిషన్ ఒక ప్రెస్ మీటింగ్ పెట్టి తమ వైఫల్యాలను బహిర్గతపరుచుకుంది. విమర్శకులతో బహిరంగంగా పాల్గొనాలి, రాజకీయ పార్టీలు కోరినట్లే తనను తాను పరిశీలించుకోవాలి. ఏదైనా తక్కువైతే, "స్వేచ్ఛాయుతమైన మరియు న్యాయమైన ఎన్నికలు" అనే పదబంధం ఒక వాస్తవికత గా కాకుండా ఒక ఆచార మంత్రంగా మారే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్యంలో, సూర్యకాంతి ఉత్తమ క్రిమిసంహారక మందు. ఎన్నికల కమిషన్ నీడ వెనుక దాక్కున్న అందరూ ఓడిపోతారు.

# జాతీయ వృద్ధుల దినోత్సవం: కళ్ల ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా మార్చండి

వృద్ధుల దినోత్సవం సందర్భంగా, ప్రముఖ నేత్ర వైద్య సంస్థ సెంటర్ ఫర్ సైట్ వృద్ధుల కళ్ల ఆరోగ్యంపై అవగాహన పెంచే ప్రయత్నం ప్రారంభించింది. భారతదేశంలో 60 ఏళ్ల పైబడిన వారిలో సుమారు మూడవ వంతు మందికి దృష్టి సమస్యలు ఉంటున్నాయని, ఇవి వారి స్వతంత్రతను, జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముద్దుబారిన కంటిశుక్లం, గ్లాకోమా, డయాబెటిస్ రెటినోపతి వంటి వ్యాధులు తొందరగా గుర్తిస్తే చికిత్స సాధ్యమని చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ఇప్పుడు బ్లేడ్‌లెస్ రోబోటిక్ శస్త్రచికిత్స ద్వారా కంటికి చికిత్స త్వరగా, సురక్షితంగా చేయవచ్చని వారు పేర్కొన్నారు. ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రముఖ ఫిట్‌నెస్ ప్రేరణ మిలింద్ సోమన్తో కలసి ప్రచారం నిర్వహిస్తున్నారు. వృద్ధుల ఆరోగ్యాన్ని చూసుకోవడంలో కళ్ల పరీక్షలు ముఖ్యమైన భాగమని, మందులు, ఆహారం మాదిరిగానే కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. అస్పష్ట దృష్టి, రంగుల వెలితి, రాత్రి సమయంలో చుట్టూ వెలుగు హాలోలు కనిపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, ఇవి ముందస్తు హెచ్చరికలుగా చూడాలన్నారు. కళ్ల ఆరోగ్యం వృద్ధుల స్వతంత్రతకు మూలస్తంభమని డాక్టర్ మహిపాల్ సచ్దేవ్ తెలిపారు. ఇప్పటి ఆధునిక కంటి శస్త్రచికిత్సా పద్ధతులు, ముఖ్యంగా ఫెమ్టోసెకండ్ రోబోటిక్ లేసర్ సర్జరీ, వృద్ధులకు తక్కువ వేధింపుతో, త్వరగా కోలుకునే విధంగా కళ్ల చీకటి సమస్యలను పరిష్కరించగలవు.




## ఆంధ్రలో తొలి మహిళా ఈవీ ఫ్రాంచైజీ ప్రారంభం




హైదరాబాద్‌లో కేంద్రంగా ఉన్న థండర్‌ప్లస్ కంపెనీ, ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలో తొలి మహిళా యాజమాన్యంతో కూడిన ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించింది. హోటల్ విజయశ్రీ వద్ద, విజయవాడ–గుంటూరు హైవేపై ఉన్న ఈ స్టేషన్, ప్రారంభంగా 50 కిలోవాట్ సామర్థ్యంతో పనిచేస్తూ, భవిష్యత్తులో 1 మెగావాట్కు విస్తరించదగిన విధంగా రూపొందించబడింది. ఇది రెండు, మూడు, నాలుగు చక్రాల వాహనాలకు సరిపోయే 30 కిలోవాట్ డీసీ ఛార్జర్ మరియు రెండు 3.3 కిలోవాట్ ఏసీ ఛార్జర్లతో కూడి ఉంది.

ఇది కేవలం వాహనాలను ఛార్జ్ చేయడమే కాదు, మహిళా సాధికారతకు ఒక ఉదాహరణగా నిలిచింది. గృహిణిగా ఉన్న లీలా లక్ష్మి ఈ ఫ్రాంచైజీని పొందిన మహిళ. ఆమె చెప్పినట్లు, ఈ వినూత్న రంగంలో ప్రవేశించేందుకు థండర్‌ప్లస్ అందించే టెక్నికల్ సహాయం, స్థిర ఆదాయ నమూనా, 24%ఇ%7 మద్దతు వల్ల ఆమెకు ధైర్యం వచ్చింది. సీఈఓ రాజీవ్ వైఎస్ఆర్ వ్యాఖ్యానిస్తూ, ప్రతి ఒక్కరికి ఈ విప్లవంలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో తాము ఈ ప్రయత్నాన్ని చేపట్టామని చెప్పారు. ఈ ప్రారంభంతో, ఈవీ రంగాన్ని అందరికీ అందుబాటులోకి తేనటితో పాటు, మహిళల సాధికారతకు దోహదపడినట్లు అయింది.

## 5% జీఎస్టీకు మొబైళ్లను చేర్చండి - ఐసిఇఎ విజ్ఞప్తి

ఇండియా సెల్యులార్ - ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) మొబైల్ ఫోన్లపై ప్రస్తుతం ఉన్న 18% జీఎస్టీను 5%కి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. మొబైల్ ఫోన్‌లు ఇప్పుడు విలాసవస్తువులు కాక, విద్య, ఆరోగ్యం, ఫైనాన్స్, ప్రభుత్వ సేవల కోసం అవసరమైన డిజిటల్ మౌలికసదుపాయాలుగా మారాయని ఐసిఇఎ ఛైర్మన్ పంకజ్ మోహింద్రూ అన్నారు. డిజిటల్ ఇండియా లక్ష్యాన్ని సాధించాలంటే, ప్రతి భారతీయుడికీ మొబైల్‌ను అందుబాటులోకి తేయాలనీ, అందుకోసం తక్కువ జీఎస్టీ అవసరమని చెప్పారు.

ఇక తయారీ రంగాన్ని చూస్తే, 'మేక్ ఇన్ ఇండియా' ద్వారా మొబైల్ ఉత్పత్తి రూ.18,900 కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు పెరిగింది. అయితే దేశీయ మార్కెట్‌లో వినియోగం తగ్గుతోంది %–% జీఎస్టీ 18%కి పెరిగిన తర్వాత వినియోగం 300 మిలియన్ యూనిట్ల నుంచి 220 మిలియన్లకు పడిపోయింది. 5% జీఎస్టీ విధించడం ద్వారా వినియోగం పెరిగి, ఉత్పత్తికి మద్దతు లభించి, భారతదేశపు ప్రపంచ పోటీ సామర్థ్యం బలపడుతుందన్నారు. ఇది సవరణ మాత్రమే కాక, ప్రధాని చూపిన డిజిటల్ చేర్పునకు అనుగుణంగా ఉండే సరైన నిర్ణయం అని ఐసిఇఎ పేర్కొంది.

## విజయవంతంగా ఆర్థ సిలెక్ట్ ఫండ్ ₹432 కోట్లకు చేరుకుంది

**ఆర్థా వెంచర్ ఫండ్ తన అగ్రస్థాయి కంపెనీలకు స్థిరమైన పెట్టుబడి మద్దతు కల్పించేందుకు.**



ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఆర్థా ఇండియా వెంచర్స్ తన అనుబంధ సంస్థ "ఆర్థా సిలెక్ట్ ఫండ్" (ఎ.ఎస్.ఎఫ్.)ను ₹432 కోట్లతో విజయవంతంగా ముగించింది. ఇది అసలు లక్ష్యం అయిన ₹330 కోట్లను 131% మేర అధిగమించింది. ఇప్పుడు ఆర్థా యొక్క మొత్తం ఆస్తుల పరిమాణం ₹1,200 కోట్లను దాటింది. ఎ.ఎస్.ఎఫ్., గత ఫండ్లలో (ఎవిఎఫ్ I, ఎసిఎఫ్, ఎవిఎఫ్ II) నుండి ఎంపిక చేసిన 15% అగ్రశ్రేణి కంపెనీలకు వచ్చే నాలుగు సంవత్సరాల్లో సిరీస్ బి మరియు సి దశల్లో రూ.20 కోట్ల చొప్పున పెట్టుబడి చేయనుంది. దీని ద్వారా ప్రారంభ దశ నుండి అభివృద్ధి దశ వరకు కంపెనీలకు నిరంతర పెట్టుబడి మద్దతు అందుతుంది. ఎ.ఎస్.ఎఫ్.లో 80% పెట్టుబడి భారతీయ కుటుంబ కార్యాలయాలు మరియు అధిక నికర విలువ కలిగిన వ్యక్తుల నుంచి వచ్చినది, మిగిలిన 20% సింగపూర్, యుఏఈ, మారిషస్, హాంకాంగ్, ఆఫ్రికా, అమెరికా వంటి అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చింది. ఎ.ఎస్.ఎఫ్. ప్రత్యేకత ఏమిటంటే, ఇది స్థిరమైన విజేతలపై మాత్రమే పెట్టుబడులు పెట్టడం, పూర్వపు అనుభవాలను ఆధారంగా పెట్టుకొని భవిష్యత్తు విజయాలపై దృష్టి పెట్టడం. ఇటీవలి కాలంలో అగ్నికుల్ వంటి ప్రముఖ స్టార్టప్‌లకు ఎ.ఎస్.ఎఫ్. నిరంతర మద్దతుగా నిలుస్తోంది.

## టీసీఎస్ మెక్సికోలో నూతన ఏఐ కార్యాలయాన్ని ప్రారంభించింది

**లాటిన్ అమెరికాలో డిజిటల్ అభివృద్ధిని వేగవంతం చేయడం**

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మెక్సికో సిటీలో కొత్త ఏఐ ఆధారిత ఆపరేషన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇది మెక్సికోలో సంస్థకు ఎనిమిదవ కార్యాలయం కావడంతోపాటు, దేశంలో గత 22 ఏళ్లుగా 11,000 మంది నైపుణ్యం కలిగిన ఉద్యోగులను మద్దతు ఇచ్చిన సంస్థగా టీసీఎస్ స్థిరపడింది. ఈ కొత్త కార్యాలయం దేశంలో వచ్చే రెండు సంవత్సరాల్లో మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించనుంది. ఈ కేంద్రం ద్వారా ఏఐ, క్లౌడ్, సైబర్‌సెక్యూరిటీ, ఐఓటీ, అప్లికేషన్ డెవలప్‌మెంట్, కోగ్నిటివ్ బిజినెస్ ఆపరేషన్స్ వంటి ఆధునిక రంగాల్లో సేవలు అందించనున్నారు. ఈ విస్తరణ ద్వారా టీసీఎస్ మెక్సికోను ఒక టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దడమే కాక, స్థానిక ప్రతిభను పెంపొందించడానికి, వినూత్నతను ప్రోత్సహించడానికి కృషి చేస్తోంది. సంస్థ ఇప్పటికే మెక్సికోలో గ్వాడలహారాలో కోగ్నిటివ్ బిజినెస్ ఆపరేషన్స్ సెంటర్, కెరటెరోలో థ్రెట్ మేనేజ్మెంట్ సెంటర్ వంటి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసింది. మెక్సికోలో 400కు పైగా క్లయింట్లకు సేవలందిస్తున్న టీసీఎస్, దేశీయ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామిగా మారింది. ప్రభుత్వం, ప్రజలు, వ్యాపార సంస్థలతో కలిసి పని చేస్తూ, మెక్సికోను లాటిన్ అమెరికాలో ప్రముఖ డిజిటల్ కేంద్రంగా మార్చే దిశగా టీసీఎస్ చర్యలు చేపడుతోంది.

## స్కూట్ కొత్త క్రిస్‌ఫ్లయర్ అవార్డ్ చార్ట్ ఆవిష్కరణ

**ఇప్పుడే 1,500 మైళ్లతో స్కూట్ ప్రయాణాలు బుక్ చేసుకోండి**




సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ సంస్థ అయిన స్కూట్, క్రిస్‌ఫ్లయర్ సభ్యులకు మరింత ప్రయోజనం కలిగించే విధంగా కొత్త అవార్డ్ చార్ట్‌ను ప్రారంభించింది. ఈ చార్ట్ ద్వారా బ్యాంకాక్, హాంగ్‌జౌ, ఇపో, జేజూ, తైపీ, వియన్నా వంటి ప్రముఖ గమ్యస్థానాలకు ఒకదిశ ప్రయాణాలను కనీసం 1,500 క్రిస్‌ఫ్లయర్ మైళ్లతో బుక్ చేసుకునే అవకాశం లభిస్తుంది. ఈ మైళ్లను ఎకానమీ క్లాస్‌లో స్కూట్ సేవర్ లేదా అడ్వాంటేజ్ సీట్లకు రిడీమ్ చేసుకోవచ్చు.

అయితే ట్యాక్స్‌లు, అదనపు సేవల ఖర్చులు మైళ్లతో కవర్ కావు ు అవి వేరుగా చెల్లించాలి. ఈ కొత్త చార్ట్ ద్వారా సభ్యులు తమ మైళ్ల విలువను మరింతగా వినియోగించుకోగలుగుతారు. స్కూట్‌ను ఉపయోగించే %ూరా% క్లబ్, క్రిస్‌ఫ్లయర్ ఎలైట్ గోల్డ్, సిల్వర్ సభ్యులకు అదనంగా 5 కిలోల బాగేజ్ అప్‌గ్రేడ్, ఉచిత సీటు ఎంపిక, ప్రాధాన్యత గల బోర్డింగ్ వంటి ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయి. గోల్డ్ మరియు పిపిఎస్ క్లబ్ సభ్యులకు ఒకసారి ఫ్లైట్ మార్చుకునే అవకాశం ఉచితంగా లభిస్తుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

## రాణించిన ఐటీ స్టాక్స్.. మళ్లీ 25 వేల ఎగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. ఐటీ స్టాక్స్ మద్దతుతో లాభాల్లో స్థిరపడ్డాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ నెల రోజుల తర్వాత 25 వేల మార్కును అందుకుంది.

సెన్సెక్స్ ఉదయం 81,671.47 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,644.39) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. క్రమంగా పుంజుకొన్నాయి. ఇంట్రాడేలో 81,985.62 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్ చివరికి 213.45 పాయింట్ల లాభంతో 81,857.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 69.90 పాయింట్ల లాభంతో 25,050.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.06గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, టాటా స్టీల్ ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, ట్రెంట్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,326.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ప్రవాస భారతీయుల కోసం ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యు.పి.ఐ.

ముంబై : ఇండియాలోనే అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎయు ఎస్.ఎఫ్.బి.), అంతర్జాతీయ మొబైల్ నంబర్లు కలిగిన నాన్–రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ (ఎన్.ఆర్.ఇ.) మరియు నాన్–రెసిడెంట్ ఆర్డినరీ (ఎన్.ఆర్.ఒ.) ఖాతాదారుల కోసం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యు.పి.ఐ.) సేవలను ప్రారంభించింది. ఈ ప్రారంభం, అంతర్జాతీయ మొబైల్ నంబర్ల ద్వారా యు.పి.ఐ. లావాదేవీలను అనుమతిస్తూ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్.పి.సి.ఐ.) జారీ చేసిన మార్గదర్శకాల అనంతరం చేపట్టబడింది. ఈ సౌకర్యం ద్వారా, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, హాంకాంగ్, మలేషియా, ఒమాన్, ఖతార్, సౌదీ అరేబియా, సింగపూర్, యుఏఈ, యుకె, మరియు యుఎస్ఏ వంటి 12 దేశాలలో నివసిస్తున్న




ప్రవాస భారతీయులు (నాన్–రెసిడెంట్ ఇండియన్స్) (ఎన్.ఆర్.ఐ.లు) ఇప్పుడు భారతీయ సిమ్ కార్డు అవసరం లేకుండానే తమ ఎన్.ఆర్.ఇ./ఎన్.ఆర్.ఒ. ఖాతాలను యు.పి.ఐ.తో అనుసంధానం చేసుకోవచ్చు. దీని ద్వారా ఏయూ ఎస్ఎఫ్‌బీ ఖాతాదారులు భారతదేశంలో బిల్ చెల్లింపులు, మనీ ట్రాన్స్‌ఫర్లు, వ్యాపార కొనుగోళ్లు వంటి అనేక లావాదేవీలకు సంబంధించి నిరంతరాయంగా, భద్రంగా, తక్షణ చెల్లింపులు చేయగలరు. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ఢ% డిప్యూటీ సీఈఓ ఉత్తమ్ టిబ్రేవాల్ గారు ఇలా అన్నారు: "అంతర్జాతీయ మొబైల్ నంబర్లను ఉపయోగించే ఎన్.ఆర్.ఇ. మరియు ఎన్.ఆర్.ఒ. ఖాతాదారుల కోసం యు.పి.ఐ. సౌకర్యాన్ని అందించడం ద్వారా, మేము సాంప్రదాయ పరిమితులను తొలగిస్తూ, ఎన్.ఆర్.ఐ.లు భారత్‌తో ఆర్థికంగా అనుసంధానంగా ఉండేలా సులభతరం, భద్రత మరియు సౌలభ్యాన్ని కల్పిస్తున్నాం. ఇకపై ఎన్.ఆర్.ఐ.లు భారతదేశానికి వచ్చినప్పుడు క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేసి, క్యాష్‌లెస్ చెల్లింపులు ఎలాంటి అంతరాయం లేకుండా చేయగలరు. ఈ ప్రయత్నం భారత వలసవాసుల కోసం డిజిటల్ బ్యాంకింగ్ ప్రాప్యతను విస్తరించే దిశలో ఒక రూపాంతరాత్మకమైన అడుగుగా నిలుస్తుంది. అన్నారు.

## ఏపీ, తెలంగాణలో వ్యక్తిగత వేగంగా ఋణ భారంపెరుగుతుంది

**ఆర్థిక ఒత్తిడితో పాటు వేధింపులు పెరగడం వలన వృద్ధి చెందుతున్న వ్యక్తిగత రుణ డిఫాల్ట్‌లు.**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో వ్యక్తిగత రుణాలపై డిఫాల్ట్‌లు గత ఆరు త్రైమాసికాలలో అత్యధిక స్థాయికి చేరాయి. 2024లో రుణ వేధింపులపై పోలీసులకు వచ్చిన ఫిర్యాదులు 41% పెరిగి 35,944కు చేరాయి. 2014తో పోలిస్తే రుణ భారం 800% పెరగడం ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా మారిందో చూపిస్తోంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో రికవరీ ఏజెంట్ల హింసాత్మక ప్రవర్తన, మానసిక వేధింపులు తీవ్రంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో, "ది లీగల్ సావీ" అనే సంస్థ




11,000కి పైగా రుణగ్రహీతలకు ₹270 కోట్లు విలువైన రుణ పరిష్కారాలను చట్టబద్ధంగా సమన్వయం చేసింది. వ్యక్తిగత, బిజినెస్, క్రెడిట్ కార్డ్ రుణాల్లో 70%–%85% వరకు తగ్గింపులు సాధ్యమయ్యాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్ వంటి నగరాల్లో అధిక కేసులు నమోదయ్యాయి. రుణదాతల వేధింపులను ఎదుర్కొంటూ, చట్టపరమైన పరిష్కారాల ద్వారా గౌరవంగా బయటపడటానికి ఎక్కువ మంది ఆస్తుల్ని అమ్మకుండా రుణ భారం తీరుస్తున్నారని నిపుణులు తెలిపారు. అయితే, మొత్తం సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వ్యవస్థాత్మక మార్పులు అవసరమని ఉద్యమకారులు హెచ్చరిస్తున్నారు.

## కోమెక్స్ గోల్డ్ ధరలు $3,600 చేరే అవకాశంపై వెంచురా అంచనా

**ఆర్థిక మరియు భౌగోళిక అస్థిరతల నడుమ బంగారానికి మద్దతు పెరుగుతోంది.**

2025 ద్వితీయార్థంలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వెంచురా సెక్యూరిటీస్ విశ్లేషించింది. ఇప్పటికే ఆగస్టు 7న కోమెక్స్ గోల్డ్ ధరలు %వి%3,534.10కి చేరి రికార్డు స్థాయికి చేరాయి. సంవత్సరం చివరికి ఈ ధరలు %వి%3,600ని తాకవచ్చని అంచనా. గత మూడు సంవత్సరాల్లో బంగారం సగటు వార్షిక రాబడి 23%గా ఉండగా, నిఫ్టీ50కి అది 11% మాత్రమే. ఆర్థిక మందగమన, డాలర్ బలహీనత, ద్రవ్యోల్బణం వంటి అంశాలు బంగారానికి మద్దతుగా ఉన్నాయి. ఇటీవల



భారతదేశంలో బంగారం ఇటిఎఫ్ పెట్టుబడులు వేగంగా పెరుగుతున్నాయి. జూన్ 2025 నాటికి ఇటిఎఫ్ ద్వారా బంగారం పట్టుదల 66.68 టన్నులు కాగా, పెట్టుబడిదారుల ఖాతాలు 76.54 లక్షలకు చేరాయి. జెన్జెడ్, ఫ్రాక్షనల్ ఓనర్‌షిప్ మోడల్స్, ఫిన్‌టెక్ ప్రభావంతో డిజిటల్ పెట్టుబడులు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా బంగారం డిమాండ్ క్యూ2లో 1,249 టన్నులకు చేరింది. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, ఇటిఎఫ్ లు, మరియు రిటైల్ మద్దతు బంగారానికి స్థిరమైన వృద్ధిని అందిస్తున్నాయి.

## సామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్5 భారత మార్కెట్లో విడుదల

**ఉద్యోగుల కోసం డిజైన్ చేసిన రగ్డ్ 5జి ట్యాబ్లెట్ ధర రూ.49,999 నుంచి ప్రారంభం**

సామ్‌సంగ్ సంస్థ గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఇది అత్యంత కఠిన వాతావరణాల్లో పనిచేసే వృత్తిపరుల కోసం రూపొందించబడిన శక్తివంతమైన ట్యాబ్లెట్. మిలిటరీ–గ్రేడ్ డ్యూరబిలిటీ (ఎంఐఎల్–ఎస్‌టిడి–810హెచ్), ఐపీ68 సర్టిఫైడ్ %ూ% పెన్, 8జిబి వరకు ర్యామ్, 5జి కనెక్టివిటీ, మరియు 36 నెలల వారంటీ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. పబ్లిక్ సేఫ్టీ, లాజిస్టిక్స్, మానుఫ్యాక్చరింగ్, రిటైల్ వంటి రంగాలకు ఇది ఉపయోగపడేలా అభివృద్ధి చేశారు. ఇది




ఆండ్రాయిడ్ 15తో వస్తూ, 7 ఏళ్ల వరకూ ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్‌లకు మద్దతు అందించనుంది. ఈ ట్యాబ్ ధర రూ. 49,999 (6జిబిం128జిబి) నుంచి ప్రారంభమవుతుంది. 8జిబిం256జిబి వెర్షన్ ధర రూ. 56,999గా ఉంది. బుకింగ్స్ ఆగస్టు 18, 2025 నుంచి ప్రారంభమయ్యాయి. బాక్స్‌లో డివైస్‌తో పాటు బ్యాటరీ, రగ్డ్ కవర్, ఎస్ పెన్, డేటా కేబుల్ వస్తాయి. బ్రిటీ వర్క్స్, జెల్లో, గూగుల్ వర్క్‌స్పేస్ వంటి సేవలతో పాటు రూ. 4,515 విలువ గల 12 నెలల ఫ్రీ నాక్స్ స్యూట్ సబ్‌స్క్రిప్షన్ కూడా అందించబడుతుంది. ట్యాబ్ వాయిస్, వీడియో, చాట్, పుష్–టు–టాక్ వంటి కమ్యూనికేషన్ అవసరాలకు అనుకూలంగా రూపొందించబడి ఉంది.

## సుందరం ఫైనాన్స్ 'సుందరం సర్కిల్' కస్టమర్ మీట్ నిర్వహణ

**విశాఖపట్నంలో పురాతన కస్టమర్లతో పాటు తదుపరి తరం కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు**

డిజిటల్ యుగంలో మానవ అనుబంధాలను మరింత బలపరిచేందుకు, సుందరం ఫైనాన్స్ విశాఖపట్నంలో 'సుందరం సర్కిల్' పేరుతో ప్రత్యేక కస్టమర్ మీట్ నిర్వహించింది. "వేర్ లెగసీ మీట్స్ లాయల్టీ ు అండ్ వెల్కమ్స్ ది నెక్స్ట్ జనరేషన్" అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా కస్టమర్లు పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక తత్వాన్ని ప్రతిబింబిస్తూ, సీనియర్ నాయకులు, కస్టమర్లు, తదుపరి తరం వ్యాపార యజమానుల మధ్య స్ఫూర్తిదాయక సంభాషణలు జరిగాయి.

దీర్ఘకాలిక కస్టమర్లను సత్కరించడం ద్వారా సుందరం తన సంబంధ కేంద్రిత విధానాన్ని మరోసారి రుజువు చేసింది. ఈ సమావేశం ద్వారా సుందరం ఫైనాన్స్ తన 360ిీ సేవల

ప్రాతిపదికను %–% ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్, హోమ్ లోన్స్, బీమా, మ్యూచువల్ ఫండ్స్ మొదలైన వాటిని, కస్టమర్ జీవన ప్రయాణంలో భాగంగా ఉండే విధానాన్ని హైలైట్ చేసింది.

ఈవెంట్ ముగింపులో, సంస్థ తన కస్టమర్లతో గాఢమైన, దీర్ఘకాలిక అనుబంధాన్ని కొనసాగించడమే లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం సుందరం ఫైనాన్స్ యొక్క విలువల పరంపరను, సుదీర్ఘ వారసత్వాన్ని, మరియు ఆధునికతతో అనుసంధానమైన అభివృద్ధిని ప్రతిబింబించింది. సంస్థ స్థాపితమైన 1954 నుంచి "ది సుందరం మార్గం"గా పిలువబడే నైతికత, నమ్మకమైన సేవ, మరియు వ్యక్తిగత అనుబంధాలపై ఆధారపడే దిశలో ముందుకు సాగుతోంది. తక్కువ స్థాయి డిపాజిటర్ల నుంచి పెద్ద వ్యాపార యజమానుల వరకు అందరినీ సమానంగా గౌరవిస్తూ, వ్యక్తిగత స్పర్శను పెంపొందించే విధంగా సేవలు అందించడమే సంస్థ యొక్క ప్రత్యేకత.

ఈ విధంగా, సుందరం ఫైనాన్స్ రాబోయే తరం వినియోగదారులకు కూడా అదే నమ్మకాన్ని, మానవీయతను అందించడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది.


## గేమ్స్ 24/7.టెక్‌ఎక్స్పెడైట్3.0తో టెక్ ఇన్నోవేషన్ రీత్యా

**వేగవంతమైన పురోగతికి టెక్‌ఎక్స్పెడైట్ 3.0 సహాయపడుతుంది**

గేమ్స్24/7 తమ ప్రముఖ యాక్సలరేటర్ ప్రోగ్రాం టెక్‌ఎక్స్పెడైట్ 3.0 ప్రారంభించింది, ఇది 90 రోజుల పాటు ప్రాథమిక దశలో ఉన్న స్టార్టప్‌లకు నైపుణ్యాల కోసం ఏఐ, గేమింగ్ – స్పోర్ట్స్, మరియు ఇన్‌క్లూసివ్ టెక్నాలజీ రంగాల్లో మద్దతుగా ఉంటుందని ప్రకటించింది. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఎంపికైన స్టార్టప్‌లకు సలహాలు, మార్కెట్ వాలిడేషన్, మరియు పెట్టుబడి అవకాశాలు ఈక్విటీ రహితం గా అందిస్తారు. దేశ వ్యాప్తంగా ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, అమరావతి వంటి నగరాల్లో ప్రోగ్రాం చాప్టర్‌లు నిర్వహించి, ఫైనల్‌కు వచ్చిన టాప్ మూడు స్టార్టప్‌లకు గేమ్స్ 24/7 పెట్టుబడి అందజేస్తుంది. టెక్‌ఎక్స్పెడైట్2.0 విజయవంతంగా సాగిన తరువాత, ఈ కొత్త సంచికలో కూడా దేశం మొత్తం నుంచి విస్తృతంగా స్టార్టప్‌లు పాల్గొనాలని ఆశిస్తున్నట్లు సంస్థ తెలిపింది. గత సంచికలో హైదరాబాదు నుండి బీఏబుల్ హెల్త్, హోమ్ గ్రౌండ్ వంటి స్టార్టప్‌లు ప్రగతి సాధించి, గ్లోబల్ అవార్డులు మరియు గుర్తింపు పొందారు. ఈసారి టెక్‌ఎక్స్పెడైట్ 3.0 ద్వారా కొత్త యువ ఆవిష్కర్తలకు వ్యాపార మోడళ్లను మెరుగుపరచడంలో, మెంటర్‌షిప్, మాస్టర్‌క్లాసులు మరియు టెక్నాలజీ క్రెడిట్లు అందించి, వారి ఇన్నోవేషన్లను భారీ స్థాయిలో విస్తరించేందుకు తోడ్పడతారు.

## మారుతి సుజుకి ఫ్రాంక్స్ 5 లక్షల ఉత్పత్తి మైలురాయి

**28 నెలల్లో 5 లక్షల యూనిట్ల ఉత్పత్తిని సాధించిన ఫ్రాంక్స్**




2023లో ప్రారంభమైన మారుతి సుజుకి ఫ్రాంక్స్ కాంపాక్ట్ ఎస్‌యూవీ, కేవలం 28 నెలల్లో 5 లక్షల యూనిట్ల ఉత్పత్తి మైలురాయిని సాధించింది. ఆధునిక డిజైన్, ఫ్యూచరిస్టిక్ ఫీచర్లు, మరియు మంచి మైలేజ్ కారణంగా ఈ వాహనం దేశీయంగా టాప్ 10 సేలింగ్ వాహనాలలో ఒకటిగా నిలిచింది. అంతేకాకుండా, 2024–25 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా ఎగుమతి చేసిన ప్యాసింజర్ వాహనంగా ఫ్రాంక్స్ గుర్తింపు పొందింది. ప్రతి ఐదు యూనిట్లలో ఒకటి విదేశాలకు ఎగుమతి అవుతుండటం దీని అంతర్జాతీయ ఆదరణను చూపుతుంది.

ఈ విజయాన్ని పురస్కరించుకుని మారుతి సుజుకి ఇండియా ఎండీ %ఢ% సీఈఓ హిసాషి టకెఉచి స్పందిస్తూ, "భవిష్యత్ డిజైన్‌తో కూడిన, నాణ్యమైన వాహనాలను అందించడం పట్ల మా కట్టుబాటును ఇది ప్రతిబింబిస్తుంది. దేశీయంగా మాత్రమే కాకుండా, జపాన్ వంటి అంతర్జాతీయ మార్కెట్లకూ మేక్ ఇన్ ఇండియా వాహనాలను అందించడాన్ని మేము గౌరవంగా భావిస్తున్నాం" అన్నారు. ఫ్రాంక్స్ విజయంతో మారుతి సుజుకి గ్లోబల్ మార్కెట్లో తన స్థితిని మరింత బలపరిచింది.

## మస్కతి డెయిరీ-అమెరికన్ పీకాన్ భాగస్వామ్యం

**హైదరాబాద్‌లో కొత్త సమ్మర్ డిలైట్స్‌తో మస్కతి, అమెరికన్ పీకాన్ల రుచిని పరిచయం చేస్తోంది**




మస్కతి డెయిరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్, అమెరికన్ పీకాన్ కౌన్సిల్‌తో కలిసి వేసవి స్పెషల్ డెజర్ట్స్ మరియు స్నాక్స్ లైనప్‌ను హైదరాబాద్‌లో పరిచయం చేసింది. పీకాన్ నట్లు ప్రీమియం రుచితో మరియు పోషకాలతో సమృద్ధిగా ఉండటంతో, మస్కతి యొక్క ఐస్‌క్రీమ్స్, షేక్స్, రైతాలు మరియు బిస్కెట్ స్టిక్స్‌కు కొత్త మలుపు ఇచ్చాయి. కొత్తగా విడుదలైన ఉత్పత్తుల్లో చాకొలేట్ పీకాన్ ఐస్‌క్రీమ్, బనానా పీకాన్ షేక్, బటర్ పీకాన్ ఐస్‌క్రీమ్, మరియు కారమెల్ రోస్టెడ్ పీకాన్ నట్స్ ఉన్నాయి.

ఈ భాగస్వామ్యంపై మస్కతి డెయిరీకి చెందిన ఖాలిద్ మస్కతి మరియు అమెరికన్ పీకాన్ కౌన్సిల్‌కు చెందిన సుమిత్ సరన్ మాట్లాడారు. వారు పీకాన్ల పోషక గుణాలు, రుచి మరియు భారతీయ ఆహార విధానాల్లో వాటి అనుకూలతను ప్రశంసించారు. ఆరోగ్యాన్ని, రుచిని మెచ్చుకునే భారతీయ వినియోగదారుల మధ్య పీకాన్లపై అవగాహన పెంచే దిశగా ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తోంది.

## ఆక్సిస్ నిఫ్టీ500 క్వాలిటీ 50 ఫండ్ ప్రారంభం

**నెలకొల్పు పెట్టుబడులకు సులభమైన, నమ్మదగిన గుణాత్మక అవకాశాలు.**

ఆక్సిస్ మ్యూచువల్ ఫండ్ ఒక కొత్త ఫండ్‌ను, నిఫ్టీ500 క్వాలిటీ 50 ట్రాకింగ్ చేసే యాక్సిస్ నిఫ్టీ500 క్వాలిటీ 50 ఇండెక్స్ ఫండ్, ప్రారంభించింది. ఇది భారతదేశంలోని అత్యుత్తమ 50 కంపెనీల్లో పెట్టుబడులను సులభంగా, తక్కువ ఖర్చుతో, పారదర్శకంగా పెట్టుకోవడానికి ఒక సరళమైన మార్గం అందిస్తుంది. ఈ ఫండ్‌ను శ్రీ కార్తిక్ కుమార్ మరియు శ్రీ హితేష్ దాస్ నిర్వహిస్తారు.

ఈ ఫండ్‌లో ఉన్న కంపెనీలు అధిక రిటర్న్ ఆన్ ఈక్విటీ, తక్కువ అప్పు, స్థిరమైన ఆదాయ వృద్ధి వంటి ప్రమాణాలపై ఎంపిక చేయబడ్డాయి. దీని ద్వారా పెట్టుబడిదారులు స్థిరత్వం కలిగిన, అనేక రంగాల నుండి విస్తృత మిశ్రమాన్ని పొందగలుగుతారు. ఈ ఫండ్‌కు కనీస పెట్టుబడి ₹100 మాత్రమే ఉండటం, దీన్ని ప్రతి వర్గ పెట్టుబడిదారులకు సులభంగా అందుబాటులోకి తీసుకువస్తుంది. ఎన్ఎఫ్ఓ ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 4 వరకు అందుబాటులో ఉంటుంది.

## సంజీవని 2025: ఆర్భుజ క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ

**సంజీవని 2025 దేశవ్యాప్తంగా ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్‌కు పునాది వేస్తోంది.**




ఫెడరల్ బ్యాంక్ హోర్మిస్ మెమోరియల్ ఫౌండేషన్, న్యూస్18 నెట్‌వర్క్ మరియు టాటా ట్రస్ట్‌ల భాగస్వామ్యంతో జరిగిన సంజీవని 2025 జాతీయ సదస్సు, భారతదేశంలో పెరుగుతున్న క్యాన్సర్ బాధను ఎదుర్కొనేందుకు ముఖ్యమైన నాయకులను ఏకమై చేసింది. ప్రస్తుతం భారతదేశంలో క్యాన్సర్ కేసులు 2025 చివరిలో 1.57 మిలియన్లకు చేరనున్నట్లు అంచనా వేయబడుతోంది, వీటి 70% పైగా రోగులు ముందస్తుగా గుర్తించబడకుండా వాయిదా పడిపోతున్నా, ఈ సదస్సు అవగాహన నుండి చర్యకు మార్పు తీసుకువచ్చే లక్ష్యంతో జరిగింది. ప్రముఖ నటి విద్యా బాలన్ క్యాన్సర్ ముందస్తు గుర్తింపు పై మిలియన్ల మందిని ప్రేరేపిస్తూ, "మనం స్వయంపట్ల తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి" అని ప్రసంగించారు.

సంజీవని 2025 ప్రచారము 700 రోజుల పాటు 60 కోట్ల మందికి పైగా ప్రజలను చేరుకుంది, స్క్రీనింగ్ క్యాంపులు, పాఠశాల వర్క్‌షాపులు, కార్పొరేట్ ఆరోగ్య కార్యక్రమాలు వంటి అనేక ప్రాథమిక స్థాయి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు సహకారం తో, ముఖ్యంగా మహారాష్ట్రలో రూరల్ ప్రాంతాల్లో 2.5 కోట్ల మంది మహిళలకు బెరెస్ట్, మౌఖిక, సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించబడింది. ఈ కార్యక్రమం మరింత విస్తృతం చేసుకొని, స్కూల్‌గర్ల్స్, దినమజురుల, స్త్రీలలో ముందస్తు స్క్రీనింగ్ సాధారణం చేసే దిశగా పనిచేస్తోంది. సంజీవని ద్వారా క్యాన్సర్ నష్టం తగ్గించి, జీవితం కాపాడే భరోసా కల్పించడం లక్ష్యం.

## హోండా ఇండియాలో రీటైల్ ఫైనాన్సింగ్ సేవలు ప్రారంభం

హోండా మోటార్ కంపెనీ భారతదేశంలో హోండా ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కొత్త సంస్థను స్థాపించి, మోటార్సైకిళ్లు, కార్లు కొనుగోలు చేసే వినియోగదారులకు రీటైల్ సేల్స్ ఫైనాన్సింగ్ సేవలు అందించనుంది. భారతీయ మార్కెట్‌లో గతంలో ప్రధానంగా స్థానిక ఆర్థిక సంస్థలు ఈ సేవలు అందించగా, హోండా స్వంతంగా ఆ సేవలను అందిస్తూ వ్యాపారాన్ని మరింత పెంపొందించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంస్థ ఎన్‌బీఎఫ్‌సీ లైసెన్స్ పొందిన తర్వాత ఫైనాన్షియల్ సేవలు ప్రారంభించి, వినియోగదారులకు తగిన రుణాలు మరియు లీజింగ్ అవకాశాలు అందిస్తుంది. హోండా సాఫ్ట్‌వేర్ నిర్వచించిన వాహనాల ద్వారా భవిష్యత్తులో వినియోగదారులకు మరింత మెరుగైన ఆర్థిక సేవలను అందించడానికి దృష్టి సారిస్తోంది. హోండా ఫైనాన్స్ ఇండియా ద్వారా వినియోగదారులకు సులభమైన, వినియోగదారుల అవసరాలకు తగ్గట్టు ఆర్థిక పరిష్కారాలు అందించడం లక్ష్యం.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..!



ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివాసంలో 'జన్ సున్వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

**అసలేం జరిగిందంటే..! :** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. ఢిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్ర కావచ్చని అనుమానం వ్యక్తంచేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదన్నారు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు.

ఈ దాడిని ఖండించిన ఢిల్లీ కాంగ్రెస్.. దురదృష్టకరమైన ఘటన అని పేర్కొంది. ముఖ్యమంత్రికే రక్షణ లేకుంటే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ ఆందోళన వ్యక్తంచేశారు.

# భారత్‌పై అమెరికా ద్వంద్వ వైఖరి

- నిజమైన శత్రువును కాకుండా ఎప్పుడూ భారత్ నే టార్గెట్ చేస్తోంది
- దాదాపు 35 ఏళ్ల క్రితం నుంచి ఇదే పరిస్థితి
- 1989లోనే ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు
- అన్ని రంగాలలో భారత్ అభివృద్ధికి అడ్డు పుల్లలు
- 'రష్యా, చైనాల నుంచి భారత్ ను దూరం చేయడానికి ఎడతెగని ప్రయత్నాలు

న్యూఢిల్లీ : "అగ్రరాజ్యం అమెరికా భారత్ పట్ల ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. మనం పోటీపడుతున్న ప్రతి రంగంలోనూ అది అడ్డంకులు సృష్టిస్తోంది" అని భారత వాణిజ్య శాఖామంత్రి పేర్కొన్నారు. వాస్తవానికి ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటిది. 1989లో ఇండియాపై యూఎస్ 'సూపర్ 301' చర్యలు చేపట్టింది. దీనిని విమర్శిస్తూ రాజీవ్ గాంధీ సర్కార్లోని వాణిజ్య మంత్రి దినేశ్ సింగ్ చేసిన ఆరోపణలే అవి.

**భారత్ అంటే ఎందుకు అంత అక్కసు? :** సహజ సిద్ధంగా పెట్టుబడిదారీ దేశమైన అమెరికా, ఎప్పుడూ స్వలాభమే తప్ప, పక్కవాళ్ల గురించి పట్టించుకోదు. అందుకే తమకు పోటీగా వచ్చే దేశాలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఒకవేళ వాటిని ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడితే, అప్పుడు భారత్ను లక్ష్యంగా చేసుకుంటుంది. వినడానికి ఇది విడ్డూరంగా ఉన్నా, చరిత్రను పరిశీలిస్తే అదే వాస్తవమని తెలుస్తుంది.

**జపాన్ పై గురి పెడితే, భారత్ కు దెబ్బపడింది! :** ప్రస్తుత చైనా లాగే, 1980ల్లో అమెరికా ఆర్థిక వ్యవస్థకు జపాన్ గట్టిపోటీ నిచ్చింది. దీనితో జపాన్ను లక్ష్యంగా చేసుకుని అమెరికా చేపట్టిన చర్యలు భారత్ను ఇబ్బందిపెట్టాయి. సింపుల్గా చెప్పాలంటే భారత్ బాధిత దేశమయ్యింది. అది చరిత్ర. కానీ దాదాపు 35 ఏళ్ల తరువాత ఇది మళ్లీ రిపీట్ అయ్యింది. అమెరికాకు భారత్ లక్ష్యంగా మారింది. ఎలా అంటే?

**ఇప్పుడు చైనా టార్గెట్- కానీ భారత్ పై ప్రభావం :** 2025లో చైనాను లక్ష్యంగా చేసుకొని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధం మొదలుపెట్టారు. యూఎస్ నుంచి తయారీ రంగాన్ని (మాన్యుఫాక్చురింగ్ సెక్టార్) చైనా లాగేసుకుంటోందని, అలాగే ద్వైపాక్షిక వాణిజ్యంలో చైనాయే లాభపడుతోందని ట్రంప్ ఆరోపించారు. అందుకే ఈ టారిఫ్ వార్ అని ఆయన బహిరంగంగా ప్రకటించారు కూడా. కానీ క్రమంగా పరిస్థితులు అన్నీ తారుమారు అయ్యాయి. భారీగా వాణిజ్య మిగులు ఉన్న చైనాకు మినహాయింపులు ఇచ్చిన ట్రంప్ సర్కార్, ఇప్పుడు భారత్ను లక్ష్యంగా చేసుకుంది. చైనాపై విధించిన ప్రతీకార సుంకాల అమలుకు నవంబర్ 10 వరకు గడువు పొడగించిన యూఎస్, భారత్కు మాత్రం ఏమాత్రం మినహాయింపులు ఇవ్వలేదు. పైగా వాణిజ్య చర్చలను కూడా నిలిపివేసింది. అంటే అగ్రరాజ్యం అమెరికా చైనాపై గురిపెడితే, అది వచ్చి భారత్కు తగిలింది. వాస్తవానికి రష్యా నుంచి భారత్, చైనా రెండూ చమురు కొనుగోలు చేస్తున్నాయి. కానీ అగ్రరాజ్యం కేవలం భారత్నే లక్ష్యంగా చేసుకుంది. చైనాకు 90 రోజుల పాటు అదనపు సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయంగా చమురు రేట్లు పెరిగే అవకాశం ఉందంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో దీనిని సమర్థించే ప్రయత్నం చేశారు. ఇది భారత్ పట్ల యూఎస్ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని తేటతెల్లం చేస్తుంది.

**అమెరికన్ల శ్రమ వృథా! :** భారత్పై అమెరికా తీసుకుంటున్న చర్యలను ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ తీవ్రంగా తప్పుపట్టారు. చైనా విషయంలో ఉదారంగా ఉండి, భారత్పై కఠిన వైఖరి అనుసరిస్తున్న ట్రంప్ను విమర్శించారు. ట్రంప్ చర్యల వల్ల 'రష్యా, చైనాల నుంచి భారత్ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది' అని ఆయన వ్యాఖ్యానించారు.

**సూపర్ 301 అంటే ఏమిటి? :** 1980ల్లో జపాన్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అప్పట్లో అమెరికా, జపాన్లు టెక్నాలజీ విషయంలో పరస్పర సహకారంతో ముందుకు వెళ్లేవి. కానీ వాణిజ్యం విషయంలో మాత్రం రెండు దేశాల మధ్య గట్టి పోటీ ఎదురైంది. వాస్తవానికి ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యంలో జపాన్కు మిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. దీనిపై ఆనాటి అమెరికా పత్రికలు తీవ్ర విమర్శలు చేసేవి. అంటే జపాన్ ఆర్థిక వృద్ధి అమెరికాకు కంటగింపుగా ఉండేది.

**జపాన్ పై ఒత్తిడి :** ఈ నేపథ్యంలో 1981లో రొనాల్డ్ రీగన్ అమెరికా అధ్యక్షుడు అయ్యారు. ఆయన పదవిలోకి రాగానే వాణిజ్య లోటు తగ్గించడానికి జపాన్పై ఒత్తిడి తీసుకువచ్చాడు. అమెరికా కోసం జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని కోరాడు. అయితే 1988లో జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ జపాన్ విషయంలో కఠిన చర్యలకు దిగాడు. తన ప్రభుత్వ హయాంలో ఓమ్ని బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటివ్నెస్ యాక్ట్, 1974, అలాగే అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301లకు సవరణలు చేయించాడు. దీని ద్వారా అసమంజస వాణిజ్య విధానాలు అనుసరిస్తున్న దేశాలను గుర్తించి, వాటిపై ఆంక్షలు విధించాడు. దీనితో 'సెక్షన్ 301'ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. అప్పట్లో పారిశ్రామికవేత్తగా ఉన్న డొనాల్డ్ ట్రంప్, జపాన్, అమెరికన్ల రక్తం పీల్చేస్తోందంటూ విమర్శలు గుప్పించారు. వాస్తవానికి సూపర్ 301ను దీనిని జపాన్ను లక్ష్యంగా చేసుకొని తీసుకువచ్చారు. కానీ చివరికి ఇది భారత్ను ఇబ్బందులకు గురిచేసింది.



**జపాన్ను విడిచిపెట్టి - భారత్ను లక్ష్యంగా చేసుకున్నారు! :** 1989 మే నెలలో అమెరికా సూపర్ 301 దేశాల జాబితాను విడుదల చేసింది. అందులోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్ సహా భారత్ కూడా ఉంది. ఆనాడు అమెరికాతో చేసే వాణిజ్యంలో భారత్కు కేవలం 690 మిలియన్ డాలర్ల మిగులు మాత్రమే ఉండేది. జపాన్కు మాత్రం బిలియన్ల డాలర్ల మేర వాణిజ్య మిగులు లభించేది. ఈ పరిస్థితుల్లో రాజీవ్ గాంధీ సర్కార్ అధికారం కోల్పోయి, వీపీ సింగ్ భారత ప్రధాని అయ్యారు. ఆయన కూడా రాజీవ్ గాంధీలానే అమెరికా ఒత్తిడికి ఏమాత్రం తలొగ్గలేదు. దీనితో భారత్కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, అమెరికా ఎగుమతులు నిలిపివేసింది. దీనితో ఇరుదేశాల మధ్య వాణిజ్య యుద్ధం ప్రారంభమైంది. అప్పట్లో భారత్ బీమా రంగంలోకి తమ కంపెనీలకు అనుమతి ఇవ్వాలని అమెరికా డిమాండ్ చేసింది. అంతేకాదు సినీరంగం, హోమ్ వీడియోస్ మార్కెట్లో అవకాశాలు కల్పించాలని, యూఎస్ కంపెనీలకు ఇండియన్ సంస్థల్లో 50 శాతం వాటా కొనుగోలు చేయడానికి అవకాశం కల్పించాలని అమెరికా డిమాండ్ చేసింది. కానీ భారత్ వీటికి ఒప్పుకోకుండా, చాలా సహనం వహించింది. చివరికి జపాన్ను వదిలిపెట్టిన అమెరికా నేరుగా భారత్ను లక్ష్యంగా చేసుకుంది. ఎలా అంటే? అప్పట్లో ఏ దేశంపైనైనా చర్యలు తీసుకోవాలంటే, యూఎస్టీఆర్ దర్యాప్తు చేపట్టి, సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంతమేర నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల భారత్పై విధించిన ఆంక్షలు తొలగించడంలో బాగా జాప్యం జరిగింది. 1990 ఏప్రిల్లో జరిగిన చర్చల వల్ల సూపర్ 301 దేశాల జాబితా నుంచి జపాన్, బ్రెజిల్లను అమెరికా తప్పించింది. కానీ భారత్పై కొంతకాలం పాటు ఆ ఆంక్షలు కొనసాగాయి. అయితే చివరికి భారత్పై అమెరికా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**భారత్ ఆర్థిక పురోగతి :** ఆ తరువాత కాలంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో భారత ఆర్థిక వ్యవస్థలో కీలక సంస్కరణలు చేపట్టింది. దీనితో మనదేశం ఆర్థికంగా గొప్ప పురోగతి సాధించింది. మొత్తానికి ఈ చరిత్ర అంతా గమనిస్తే, అమెరికా తమకు పోటీ ఇచ్చే దేశాలపై చర్యలకు ఉపక్రమించి, తరువాత వాటితో ఏమాత్రం సంబంధం లేని భారత్ లాంటి దేశాలను లక్ష్యంగా చేసుకుంది. దీనికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణ.

## ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే అభ్యర్థి

### సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

### విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధీమా



న్యూఢిల్లీ: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్షా, రాజ్నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్కు చీఫ్ ప్రపోజర్గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష 'ఇండియా' కూటమి ఇప్పటికే తమ అభ్యర్థిని ప్రకటించింది. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష కూటమి ఎంపిక చేసింది.

# ఆరోపణల ఆధారంగానే పదవులు ఊడుతాయా?

- పీఎం, సీఎం తొలగింపు బిల్లులపై ఎంపీల నిరసన..
- ఆరోపణలు, అరెస్టుల ఆధారంగానే పదవీ గండం
- కొత్త బిల్లులు "పూర్తిగా విధ్వంసకరమైనవని ఆగ్రహం
- సంయుక్త పార్లమెంటరీ కమిటీకి బిల్లులు

న్యూఢిల్లీః కోర్టులో దోషిగా నిరూపణ కాకముందే పదవి నుంచి తొలగించేందుకు కొత్త చట్టాలను తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ కొత్త బిల్లులు "పూర్తిగా విధ్వంసకరమైనవి" అంటూ విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యమంత్రులు, మంత్రులు, చివరికి ప్రధానమంత్రిని కూడా కేవలం ఆరోపణల ఆధారంగా, కోర్టులో దోషిగా నిరూపణ కాకముందే పదవి నుంచి తొలగించేందుకు కొత్త చట్టాలను తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ కొత్త బిల్లులు "పూర్తిగా విధ్వంసకరమైనవి" అంటూ విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బుధవారం లోక్సభలో ఈ బిల్లులపై తీవ్ర గందరగోళం చెలరేగింది. ప్రతిపక్ష ఎంపీలు బిల్లుల కాపీలను చించి, సభలో నిరసన వ్యక్తం చేశారు. "ఓట్ల దొంగతనం" ఆరోపణల తో ప్రతిపక్షాలు పోరాడుతున్న సమయంలో ఇలాంటి బిల్లులు రావడంపై ఎన్డీఏ యేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా మండిపడుతున్నారు. ఈ మూడు బిల్లులను అవినీతి నిరోధక చర్యలుగా ప్రభుత్వం పేర్కొంటుండగా, వాటిపై ప్రతిపక్షాల నుంచి నిరసన రావడంతో వాటిని ఇప్పుడు సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు.

**'దోషిగా నిరూపించ బడేవరకు నిర్దోషి' అనే న్యాయ సూత్రానికి విరుద్ధం :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంబంధిత మూడు బిల్లులను ప్రవేశపెట్టేందుకు సభలోకి రాగానే, కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ లేచి నిలబడ్డారు. "భారత రాజ్యాంగం చట్టబద్ధ పాలనను చెబుతోంది. దాని ప్రకారం, ఒక వ్యక్తి దోషిగా నిరూపితం అయ్యే వరకు నిర్దోషిగా పరిగణించాలి. ఈ బిల్లులు ఆ సూత్రాన్నే మార్చడానికి ప్రయత్నిస్తున్నాయి" అని ఆయన ఆరోపించారు. ఈ బిల్లు "పూర్తిగా విధ్వంసకరమైనది" అని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా ప్రధానమంత్రికి వర్తించే రాజ్యాంగ సవరణ బిల్లును ప్రస్తావిస్తూ"ఇది ఒక కార్యనిర్వాహక సంస్థ అధికారిని ప్రధానమంత్రికి బాస్గా మారుస్తుంది" అని దుయ్యబట్టారు. ఈ బిల్లులు ఆర్టికల్ 21లోని ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తాయని కూడా ఆయన వాదించారు. ఈ వివాదాస్పద బిల్లుల ప్రకారం ఒక ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధాని అయినా, ఒక తీవ్రమైన నేరంపై అరెస్ట్ అయ్యి లేదా నిర్బంధంలో ఉండి 30 రోజులు పూర్తయితే వారి పదవిని కోల్పోతారు. అయితే, ఆ నేరానికి కనీసం ఐదేళ్ల జైలు శిక్ష ఉండాలి. ఇదే 'విచారణా సంస్థలను న్యాయమూర్తులుగా, అమలు చేసే వారిగా' మారుస్తుంది.

ఏఐఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ బిల్లులను వ్యతిరేకించారు. "ఈ బిల్లులు అధికారాల విభజన సూత్రాన్ని ఉల్లంఘిస్తున్నాయి. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్న సమయంలో, ఈ బిల్లులు ఆ సంస్థలకు న్యాయమూర్తిగా వ్యవహరించడానికి, శిక్షలను అమలు చేయడానికి అపరిమితమైన అధికారాలను ఇస్తాయి" అని ఒవైసీ వాదించారు.

**ఏ బిల్లులు చట్టాలు కావచ్చు? :** ప్రధానమంత్రి, రాష్ట్రాలు, ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతం కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్సభ, రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. అయితే, అధికార కూటమికి అంత



మెజారిటీ లేనందున ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం లేదు. కానీ, జమ్మూ-కశ్మీర్, ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన రెండు బిల్లులకు సాధారణ మెజారిటీ చాలు. ఈ రెండింటిని ప్రభుత్వం సులభంగానే ఆమోదింపజేయగలదు.

ఈ వ్యూహంపై ప్రతిపక్షాలు, విశ్లేషకులు మాట్లాడుతూ, "ఇలాంటి చట్టాలను తీసుకురావడం వల్ల కేంద్రానికి జమ్మూ-కశ్మీర్ వంటి ప్రాంతాల్లో ఎన్నికైన నాయకులను దోషిగా నిరూపించకముందే తొలగించే అధికారం వస్తుంది" అని పేర్కొంటున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ బిల్లులను "ఒకే వ్యక్తి-ఒకే పార్టీ-ఒకే ప్రభుత్వం" వ్యవస్థను పటిష్టం చేయడానికి చేస్తున్న ప్రయత్నంగా అభివర్ణించారు. "ఇది సూపర్ ఎమర్జెన్సీ కంటే కూడా ఎక్కువ. ఇది భారతదేశ ప్రజాస్వామ్యానికి మరణ శాసనం" అంటూ మమతా బెనర్జీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వం మాత్రం, తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు "రాజ్యాంగ నైతికతకు, మంచి పాలనకు అడ్డు తగలవచ్చు" అని వాదిస్తోంది.

## జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

### లోక్‌సభలో 3 కీలక బిల్లులు, జేపీసీకి పంపిన కేంద్రం

### వ్యతిరేకించిన విపక్ష ఇండియా కూటమి నేతలు

### నిరసనలు ఆపకపోవడంతో సభ పలుమార్లు వాయిదా



న్యూఢిల్లీః కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వీటిపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. మరీ ముఖ్యంగా సీఎంలు గానీ, పీఎం గానీ ఏదైనా కేసులో అరెస్ట్ అయి 30 రోజుల కంటే ఎక్కువ రోజులు జైలులో ఉంటే.. వారిని పదవి నుంచి తొలగించేలా తీసుకువచ్చిన బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర వ్యతిరేక గళం వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే లోక్‌సభలో ఉదయం నుంచి తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపక్షాల ఆందోళనలు, విమర్శలు, గందరగోళం మధ్యే.. 3 బిల్లులను కేంద్రమంత్రి అమిత్ షా.. లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత ఈ 3 బిల్లులను.. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ఈ 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకువచ్చారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లు 2025 , జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు 2025 , కేంద్ర పాలిత ప్రాంతాల (సవరణ) బిల్లు 2025 వంటి 3 కీలక బిల్లులను బుధవారం.. కేంద్రమంత్రి అమిత్ షా.. లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే ఇందులో రాజకీయ నేతలకు సంబంధించిన నేరాలపై కీలక బిల్లులను ప్రవేశ పెట్టారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్రమంత్రులు ఎవరైనా తీవ్రమైన నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ.. 30 రోజుల కంటే ఎక్కువ జైల్లో ఉంటే వారి పదవి ఆటోమేటిక్‌గా రద్దు అయ్యేలా సరికొత్త బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది.

# భారత్-చైనాల మధ్య త్వరలో సరిహద్దు నిర్ధారణ



- త్వరలో ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు మీడియా కథనాలు
- చైనా ప్రత్యేక ప్రతినిధి వాంగ్యీ, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ నడుమ చర్చలు
- సరిహద్దుల్లోని మూడు సెక్టార్లలో స్వల్ప వివాద ప్రాంతాలలో దోభాల్-వాంగ్యీ
- చర్చల్లో పలు ప్రతిపాదనలకు ఇరువర్గాలు అంగీకారం

న్యూఢిల్లీ : వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయాల్లో భాగంగా.. భారత్-చైనాల మధ్య సరిహద్దు నిర్ధరణ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇరుదేశాల మధ్య తక్కువ వివాదాలు ఉన్న ప్రదేశాల్లో కచ్చితమైన శాశ్వత సరిహద్దును గుర్తించే ప్రక్రియను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. చైనా ప్రత్యేక ప్రతినిధి వాంగ్యీ, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ల మధ్య జరిగిన చర్చల్లో ఈ ప్రతిపాదనకు ఇరువర్గాలు అంగీకారం తెలిపినట్లు సమాచారం. అయితే.. ఈ భేటీ ఫలితాలపై ఇరు వర్గాలు గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లోని మూడు సెక్టార్లలో దోభాల్-వాంగ్యీ కలిసి స్వల్ప వివాదాలు ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు తెలుస్తోంది.

**గుర్తించేది ఇలా..** చర్చల్లో భాగంగా మొదటి మెట్టుగా భారత్- చైనాల మధ్య సరిహద్దుఅంశాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటుచేయనున్నారు. దీనికి విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి అధ్యక్షత వహించనున్నారు. ఇక రెండో మెట్టుగా.. ఇరువైపుల నుంచి స్వల్ప అభ్యంతరాలు ఉన్న భూభాగాలను గుర్తించనున్నారు. మూడో దశలో భాగంగా ఈ ప్రదేశాలను స్పష్టంగా పునర్విభజించనున్నారు. ఇక చివరి దశలో భాగంగా గుర్తులు, అంతర్జాతీయ సరిహద్దులను సూచించే పిల్లర్లను పాతనున్నారు. ఇరుపక్షాలు సైనిక దళాలను వెనక్కి తీసుకొన్న తర్వాత అవసరమైన చర్యల దిశగా వాంగ్యీ-అజిత్ దోభాల్ ఇప్పటికే అడుగులు వేశారు. వివాదాస్పద ప్రదేశాల్లో బఫర్ జోన్ల ఏర్పాటు అంశం ఇంకా పరిష్కారం కావాల్సిఉంది. ఇక ఇరుపక్షాలు సరిహద్దుల్లో శాంతిని కొనసాగించడానికి అంగీకరించాయి. ఏప్రిల్ 2020 ఘర్షణ తర్వాత పరిస్థితుల నుంచి భారత్-చైనా వేగంగా సంబంధాలను సాధారణ స్థితికి తీసుకొస్తున్నాయి. 23 అక్టోబర్ 2024న జిన్పింగ్-మోదీ స్వల్ప భేటీ తర్వాత పరిస్థితులు వేగంగా మారాయి. వీరిద్దరూ మరోసారి ఎస్సీవో సదస్సులో సమావేశం కావడానికి రంగం సిద్ధమవుతోంది. రెండు రోజుల భారత పర్యటనకు వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ.. మంగళవారం ప్రధానితో భేటీ అయ్యారు. సరిహద్దులో శాంతిని ఉమ్మడిగా కాపాడుకోవడం, వాణిజ్యానికి సరిహద్దుల్ని మళ్లీ తెరవడం, వివిధ రకాల వీసాలకు వెసులుబాటు కల్పించడం, పెట్టుబడుల వెల్లువను ప్రోత్సహించడం, నేరుగా విమాన సర్వీసులను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించడం, నదీ జలాల పంపకంలో సహకరించుకోవడంపై ఉభయపక్షాలు సుముఖత వ్యక్తంచేశాయి. భారత్పై వాణిజ్య సుంకాలను అమెరికా ఎడాపెడా పెంచేస్తున్న తరుణంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్-చైనా సంబంధాలు స్థిరంగా పురోగతి సాధిస్తున్నాయని ఈ సమావేశానంతరం మోదీ వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సదస్సు (ఎస్సీవో)లో చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ను కలిసేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. సరిహద్దులో శాంతి నెలకొనడం కీలకమని వాంగ్ యీతో భేటీలో మోదీ స్పష్టం చేసినట్లు పీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. ఇక ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చల్లో భాగంగా వాంగ్ యీ.. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్తో అంతకుముందు సమావేశమయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కుట్రలు

### అస్థిర పరచేలా కేంద్రం కొత్త పన్నాగాలు

### తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపణలు



న్యూఢిల్లీ : ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త బిల్లు తీసుకొస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు పెట్టారు. "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ-షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు. నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది. కోర్టు తీర్పు వచ్చాకే ఓ వ్యక్తి నేరగాడిగా నిర్ధరణ అవుతుంది. అప్పటివరకు వారు నిందితులు మాత్రమే. కేవలం ఆరోపణల ఆధారంగానే మీరు ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించలేరు. కేంద్ర ఏజెన్సీలతో మోదీ-షా అరెస్టు చేయించినా వారు నేరస్థులు కాబోరు" అని పేర్కొన్నారు.

అదే పార్టీకి చెందిన లోక్సభ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్లో స్పందిస్తూ ఈ బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను బైపాస్ చేసుకొని వెళుతోందన్నారు. "ప్రతిపక్షాల అనుమానాలు వాస్తవం అవుతున్నాయి. కేవలం 240 మంది ఎంపీలతోనే భాజపా రాజ్యాంగాన్ని మార్చేస్తోంది. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళుతోంది. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐతో కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకోవచ్చు. వారిపై నేరం రుజువు కాకపోయినా.. పదవుల నుంచి తప్పించవచ్చు" అని మంగళవారం అర్ధరాత్రి చేసిన పోస్టులో పేర్కొన్నారు.


పార్టీ రాజ్యసభ నేత డెరెక్ ఒబ్రియాన్ కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. పార్లమెంట్ వ్యవస్థను అపహాస్యం చేసేలా మోదీ సర్కారు ప్రయత్నాలు చేస్తోందన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును బుధవారం లోక్సభలో ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుందని వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# భారత్‌పై అమెరికా తీరు అన్యాయం

- ప్రస్తుతం సవాళ్లతో కూడిన పరిస్థితి ఎదుర్కొంటున్న భారత్
- భవిష్యత్తులోను భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం
- అగ్రరాజ్యం అడుగడుగునా అడ్డుకట్టలేసేందుకు ప్రయత్నం
- రష్య దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ ఆగ్రహం

మాస్కో : తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్ పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు. భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం భవిష్యత్తులోను కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీ సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. భారత్ తో సంబంధాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థలను ఆయుధంలా వాడుతోందని విమర్శించారు. వాస్తవానికి మిత్రులు ఎప్పుడూ ఆంక్షలు విధించరని వాషింగ్టన్ను దెప్పిపొడిచారు. రష్యా భవిష్యత్తులోను భారత్ అలాంటి చర్యలు తీసుకోదన్నారు. భారత్ కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చమురు సరఫరా చేసేందుకు మాస్కో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందన్నారు. ప్రస్తుతం సగటున 5 శాతం డిస్కౌంట్తో భారత్ అవసరాల్లో 40శాతం సరఫరా చేస్తున్నామన్నారు. అమెరికా మార్కెట్లకు ఎగుమతి చేసేందుకు భారత్ ఇబ్బంది పడుతుంటే.. రష్యా మార్కెట్లు స్వాగతం పలుకుతాయని చెప్పారు.

భారత్ ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో అండగా ఉండటానికి తమ దేశం కట్టుబడి ఉందని రోమన్ వెల్లడించారు. చిన్న, మాడ్యులర్ అణు రియాక్టర్లపై చర్చలు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. భారత్లో ఉత్పత్తులు చేయడానికి న్యూఢిల్లీకి సరైన భాగస్వామి రష్యానే అని పేర్కొన్నారు. గతంలో బ్రహ్మోస్ క్షిపణుల తయారీని గుర్తుచేశారు. శక్తిమంతమైన జెట్ ఇంజిన్ల తయారీపైనా పనిచేస్తున్నట్లు చెప్పారు. భారత్ తమకు చాలా ముఖ్యమైన దేశమని.. అందుకే అధ్యక్షుడు పుతిన్ స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు ప్రధాని మోదీతో మాట్లాడారన్నారు. సమస్యల పరిష్కారంపై బీజింగ్-న్యూఢిల్లీ కలిసి పని చేయడాన్ని స్వాగతించారు. చైనా మంత్రి



వాంగ్యీ పర్యటన విజయవంతమైందన్నారు.


ఇక రష్యాను శిక్షించేందుకు ఆంక్షలు విధించినవారే ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తున్నారని రోమన్ చెప్పారు. ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో కుదుపులు నెలకొన్న నేపథ్యంలో వాటిని స్థిరీకరించే శక్తిగా బ్రిక్స్ (%దీ=×జూ%) ఉంటుందని రోమన్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై సుంకాలను రెట్టింపు చేసి 50శాతానికి చేర్చిన నేపథ్యంలో రష్యా నుంచి స్పందన వెలువడటం గమనార్హం. మరికొన్ని రోజుల్లో అవి పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్నాయి.

**చమురు కొనుగోళ్ల పునరుద్ధరణ..** రష్యా ఉత్పత్తి చేసే ఉరల్స్ చమురు కొనుగోళ్లను భారత్ రిఫైనరీలు పునరుద్ధరించాయి. ఐవోసీ, బీపీసీఎల్ తాజాగా సెప్టెంబర్, అక్టోబర్ నెలలో డెలివరీలకు ఆర్డర్లు పెట్టాయి. తాజాగా మాస్కో డిస్కౌంట్లను పెంచడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. న్యూఢిల్లీ నుంచి కొనుగోళ్లు పెరగడంతో.. చైనాకు సరఫరాలు తగ్గనున్నాయి. జులైలో డిస్కౌంట్లు తగ్గడంతో.. భారత సంస్థలు కొనుగోళ్లు నిలిపాయి. కానీ ఆ తర్వాత పరిణామాల్లో రాయితీ 3 డాలర్లకు పెరిగింది. తాజాగా ఆర్డర్లు పెట్టినట్లు తెలుస్తోంది

## గాజాపై ఇజ్రాయెల్ మరో దశ సమరం.. రంగంలోకి 50వేల రిజర్విస్టులు!

గాజా: గాజా నగరంపై పూర్తిస్థాయిలో పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం మరో దశ సమరానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికకు అత్యున్నత స్థాయి సైనికాధికారులు ఆమోదం తెలిపినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం రానున్న రోజుల్లో దాదాపు 50వేల మంది రిజర్వు బలగాలను రంగంలోకి దించనున్నట్లు పేర్కొన్నాయి. గాజా నగరంలోని పలు ప్రాంతాల్లో హమాస్ ఇంకా చురుకుగా ఉన్నట్లు ఇజ్రాయెల్ సైన్యం భావిస్తోంది. తమ సైన్యం కార్యకలాపాలు లేని అటువంటి ప్రాంతాలపై దృష్టిపెట్టామని.. త్వరలోనే అక్కడ సైన్యాన్ని మోహరించే ప్రయత్నాలు చేస్తున్నామని ఓ అధికారి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళిక ఆమోదం తుది దశలో ఉందన్నారు. అయితే, ఈ ఆపరేషన్ ఎప్పుడు మొదలవుతుందనే విషయంపై స్పష్టత లేదు. రానున్న నెలల్లో 50వేల మంది రిజర్విస్టులను రంగంలోకి దించనున్నట్లు ఆ అధికారి వెల్లడించారు. దీంతో క్రియాశీల రిజర్విస్టుల సంఖ్య 1.2 లక్షలకు చేరుకుంటుందన్నారు. మరోవైపు గాజాను స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదనకు సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఐడీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయని, యుద్ధభూమికి వెలుపల ఉన్న ప్రజలకు మానవతా సాయం అందించనున్నట్లు పేర్కొంది. ఈ చర్య హమాస్ దగ్గర బందీలుగా ఉన్నవారిని వెనక్కి తీసుకొచ్చే ప్రణాళికలలో భాగమని వివరించింది. అయితే, ప్రధాని నెతన్యాహు మాత్రం గాజాను స్వాధీనం చేసుకోవడం తమ ప్రణాళిక కాదన్నారు. హమాస్ను నాశనం చేసి బందీలను వెనక్కి తీసుకున్న తర్వాత, ఆ ప్రాంతాన్ని తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించడమే తమ లక్ష్యమన్నారు.

## రాజీవ్ ప్రతాప్ రూడీతో చేతులు కలిపిన రాహుల్



న్యూఢిల్లీ: కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ బుధవారంనాడు అభినందించారు. ఆయనతో కరచాలనం చేరారు.

పార్లమెంటు వద్ద మీడియాతో రాహుల్ మాట్లాడుతుండగా అటువైపు ప్రతాప్ రూడీ వచ్చారు. రాహుల్ వెళ్లి ఆయనను గ్రీట్ చేశారు. అనంతరం 'మా మధ్య (కాంగ్రెస్, బీజేపీ) ఇదొక అన్కామన్ హ్యాండ్షేక్. కంగ్రాట్యులేషన్స్' అని మీడియాతో మాట్లాడుతూ రాహుల్ అన్నారు. రాహుల్ అభినందించడంతో రూడీ సైతం థాంక్స్ చెప్పారు.



మతములన్నియు
మాసిపోవును జ్ఞానమొక్కటే
నిలిచి వెలుగును.
కొండవీటి వెంకటకవి



పుస్తకం గొప్పతనం అందులో ఉండే
విషయం మీద ఆధారపడదు. అది
మనకు అందించే ఆలోచన మీద
ఆధారపడి ఉంటుంది.
చిలుకూరి నారాయణరావు



ఎగిరేమంచి పనుల కు పునాది
క్రమశిక్షణ. అది పాఠశాలలో
ఉపాధ్యాయు ల ద్వారా లభిస్తుంది.
తాతా సుబ్బరాయశాస్త్రి

# రెండు గంటల్లోనే అమరావతి నుంచి హైదరాబాద్‌కు జర్నీ

**● రాజధానులను కలపనున్న గ్రీన్ ఫీల్డ్ ● ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానం చేయనున్న హైవే ● రెండు రాష్ట్రాల మధ్య తగ్గనున్న దూరం ● గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ● ఈ రహదారి ఏర్పాటును ప్రస్తావించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ● ఈ హైవేపై సర్వీస్ రోడ్లు ఉండకపోవచ్చు**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు జీవనాడి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి. అది ఎంత ఆధునిక రూపం సంతరించుకుంటే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అంత దూరం తగ్గుతుంది. సురక్షితమైన, సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణానికి వీలు పడుతుంది . ఇరుప్రాంత ప్రజలు రెండున్నర నుంచి మూడు గంటల్లో గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం ఉన్న రోడ్ల అభివృద్ధి, వరసల పెంపుతో ఆ ఫలితాలు ఇప్పటికే చూస్తున్నాం. వాటికి కొనసాగింపుగా ఇప్పుడు మరో మెగా ప్రాజెక్టు రానుంది. అదే అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే. కేంద్ర ప్రభుత్వం కూడా దీని నిర్మాణానికి గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు డీపీఆర్ సిద్ధం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. మరి, ఈ ఎక్స్ప్రెస్వే ప్రాజెక్టు అయ్యే ఖర్చెంత? ఇది అందుబాటులోకి వస్తే ఇరురాష్ట్రాలకు ప్రయోజనం ఉంటుంది.

**గ్రీన్ ఫీల్డ్ హైవే కి కేంద్రం పచ్చజెండా**

గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా: అమరావతి-హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే. ఆంధ్రా-తెలంగాణ అనుసంధానంలో సరి కొత్త గేమ్ఛేంజర్ అని ఇటీవల ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రతిపాదనలే కాదు ప్రభుత్వాల ప్రముఖులు కూడా తరచూ ఈ ప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తున్నారు. 2 రాష్ట్రాల ముఖ్యమంత్రులు సుముఖంగా ఉండటంతో కేంద్రం కూడా ప్రాజెక్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. అందులో భాగంగానే సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలు ప్రారంభించాలని కేంద్రం ఆదేశించింది.ఇరు రాష్ట్రాలు అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాయి. తెలంగాణ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా నిర్మించే ఫోర్త్సిటీకి ఈ ప్రాజెక్టులు అనుసంధానం చేయాలని భావిస్తోంది. హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మించి అక్కడి నుంచి మచిలీపట్నం పోర్టు వరకు కొత్త రైలు మార్గానికి ప్రణాళికలు చేస్తోంది. ఇదే విషయం తెలంగాణ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ సీఎస్, ఆర్.అండ్.బీ స్పెషల్ సీఎస్లతో చర్చలూ జరిపారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిన నేపథ్యంలో, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా ఇరు రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే అంశాలపై తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటోంది. అందులో భాగంగానే ఈ రహదారి నిర్మాణానికి కేంద్రం.పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మధ్య 65వ నంబరు నేషనల్ హైవే ఉంది.

**ఫోర్త్ సిటీ నుంచి గ్రీన్ఫీల్డ్ హైవే**

ఐతే, గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే హైదరాబాద్ నుంచి కాకుండా ఫోర్త్ సిటీ నుంచి ఉంటే బాగుంటుందని తెలంగాణ ప్రభుత్వం, ఏపీ సర్కారు తెలిపినట్లు సమాచారం. అమరావతి-ఫోర్త్సిటీని కలుపుతూ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే వస్తే విజయవాడ-హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి అది సమాంతర రోడ్డు అవుతుంది. ఇప్పుడున్న జాతీయ రహదారికి అటూఇటుగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్టు తయారు అవుతుంది. అలాగే ఈ మధ్యలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనిపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల చర్చల్లో ఎక్స్ప్రెస్ హైవే ఎలైన్మెంట్పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**త్వరలోనే టెండర్లు పిలిచేందుకు ఏర్పాటు**

కేంద్రప్రభుత్వం కూడా సరేనన్న నేపథ్యంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కోసం డి పి ఆర్ కు త్వరలోనే టెండర్లు పిలువడానికి జాతీయ రహదారులు, ఉపరితల రవాణా శాఖ సిద్ధమవుతోంది. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డులోని ఏదో ఒక ఎగ్జిట్ నెంబర్ వద్ద నుంచి గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే నిర్మించాలని భావిస్తున్నట్లు సమాచారం. మొత్తం 4 వరసల రహదారి నిర్మించే అవకాశం ఉందని ప్రాథమికంగా తెలుస్తోంది.

ఐతే, ఈ హైవేకు సర్వీస్ రోడ్లు ఉండవని అధికారులు తెలిపారు. ప్రధాన పట్టణాలకు సమీపం లోనే అతి తక్కువగా ఎగ్జిట్ రోడ్లు ఏర్పాటు చేయాలని అంచనాకు వచ్చారు. తద్వారా వేగంగా వెళ్లే వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని భావిస్తున్నారు. హైవే నిర్మాణంలో తగు జాగ్రత్తలతో పాటు భద్రత ప్రమాణాలు, నాణ్యత, పశువులు రాకుండా ఉండేలా కంచె వంటివి ఏర్పాటు చేయాలని రవాణా రంగ నిపుణులు సూచిస్తున్నారు. అంటే ఇది పూర్తి యాక్సెస్ కంట్రోల్డ్ హైవేగా రూపుదిద్దుకోనుంది.230-250కి.మీ ఉండనున్న ఎక్స్ప్రెస్వే: ఇరు రాష్ట్రాలకు చెందిన ఎన్ హెచ్ ఏ ఐ ఆర్వోల పరిధిలో ఎక్కడికి అక్కడ రహదారి నిర్మాణానికి టెండర్లు బాధ్యతలు అప్పగించనున్నారు. తెలంగాణలోని మునుగోడు, మిర్యాలగూడ సమీప ప్రాంతాల నుంచి ఈ రహదారి ఏర్పాటుకు ఓ స్పష్టతకు వచ్చినట్లు సమాచారం. ఏపీ, తెలంగాణ కలిపి రహదారి పొడవు 230 నుంచి 250కిలోమీటర్ల మేర ఉండనుంది. ఈ ఎక్స్ప్రెస్వే నిర్మాణ వ్యయం 8,800 కోట్ల రూపాయల నుంచి 10వేల కోట్ల వరకు ఉండొచ్చని ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. డీపీఆర్ కన్సల్టెన్సీని పిలిచిన తర్వాత అలైన్మెంట్ ప్రాజెక్టు వ్యయంపై పూర్తి స్పష్టత రానుంది.

**తగ్గనున్న ప్రయాణ సమయం**

కన్సల్టెన్సీ సమర్పించిన అలైన్మెంట్ గురించి ఇరు రాష్ట్రాలతో కేంద్రం చర్చించిన తర్వాత పూర్తిస్థాయి డీపీఆర్ సిద్ధం చేయనున్నారు. అలైన్మెంట్ ఇచ్చిన తర్వాత కూడా ఏవైనా మార్పులుంటే వాటినీ పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల సీఎంలు ఈ రహదారిపై చర్చించి ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్ - విజయవాడ వరకు ఉన్న పాత రహదారితో పోల్చితే కొత్తగా రాబోతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేతో సుమారు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దీంతో ప్రయాణ సమయంతో పాటు ఇంధనం, ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉంది.పోర్టుల ద్వారానే విదేశాలకు సరకు రవాణా జరుగుతుంది. ఐతే, తెలంగాణకు సముద్రతీరం లేకపోవడంతో పోర్టులు ఏర్పాటు చేయడానికి అవకాశం లేదు. దీంతో సముద్ర మార్గం ద్వారా ఎగుమతులు, దిగుమతులు చేయడానికి ఏపీపై




ఎక్కువ ఆధారపడుతోంది. అమరావతి-హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే అందుబాటులోకి వస్తే ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు తగ్గనున్నాయి. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం రాజధాని నగర శివారులో డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది. ఇందుకోసం అమరావతి-హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేను మచిలీపట్నం పోర్టు వరకు పొడగించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరినట్లు సమాచారం.

**అమరావతి నుంచి హైదరాబాద్కి 2 గంటలే**

ఏదేమైనా ఈ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణం జరిగితే ఇరు రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలకు లబ్ధి చేకూరనుందని రవాణారంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమరావతి-హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే అందుబాటులోకి వస్తే అనేక ప్రయోజనాలు కల్గనున్నాయి. ప్రధానంగా ప్రయాణ వ్యయప్రయాసలు తగ్గనున్నాయి. సాధారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకోవడానికి 5 గంటలకు పైగా సమయం పడుతుంది. సంక్రాంతి సహా ఇతర పండుగలు లేదా వరస సెలవుల సమయాల్లోనైతే రహదారంతా రద్దీగా మారి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

**ఎగుమతులు, దిగుమతులు సులభం**

ఎక్స్ప్రెస్ హైవే అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని వాహనాదారులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ నుంచి అమరావతికి సుమారు 2 నుంచి 3 గంటల్లోనే చేరుకోవచ్చు. అంతేగాక, ప్రజారవాణా సర్వీసులు పెరిగి ప్రభుత్వాలు ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయి. అలాగే, ఇరు రాష్ట్రాలకు ఎగుమతులు, దిగుమతులు సులభం అవుతాయి. కారిడార్ సమీపంలోని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. రహదారి వెంబడి వాణిజ్య, వ్యాపారాలు పెరిగి ఆర్థిక వృద్ధి జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.కొన్నాళ్లుగా అమరావతి-హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్రెడ్డి కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఢిల్లీ వెళ్లినప్పుడు మంత్రులను కలిసి హైవే ప్రాముఖ్యతను వివరించారు. ఫలితంగా రహదారి నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇటీవల కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్వయంగా ఈ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించడంతో ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఇరు రాష్ట్రాలకు ఊహించిన దానికంటే ఎక్కువ లబ్ధి చేకూరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అభివృద్ధితో పాటు ప్రాంతీయ సమైక్యత బలపడి రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు బలోపేతం కావాడానికి ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

# తిరుపతిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

**24, 25, 26వ తేదీలలో...**

**హాజరుకానున్న రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి**

**శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు**



తిరుమల, మేజర్ న్యూస్, ఆగస్టు 20 తిరుపతిలో ఈనెల 24, 25, 26వ తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి ఛాంపియన్షిప్-2025 పేరుతో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 29న జరగనున్న నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలకు తిరుపతి ఆతిధ్యమిస్తుందని తెలియజేశారు. జిల్లా స్థాయి, జోనల్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు చేరుకున్నారని వివరించారు. రాష్ట్రస్థాయిలో హాకీ, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్బాల్, ఖోఖో, కబడ్డీ, బాక్సింగ్, వెయిట్లిఫ్టింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల్లో 2వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి, క్రీడాశాఖ ఉన్నతాధికారులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీన విశాఖపట్టణంలో జరిగే నేషనల్ స్పోర్ట్స్ డేకు సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా విచ్చేస్తారని, రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు సీఎం చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామని స్పష్టం చేశారు.

# శ్రీకాకుళంలోని గాంధీ స్మృతి వనం దేశానికి గర్వకారణం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీ ఎన్ మాధవ్**



శ్రీకాకుళం లోని గాంధీ స్మృతి వనం దేశానికే గర్వకారణం గా నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం తొలిసారిగా నగరంలో ఉన్న గాంధీ మందిరాన్ని సందర్శించి.. అక్కడ చాయ్ పే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకాకుళం గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్తల స్మృతి వనాన్ని ఒక అపురూపవనంగా వర్ణించారు.. ముందుగా బాపూజీకి పూలమాలవేసి రఘుపతి రాఘవ రాజారామ్ కీర్తన గాంధీ మందిరం బృందంతో పాటు ఆలపించారు. బాపూజీ స్ఫూర్తి విశ్వవ్యాప్తంగా ప్రజ్వరిల్లుతోందని, తనకు ఈ స్మృతి వనంలో అడుగుపెట్టినప్పుడు నుంచి తెలియని భావోద్వేగం దేశభక్తి రెట్టింపు అవుతోందని మాధవ్ అన్నారు. దేశంలోని ఎక్కడా లేని ఒక చారిత్రక నిర్మాణాన్ని చేపట్టి సమాజానికి అందించిన నిర్వాహకులు దాతలు ప్రజలను సమాజాన్ని కి శిరస్సు వంచి నమస్కరించారు. గాంధీ మందిరం తరపున నిర్వాహకులు చిరు జ్ఞాపిక తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన దూరదర్శన్ తో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో ఉన్న సహజ వనరులు సక్రమంగా వినియోగించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.. సాగునీరు.. త్రాగునీరు సమస్య లేకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్నామని చెప్పారు.. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రంలో మాట్లాడి నిధులు తీసికొని వచ్చి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. అంతకన్నా ముందు చాయ్ పే చర్చా కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా గొప్పతనాన్ని.. చారిత్రిక నేపథ్యం వివరించారు.. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు.. వివిధ వర్గాల ప్రతినిధులు.. బీజేపీ నేతలు పాల్గొన్నారు.. అనంతరం మల్లయోదుడు మరియు కలియుగ భీముడు కోడి రామ్మూర్తి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# అరుణ దొరికింది.. అసలు కథ ఇప్పుడు మొదలైంది

**● పోలీసులకు వణుకు పుట్టిస్తున్న 'అరుణ'వ్యవహారం ● పాత్రధారులు, సూత్రధారులు ఎవరు అనే కోణంలో దర్యాప్తు ● దుమారం రేపుతున్న నేరస్తుడు శ్రీకాంత్ ఫెరోల్ వ్యవహారం ● ఎవరి పేర్లు బయటికి వస్తాయో చూడాలి**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ రాష్ట్రంలో కరుడుగట్టిన నేరస్తుడు, జీవిత ఖైదుగా ఉన్న శ్రీకాంత్ ను ఫెరోల్ పై విడుదల చేసిన వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శ్రీకాంత్ కు ఫెరోల్ రావటంలో కీలక పాత్ర వహించిన అరుణ బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేరస్తుడికి ఫెరోల్ రావడం, అరుణ పాత్ర పై పోలీసు వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. ఒక దశలో ఇది ఒక సంచలనమే. శ్రీకాంత్ కు ఫెరోల్ రావటం వెనుక బలమైన కారణాలు ఉండగా, ఆ నేరస్తుడిని బయటకు తీసుకురావడంలో అరుణ పన్నిన వ్యూహం పోలీసులను సైతం ఆశ్చర. శ్రీకాంత్ ప్రియురాలిగా కొందరు.. కాదు భార్యే అంటూ మరికొందరు చెబుతున్న వైనం కొత్త రచ్చగా మారింది. జిల్లా ఎస్పీలు శ్రీకాంత్ కు పెరోల్ ఇవ్వటం సాధ్యం కాదని తేల్చేసినా.. హోంశాఖను ఒత్తిడికి గురి చేసి.. చివరకు తాను అనుకున్నట్లుగా శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించిన అరుణ వ్యూహం చూసి పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నారు. హత్య కేసులో జీవితఖైదులో ఉన్న వ్యక్తిని పెరోల్ లో బయటకు తీసుకొచ్చిన వైనం ఒక ఎత్తు అయితే.. అలా బయటకు వచ్చిన శ్రీకాంత్ తో అరుణ విందులు.. వినోదాలు.. సన్నిహితంగా ఉన్న వేళలలో ఉన్న వీడియోలు బయటకు రావటం కలకలాన్ని రేపింది. ఇది ఎలా సాధ్యం అంటూ పలువురు కూటమి నేతలు , పోలీసులు నివ్వెర పోతున్నారు. దీంతో.. స్పందించిన కూటమి సర్కారు.. శ్రీకాంత్ పెరోల్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అతడికి అక్రమ పద్ధతిలో పెరోల్ ఇప్పించిన అరుణను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు ముందు కారు డిక్కీలో కూర్చొని సెల్ఫీ వీడియో తీసుకున్న అరుణ.. దానిని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అంతేకాదు.. ఆమె పెట్టిన పోస్టు ఇప్పుడు వైరల్ గా మారింది. పోలీసు శాఖను ఇంతలా ప్రభావితం చేసేలా అరుణకు ఉన్న పరపతి ఏమిటి? అనేది ఎవరికి అంతు పట్టని ఆంతర్యంగా ఉంది. పోలీసు యంత్రాంగాన్ని ఎలా ఒప్పించింది,తాను అనుకున్నది అనుకున్నట్లుగా పనులు ఎలా చేయించుకోగలుగుతున్నారని విషయం మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. ఈ వ్యవహారం కొంతమంది పోలీసుల మదిలో అంతు పట్టని ఆంతర్యముల మారింది.. దీంతో ఆమె వెనుక ఉన్న బలమైన హస్తం ఎవరు? ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏమిటన్న **దానిపై కొత్త చర్చకు దారి తీసింది :**అవిలేలి శ్రీకాంత్ సొంతూరు ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు. వైసీపీలో కొంతకాలం ఉన్న అతను తర్వాతి కాలంలో టీడీపీలో పని చేసినట్లు చెబుతున్నారు. గత కొంతకాలం నుండి శ్రీకాంత్ ఒక. గ్యాంగ్ ను నడుపుతున్నట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారంలో తెలిసినట్లు చెబుతున్నారు. బ్లాక్ మెయిల్ మొదలు పలు దందాలు చేసేవారని ఆరోపిస్తున్నారు . ఇతడి నేరాల చిట్టా తరుపతి.. నెల్లూరు జిల్లాల్లో భారీగా ఉంటాయని చెబుతారు. ఒక హత్య కేసులో అతను దోషిగా తేల్చిన కోర్టు.. అతడికి జీవితఖైదు విధించారు. 2010 నుంచి నెల్లూరు జిల్లా జైల్లో జీవిత ఖైదుగా ఉన్న అతను.. 2014లో సెమీ ఓపెన్ జైల్లో పని చేస్తూ తప్పించుకున్నాడు.దాదాపు నాలుగున్నరేళ్ల పాటు తప్పించుకు తిరిగిన శ్రీకాంత్ తర్వాత పోలీసులకు లొంగిపోయాడు. జైల్లో ఉంటూనే అతను 60కు పైగా తీవ్రమైన నేరాల్లో భాగస్వామ్యం ఉందన్న ఆరోపణ ఉంది. గత ఏడాది ఎన్నికల వేళలో టీడీపీ నేతపై జరిగిన హత్యాయత్నం వెనుక కూడా శ్రీకాంత్ హస్తం ఉందన్నమాట బలంగా వినిపిస్తూ ఉంది. ఇక.. శ్రీకాంత్ ప్రియురాలు నిడిగుంట అరుణ గురించి కథలు కథలుగా చెబుతారు. ఆమె ప్రియురాలు కాదు.. శ్రీకాంత్ భార్యగా కొందరు చెబుతారు.అయితే.. వారిద్దరు పెళ్లి చేసుకున్న ఆధారాలు లేవని చెబుతారు. ఆమె 2002 నుంచి ఒక ఎన్జీవోను రన్ చేస్తుంటారని.. సదరు సంస్థ జైల్లోని ఖైదీల కోసం పని చేస్తుంటారని చెబుతున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరు పేటకు చెందిన ఆమె గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడినట్లుగా తెలుస్తోంది. శ్రీకాంత్ పెరోల్ కోసం దాదాపు రూ.12 లక్షల వరకు ఖర్చు చేసినట్లుగా ఆమే స్వయంగా చెప్పుకోవటం సంచలనంగా మారింది. దీనికి తోడు.. శ్రీకాంత్ తో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకురావటం.. తప్పుడు విధానాలతో పెరోల్ తీసుకున్న వైనాన్ని రాష్ట్ర హోంశాఖ గుర్తించింది. తన ప్రియుడు శ్రీకాంత్ ను బయటకు తీసుకొచ్చేందుకు వీలుగా ఆమె చేసిన ప్రయత్నాల్నితిరుపతి.. గూడూరు డీఎస్పీ.. సీఐతో పాటు నెల్లూరు జిల్లా జైలు సూపరింటెండెంట్ లు రాష్ట్ర హోం శాఖకు విన్నవించిన తర్వాత కూడా జులై 30న శ్రీకాంత్ కు పెరోల్ మంజూరు చేయటం సంచలనంగా మారింది. దీని వెనుక అరుణ మేజిక్ ఉందని చెబుతున్నారు. అయితే.. శ్రీకాంత్ పెరోల్ అంశం రచ్చ కావటం..చట్టవిరుద్ధంగా తీసుకున్న నిర్ణయం హైలెట్ కావటంతో శ్రీకాంత్ కు మంజూరు చేసిన పెరోల్ రద్దు అయ్యింది. అసలీ ప్రాసెస్ ఎలా జరిగిందన్న అంశంపై హోంశాఖ ఇప్పుడు ఫోకస్ చేసింది. ఈ క్రమంలో అరుణ లీలలు తెర మీదకు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే డబ్బు.. కాదంటే మరేదైనా సరే.. ఇవ్వటం ద్వారా అరుణ తన పనుల్ని పూర్తి చేస్తారని చెబుతున్నారు. హోంశాఖలో అరుణకు ఉన్న పలుకుబడి ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తన ప్రియుడికి జారీ చేసిన పెరోల్ రద్దు వేళ.. ఫ్రస్టేషన్ కు గురైన అరుణ.. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు సంచలనంగా మారింది. పెరోల్ జీవోను రద్దు చేయటం హోంశాఖ చరిత్రలోనే తొలిసారిగా అభివర్ణిస్తున్నారు. తనపైనా.. శ్రీకాంత్ పైనా సోషల్ మీడియాలోనూ.. టీవీ చానళ్లలో వస్తున్న కథనాలతో నిజం లేదని వాదిస్తున్న అరుణ.. మరో అడుగు ముందుకు వేసి.. మమ్మల్ని వాడుకొని వదిలేశారని.. ఇప్పుడు మాపైనే విష ప్రచారం చేస్తున్నారు. నేతల బండారం బయటపెడతా. మౌనంగా ఉంటే మా ప్రతిష్ట దిగజారిపోతుంది. ఇన్ని నిందలు మోపుతుంటే మౌనంగా ఉండాలా? ఇంకా బాధలు పడాలా? ఇకపై ఎవరి మాట వినను. ఏం చేస్తారు? మహా అయితే నన్ను చంపేస్తారు. ఇన్ని నిందలు మోసి ఇన్ని బాధలు పడి బతికే కన్నా.. దేనికైనా సిద్ధపడిపోవటమే మేలు' అంటూ పెట్టిన పోస్టు సంచలనంగా మారింది. పోలీసు శాఖలో ఆమెకున్న ్టు ఇప్పుడు ఆ శాఖను కుదిపేస్తుంది. ఆమె నోరు విప్పితే తమ %బ%పరిస్థితి ఏమిటి? అన్నది ఏపీ పోలీసుశాఖలో జరుగుతున్న చర్చ సంచలనంగా మారింది. కొంతమంది పోలీస్ అధికారులు నీళ్లు నములుతున్నారు. ఎవరి బాగోతం అరుణ బయటపెడుతుందోనని ఆందోళన లో. ఉన్నారు. అరుణ దొరికింది. ఇక అసలు కథ ఇప్పుడు మొదలవుతుందని కొందరు అంటున్నారు.

# సుప్రీం కాలపరిమితి విధించడంవల్లే

**సీబీఐ ఎంక్వైరీ ఆగింది**

**తదుపరి విచారణలలో దోషుల బెయిల్ రద్దు ఖాయం**

**వివేకా హత్య కేసుపై బీటెక్ రవి స్పందన**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వివేకా హత్య కేసులో సుప్రీం కోర్టు కాల పరిమితి విధించినందునే సీబీఐ ఎంక్వైరీ ఆగిపోయిందని సిద్ధార్థ లూథ్రా చెబుతున్నారు. సుప్రీం కోర్టు కాలపరిమితిని సడలిస్తే ఎంక్వైరీ సజావుగా జరిగేందుకు అవకాశముందని తెలుపుతున్నారు. కావున సడలించాల్సివుందని బీటెక్ రవి తెలిపారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన **విలేఖరుల సమావేశంలో బీటెక్ రవి మాట్లాడుతూ..**

సుప్రీం కోర్టులో వివేకానందరెడ్డి కేసుపై జరిగిన వాద, ప్రతివాదనలు విన్నాక వివేకానందరెడ్డి హత్య కేసు కోల్డ్ స్టోరేజ్ కు వెళ్లిందా? అనే అనుమానం కలుగుతోంది. ఈ కేసుపై ఎలాంటి పురోగతి లేదెందుకని ప్రజాస్వామ్యవాదులు, అహింసావాదులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిర్ధాక్షిణ్యంగా వివేకానందరెడ్డిని చంపినప్పటికి ఈ కేసును ఎందుకు తేల్చడంలేదనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. వివేకానందరెడ్డి కుమార్తె సునీత ఈ కేసును త్వరగా తేల్చాలని అభ్యర్థిస్తున్నారు. ఈ హత్య కేసులోని ముద్దాయిలు బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారు. సాక్ష్యులను బెదిరించడం, కేసు విషయంలో ప్రభావితం చేయడం చేస్తున్నారు. అయినా సునీత న్యాయపోరాటం చేస్తున్నారు. నిందితులు బయట తిరగడంతో ఈ కేసు పురోగతికి అడ్డంకిగా మారుతోంది. వివేకా హత్య కేసు ముద్దాయిల బెయిల్ ను రద్దు చేయాలని సునీత కోరారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఈ కేసుకు కాలపరిమితి విధించడంతో సీబీఐ ఈ కేసు అయిపోయిందని ముసివేశారు. ఈ కేసు దర్యాప్తు చేయాల్సిందిగా సుప్రీం కోర్టు సీబీఐకి సూచించాలి. సునీత గారి తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా గారు కూడా ఈ విషయానన్నే చెప్పడం విశేషమన్నారు రవి.

## వైసీపీ అధికారం కోల్పోయినా ఇంకా ఆ పార్టీ నేతలకు బుద్ధిరాలేదు

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి విమర్శ**




ఏపీ స్టేట్ బ్యూ రో, కరస్పాండెంట్ వైసీపీ అధికారం కోల్పోయి 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధిరాలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.వైసీపీ కూటమి ప్రభుత్వంపై నిత్యం బురదజల్లే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉన్నన్నాళ్లు రాష్ట్రంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు. అభివృద్ధి సాధించామని చెప్పి 5 సంవత్సరాలు కాలయాపన చేశారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్చుకోలేకపోతోంది. ఫేక్ ప్రచారాలతో మనుగడ సాధిస్తూ తమ ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రకాశం బ్యారేజి గేట్లు దిబ్బతిన్నాయని, నీరు వెళ్లడంలేదని ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. ఒకసారి జగన్ ని, తన బృందాన్ని ప్రకాశం బ్యారేజ్ పైకి వెళ్లి చూడాల్సిందిగా సూచిస్తున్నాను. ప్రకాశం బ్యారేజికి 70 గేట్లు ఉంటే 69 గేట్లు ఎత్తడంతో బ్రహ్మాండంగా నీరు పోతున్నాయి. పోతున్న నీరంతా సముద్రంలో కలిసి వృధా అవుతున్నాయి.

# దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనం

**● రాష్ట్రవ్యాప్తంగా పథకం అమలుకు సన్నాహాలు ● అర్హతలు నిర్ణయం ● దివ్యాంగుల్లో హర్షం ● రిజర్వేషన్ వారిగా వాహనా లు కేటాయింపు ● అక్టోబర్ 35లోగా దరఖాస్తు చేసుకోవాలి**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల కోసం సరికొత్త పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం ఇప్పటికే పలు పథకాలు ప్రకటించిన ప్రభుత్వం తాజాగా దివ్యాంగుల కోసం ఉచిత మోటారు మూడు చక్రాల వాహనాల పథకం వారిలో భరోసా నింపుతోంది.అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయాలతో దూసుకుపోతుంది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.

అంతేకాదు సూపర్ సిక్స్ పథకం అమలులో ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు శుభవార్త అందించింది. ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలను అందించాలని నిర్ణయించింది. 70% వైకల్యం ఉన్నవారు..18-45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు.. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ పథకానికి అర్హులు. అర్హత కలిగినవారు అక్టోబర్ 31 లోపు సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. గతంలో దరఖాస్తు చేసుకుని ఆమోదం పొందని వారు కూడా మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రభుత్వం పేర్కొంది.

**దివ్యాంగులకు త్రిచక్ర బైక్లు :** ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలను అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ డిఫరెంట్లీ గిఫ్టెడ్ అండ్ సీనియర్ సిటిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ మార్గదర్శకాలను విడుదల చేసింది. అర్హత కలిగిన వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేసింది.

**ఈ పథకానికి అర్హతలు ఇవే:** ఆంధ్రప్రదేశ్లో శాశ్వత నివాసి అయి ఉండాలి.

18 నుండి 45 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులు. 70 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగి ఉండాలి.కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని. **సూచించారు :** వార్షిక ఆదాయం రూ. 3 లక్షల కంటే తక్కువగా ఉండాలిలబ్ధిదారుల ఎంపికకు 2 నెలల ముందు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.

సొంత వాహనం ఉన్నవారికి ఈ పథకం వర్తించదు.గతంలో ఈ పథకం కింద వాహనాలు తీసుకొని ఉండకూడదు.

దరఖాస్తు చేసుకునేటప్పుడు కావాల్సిన పత్రాలను కూడా అధికారులు సూచించారు. ఆధార్ కార్డు,జిల్లా వైద్య బోర్డు జారీ చేసిన అర్హత ధృవీకరణ పత్రం.

**టెన్త్ సర్టిఫికేట్ తప్పనిసరిగా కావాలి.,**

ఎస్సీ ఎస్టీలు అయితే కుల ధృవీకరణ పత్రం, జత చేయాలి. వికలాంగుల పూర్తి పాస్పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ అవసరం.ఆదాయ ధృవీకరణ పత్రం01-01-2022 తర్వాత తీసుకొని ఉండాలి.బోనఫైడ్ సర్టిఫికేట్ (విద్యార్థి అయితే) జత చేయాలి. ముందుగా వాహనం తీసుకోలేదని , అన్ని వివరాలు సరిగ్గా ఇచ్చామంటూ సెల్ఫ్



డెకరేషన్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. వాహనాలు తీసుకునేవారికి రిజర్వేషన్ కూడా ప్రకటించారు. ప్రభుత్వం కేటాయించిన వాహనాల్లో

మహిళలు - 50

పురుషులు - 50

ఎస్సీలకు-16, ఎస్టిలకు -7

జనరల్ - 77 కేటాయిస్తారు. ప్రాధాన్యత వివరాలు కూడా వెల్లడించారు.

పీజీ విద్యార్థులు.


స్వీయ/వేతనం/జీతం డిగ్రీ హోల్డర్లు కూడా అర్హులు దరఖాస్తు చేసుకోవడానికి అక్టోబర్ 31 లోపు చివరి తేదీక ప్రకటించారు. వెబ్సైట్ వివరాలు కూడా **వెల్లడించారు :** దరఖాస్తు వెబ్సైట్లో అప్లోడ్ చేయాలి. చివరి తేదీకి ముందు దరఖాస్తు చేసుకుంటే.. ప్రభుత్వం అర్హతలను తనిఖీ చేసి అర్హుల జాబితాను ప్రకటిస్తుంది.. వారికి మూడు చక్రాల మోటారు వాహనాన్ని అందిస్తామని అధికారులు ప్రకటించారు..



# నాలుగు ప్రాంతాల్లో విద్యుత్ సమస్య తీవ్రం

**● విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించండి ● 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఫేజ్-1 ను ఫేజ్-3కి మార్చాలి ● నాలుగు చోట్ల నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలి ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిని కోరిన ఎమ్మెల్యే నసీర్**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే నసీర్ తీవ్ర కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను వేధిస్తోన్న మురుగు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. స్థానిక పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. 40 ఏళ్ల క్రితం ఆర్ డీఎస్ఎస్ పథకం కింద ఫేజ్-1 విద్యుత్ లైన్లు నిర్మించారని, ప్రస్తుతం ఇవన్నీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. అప్పటికీ ఇప్పటికీ జనాభా పెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని చెప్పారు. ఈ కారణంగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో ఫేజ్-3 నూతన సబ్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. తద్వారా విద్యుత్ అంతరాన్ని నివారించవచ్చని మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా విద్యుత్ వైర్లు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయని, దీంతో తరచూ తెగిపడిపోతున్నాయని తెలిపారు. వీటిని కూడా మార్చాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారంపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు.



# గెలుపెవరిది?

## వెంకయ్యనాయుడు తర్వాత పోటీపడుతున్న రెండో తెలుగు వ్యక్తి
## మూడు దఫాలుగా ప్రతిపక్షాల అభ్యర్థులు దక్షిణాదివారే

**మొత్తానికి ఈసారి ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఏకగ్రీవం లేదు అని అర్థమైపోయింది. ఎన్నిక తప్పదని తేలిపోయింది. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ప్రకటించింది మరోవైపు ఇప్పటికే గవర్నర్గా పనిచేస్తు రాజకీయ అనుభవం ఉన్న పిసి రాధాకృష్ణన్ని అభ్యర్థిగా ప్రకటించడంతో పాటు మంగళవారం నామినేషన్ ప్రక్రియను కూడా పూర్తించేసి అన్ని రాష్ట్రాల ఎంపిలను కలసుకుంటూ ఓటేయాలని తన ప్రచారం ఆరంభించారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన వ్యక్తి అని.. ఆయనకు పార్టీలకు అతీతంగా మద్దతు పలకాలని సీఎం రేవంత్రెడ్డి సైతం విజ్ఞప్తి చేయడంతో బీఆర్ఎస్ ఎటువైపు మొగ్గు చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఐతే.. ఇందులో ఎవరు గెలిచినా.. సౌత్ నుంచి ఉపరాష్ట్రపతి రాబోతున్నారనేది నిజం. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకుందాం.**

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం మధ్యాహ్నం దిల్లీలో ఈ విషయాన్ని ప్రకటించారు. ఆయన తన నివాసంలో ప్రతిపక్ష పార్టీల వారితో చర్చించిన తర్వాత ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్పవార్, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, టీఎంసీ రాజ్యసభాపక్ష నేత డెరెక్ ఒబ్రెయిన్, డీఎంకే ఎంపీ కనిమొళిలతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. "అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒక్కటై ఒక్క పేరుపై పోటీ చేయడానికి నిర్ణయించడం ప్రజాస్వామ్యంలో పెద్ద విజయం. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడినప్పుడు ప్రతిపక్షాలు ఏకమై అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడతాయి. అందుకే ఈ ఎన్నికల్లో ఒక మంచి అభ్యర్థిని నిలబెడుతున్నాం. జస్టిస్ బి.సుదర్శన్రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. పేదల పక్షపాతి. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నిక సైద్ధాంతిక యుద్ధం. అందుకే అన్ని ప్రతిపక్షాలూ ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు పలికాయి. మన స్వాతంత్ర్యోద్యమం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇప్పుడు ఆ విలువలన్నీ దాడికి గురవుతున్నాయి. అందుకే అందరం ఈ ఎన్నికలో కలిసికట్టుగా పోరాడాలని నిర్ణయించాం" అని ఖర్గే వివరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్రెడ్డి నిలవనున్నారు.

సంఘీభావం ప్రకటిస్తున్న డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రియన్, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఎన్సీపీ(ఎస్పీ)అధ్యక్షుడు శరద్ పవార్, కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, ఎస్పీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్

### నేడు నామినేషన్

ఇదిలా ఉంటే.. ఉపరాష్ట్రపతి పదవికి నామినేన్ల దాఖలుకునుడు ఆఖరి తేదీ. ఇవాళ ఇండియా ఎంపీల కూటమి సమావేశంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి పాల్గొంటారని.. గురువారం తన నామినేషన్ దాఖలు చేస్తారని తెలుస్తోంది. సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.

**ఇదీ నేపథ్యం..**జస్టిస్ బి.సుదర్శన్రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్రెడ్డి వద్ద జూనియర్గా చేరారు. హైదరాబాద్ సిటీ సివిల్కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. అదే ఏడాది అక్టోబరులో ఆ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్గా కొనసాగుతున్నారు.

**ఎన్నో కీలక తీర్పులు..** జస్టిస్ సుదర్శన్రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరించారు. ఛత్తీస్గఢ్లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్లను అనుమతించరాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ ఎసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. ఎసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.

**దక్షిణాది వర్సెస్ దక్షిణాది!** జగ్దీప్ ధన?డ్ రాజీనామాతో అనివార్యమైన ఉప రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే చివరివరకు ప్రయత్నించింది. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను రాధాకృష్ణన్కు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. ఏ కూటమిలోనూ లేని వైఎస్సార్సీపీ, బీజేడీ వంటి పార్టీల అధినేతలతో ఈ మేరకు బీజేపీ నేతలు చర్చలు జరిపారు. మంగళవారం సైతం రాధాకృష్ణన్ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ పిలుపునిచ్చింది. అయితే ఆ విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి దక్షిణాది రాష్ట్రానికే చెందిన రాజకీయేతర వ్యక్తిని బరిలో దింపాలని నిర్ణయించింది. ఊహించని విధంగా జస్టిస్ సుదర్శన్రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. తద్వారా ఉప రాష్ట్రపతి ఎన్నికను దక్షిణాది వర్సెస్ దక్షిణాది అన్నట్టుగా మార్చివేసింది. ఎన్డీయే తమ అభ్యర్థిగా..తమిళనాడుకు చెందిన, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ను బరిలోకి దింపిన నేపథ్యంలో.. డీఎంకే ఆయన వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకే బలం

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి లోక్సభ, రాజ్యసభలో కలిపి మొత్తం 782 మంది ఓటర్లు ఉన్నారు. ఎవరైనా గెలవాలంటే 394 ఓట్లు అవసరం. కాగా ఎన్డీఏకు లోక్సభలో 293 మంది, రాజ్యసభలో 129 మంది సభ్యుల (మొత్తం 422) మద్దతు ఉంది. ఇండియా కూటమికి లోక్సభలో 234 మంది, రాజ్యసభలో 96 మంది (మొత్తం 330) మద్దతు ఉంది. ఇక ఏ కూటమికీ చెందనివారు 30 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఎన్డీఏ ఆధిక్యం సుస్పష్టంగా ఉన్నప్పటికీ, ఎన్నిక ఏకగ్రీవం కాకుండా ప్రతిపక్షాలు తమ అభ్యర్థిని బరిలోకి దింపాయి.

**టీడీపీ ధర్మ సంకటం :** ఇండియా కూటమి వ్యూహం ఎన్డీఏను ఇబ్బందుల్లోకి నెట్టింది. సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా ఇండియా కూటమి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలను సృష్టించింది. ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం, ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సీపీ) రెండింటికీ ఈ నిర్ణయం సవాలుగా మారింది. టీడీపీ ఎన్డీఏలో ఒక ముఖ్య భాగస్వామి. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఇప్పుడు ప్రాంతీయ గౌరవం, కూటమి పట్ల విధేయత మధ్య చిక్కుకుపోయారు. సుదర్శన్ రెడ్డి తెలుగువారు కావడం.. తెలుగు వ్యక్తికి మద్దతు ఇవ్వాలనే ఒత్తిడి టీడీపీపై పెరిగింది.

**వైసీపీ వైఖరి :** మరోవైపు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్తో మాట్లాడిన తర్వాత ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్కు మద్దతు ప్రకటించారు. అయితే, సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపడం వల్ల ఆయన పరిస్థితి కూడా సంక్లిష్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్లో వైసీపీకి ప్రధానంగా రెడ్డి వర్గంలో బలమైన ఆధారం ఉంది. సుదర్శన్ రెడ్డి పేరుతో వారి మద్దతుదారుల మధ్య ప్రాంతీయ భావాలు పెరిగాయి. జగన్కు ఇప్పుడు ఎన్డీఏ పట్ల తమ నిబద్ధతను కొనసాగించాలా లేక తెలుగు వారు అయి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలా అనే నిర్ణయం తీసుకోవడం సులభం కాదు.

**బి.వి.రమణ - 94407 40015**

## ఎన్డీఏ నుంచి పోటీలో సీపీ రాధాకృష్ణన్

ఎన్డిఏ అభ్యర్థి తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ను పోటీకి పెట్టడంతో.. ఇటు ఇండి కూటమి నుంచి తమిళ వ్యక్తిని పెట్టాలనే చర్చలు జరిగాయి. డీఎంకే ఎంపీ తిరుచ్చి శివతో పాటు తమిళనాడుకు చెందిన సైంటిస్ట్ అన్నాదురై పేర్లను పరిశీలించారు. ఐతే.. అనూహ్యంగా సుదర్శన్రెడ్డి పేరుకి విపక్ష పార్టీలు మద్దతు పలికాయి. తమిళనాడు లేదా బిహార్, బెంగాల్కు చెందిన నేతను పోటీకి పెడితే బాగుంటుందని.. రాజకీయాలకు అతీతంగా ఉండే వ్యక్తి అయితే బెటరనే చర్చలు కూడా జరిగినా చివరికి సుదర్శన్రెడ్డివైపు అంతా మొగ్గు చూపారు. దక్షిణాదికి చెందిన రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్రెడ్డి ఇప్పుడు ఉపరాష్ట్రపతి పోటీలో ఉన్నారు. సెప్టెంబరు 9న జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.

## 16సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నికలు

భారతదేశంలో ఇప్పటిదాకా 16సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. అందులో 12సార్లు అభ్యర్థులు పోటీ పడ్డారు. నాలుగుసార్లు మాత్రం ఏకగ్రీవం జరిగింది. ఆ వివరాలేంటో చూద్దాం..

1952 నుండి 1962 వరకు రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతిగా పనిచేశారు సర్వేపల్లి రాధాకృష్ణన్. రెండు ఎన్నికలలోనూ పోటీ లేకుండానే విజయం సాధించారు. 1952లో ఆంధ్రప్రదేశ్లోని నంద్యాల నుండి జనాబ్ షేక్ ఖాదిర్ హుస్సేన్ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు. కానీ ఆయన నామినేషన్ తిరస్కరణ గురికావడంతో రాధాకృష్ణన్ ఏకగ్రీవమయ్యారు.

1979లో ప్రముఖ న్యాయనిపుణుడు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ హిదయతుల్లా ఉప రాష్ట్రపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తిగా, ఉపాధ్యక్షుడిగా, తాత్కాలిక అధ్యక్షుడిగా పనిచేసిన ప్రత్యేకతను హిదాయతుల్లా కలిగి ఉన్నారు. 1969లో వి.వి.గిరి తాత్కాలిక రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు హిదయతుల్లా ఒక నెల పాటు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

1987లో అప్పటి మహారాష్ట్ర గవర్నర్ శంకర్ దయాళ్ శర్మ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ లేకుండా గెలిచారు. తొమ్మిదో ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ఇరవై ఏడు మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కానీ శర్మ దరఖాస్తు మాత్రమే చెల్లుబాటు అయ్యేదిగా గుర్తించారు.

1992లో జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కె.ఆర్.నారాయణన్కు 701 ఓట్లలో 700 ఓట్లు సాధించారు. ఆయన ప్రత్యర్థి కాకా జోగిందర్ సింగ్ కు ఒకే ఒక్క ఓటు వచ్చింది. ఎన్నికల్లో 711 ఓట్లు పోలైతే, 10 ఓట్లు చెల్లనివిగా తేలింది.

ఉపరాష్ట్రపతి ఎన్నికలు 2007లో మాత్రమే త్రిముఖ పోటీని చూశాయి. ఆ ఎన్నికల్లో యూపీఏ అభ్యర్థి ఎం. హమీద్ అన్సారీ, ఎన్డీఏ అభ్యర్థి నజ్మా హెప్తుల్లా, థర్డ్ ఫ్రంట్ అభ్యర్థి రషీద్ మసూద్ పోటీలో నిలిచారు. మొత్తం 790 మంది ఓట్లలో 762 ఓట్లు పోలయ్యాయి. అందులో 10 చెల్లనివిగా తేలింది. చెల్లుబాటు అయ్యే 752 ఓట్లలో అన్సారీకి 455 ఓట్లు వచ్చాయి. హెప్తుల్లాకు 222 ఓట్లు, మసూద్ కు 75 ఓట్లు వచ్చాయి.

1962లో జాకీర్ హుస్సేన్ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సామంత్ సిన్హార్ మీద 554 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. అప్పుడు అందులో 14 మంది ఓట్లు చెల్లలేదు.

1967లో వి.వి. గిరి 676 చెల్లుబాటు అయ్యే ఓట్లలో 483 ఓట్లను సాధించి ప్రొఫెసర్ హబీబ్పై ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిచారు.

1969లో జీఎస్ పాఠక్ ఉప రాష్ట్రపతి పోటీలో ఐదుగురు అభ్యర్థులను ఓడించారు. వి.వి.గిరి రాజీనామా చేయడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి.

1974లో ఎన్ఈ హొరోను ఓడించి బీడీ జట్టి ఉప రాష్ట్రపతి అయ్యారు. జట్టికి 521 ఓట్లు వచ్చాయి.

1984లో ఆర్.వెంకటరామన్ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిచారు. 715 చెల్లుబాటు అయ్యే ఓట్లలో 508 ఓట్లు సాధించి, బాపు చంద్రసేన్ కాంబ్లేను ఓడించారు. 1987లో రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయడానికి వెంకటరామన్ రాజీనామా చేశారు. ఆ సంవత్సరం జరిగిన ఎన్నికల్లో శంకర్ దయాళ్ శర్మ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

1997లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కృష్ణకాంత్ సుర్జిత్ సింగ్ను ఓడించారు. కాంత్కు 441 ఓట్లు రాగా, సింగ్కు 273 ఓట్లు వచ్చాయి.

2002లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ నాయకుడు భైరాన్ సింగ్ షెకావత్.. కాంగ్రెస్ అభ్యర్థి సుశీల్ కుమార్ షిండేను ఓడించారు. షెకావత్ 454 ఓట్లు సాధించగా, షిండేకు 305 ఓట్లు వచ్చాయి.


2007లో ఎం.హమీద్ అన్సారీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించారు. 2012లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఆయనను మళ్ళీ బరిలోకి దింపింది. 2012లో అన్సారీ 490 ఓట్లు సాధించి.. బీజేపీ అభ్యర్థి జస్వంత్ సింగ్ను ఓడించారు.

2017లో బీజేపీ నాయకుడు ఎం.వెంకయ్య నాయుడు.. యూపీఏ అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీని ఓడించారు. వెంకయ్య నాయుడు 516 ఓట్లు సాధించగా, గోపాలకృష్ణ గాంధీకి 244 ఓట్లు వచ్చాయి.

2022లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ అభ్యర్థి జగదీప్ ధన?ర్.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అభ్యర్థి మార్గరెట్ అల్వాపై విజయం సాధించారు.

కాగా.. అటు.. ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఏకగ్రీవం చేయాలని ఓ పక్క మోదీ పిలుపు ఇచ్చారు. విపక్షాలతో చర్చల బాధ్యతను రాజ్నాథ్కు అప్పగించారు. ఇంతలోనే ఇండి కూటమి నుంచి సుదర్శన్రెడ్డి పేరును ఖరారు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఓటు అడగటంలో తప్పేముంది?



స్వయంగా దేశ ప్రధానినే తమ అభ్యర్థికి ఓటేయాలని అడుగుతున్నారని.. అలాంటిది తాను ఎంపీలను అడగడంలో తప్పేమీ లేదని సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ బీ సుదర్శన్రెడ్డి అంటున్నారు. ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రేపు ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ క్రమంలో.. ఓ తెలుగు ఛానెల్తో ఆయన మాట్లాడారు. "ఉత్తర, దక్షిణ భారత దేశం అనే తేడా లేదు. నేను తెలంగాణలో పుట్టా.. కానీ భారతదేశ పౌరుడినే. ఉపరాష్ట్రపతి పదవిని- దేశాన్ని దయచేసి వేరుగా చేసి చూడొద్దు. ప్రజాక్షేత్రంలోకి వచ్చాను. ఇందులో దాపరికం ఏం లేదు. పార్లమెంట్ సభ్యులందరూ విజ్ఞులు. స్వయంగా ప్రధాని తమ అభ్యర్థికి ఓటేయాలని ఎంపీలను అడుగుతున్నారు. అందుకే నేను కూడా నాకు ఓటు వేయాలని ఎంపీలను బహిరంగా కోరుతున్నా.. .. ఉపరాష్ట్రపతి పీఠం.. రాజకీయ వ్యవస్థం కాదు. అదొక రాజ్యాంగబద్ధమైన పదవి. రాజకీయ వ్యవస్థ కాదనే ఉద్దేశంతోనే అడగ్గానే ఒప్పుకున్నా. రాజకీయ ప్రేరేపిత పరిస్థితుపై మాట్లాడను. ఏ పార్టీతో నాకు సంబంధం లేదు. నేను పోటీ పడుతోంది ఉప రాష్ట్రపతి పదవి కోసమే. ఇది రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న పోరు కాదు. ఆ పదవికి ఉన్న గౌరవం కాపాడాల్సి ఉంది. పార్లమెంట్ సభ్యుల్లో విభజన జరిగిందని నేను అనుకోవడం లేదు. నేను గెలవాలని ఎంపీలు కోరుకుంటున్నారు. నాకు మద్దతు ఇస్తున్న వాళ్లందరికీ కృతజ్ఞతలు. ఉపరాష్ట్రపతి పదవికి అర్హుడిని అనుకుంటే నాకు ఓటేయండి. భారతీయ రాజకీయ వ్యవస్థలో మార్పు జరగాలి. రాజ్యాంగ పరిరక్షకు కృషి చేస్తా. సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని కోరుతున్నా" అని ఎంపీలకు విజ్ఞప్తి చేశారాయన.

# 8 ఏళ్ల తర్వాత ఛాన్స్

## తడబడుతున్న కరుణ్ నాయర్




టీమిండియాకు ఎనిమిదేళ్ల విరామం తర్వాత తిరిగి వచ్చిన కర్ణాటక బ్యాటర్ కరుణ్ నాయర్ ఇప్పటి వరకు ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్లో తన ప్రతిభను చూపించలేకపోయాడు. దేశవాళీ క్రికెట్లో బాగానే రాణించిన ఈ యువ ఆటగాడు, అంతర్జాతీయ వేదికపై తిరిగి అవకాశం దక్కించుకున్నా ఇప్పటి వరకూ పెద్దగా ఆకట్టుకోలేకపోయినట్లు కనిపిస్తోంది.

ఈ టెస్ట్ సిరీస్లో భారత్ తరఫున ఇప్పటికే 13 సెంచరీలు నమోదయ్యాయి. శుభ్మన్ గిల్ డబుల్ సెంచరీతో మెరిశాడు. రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ లాంటి ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శనతో తమ స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. కానీ కరుణ్ నాయర్ మాత్రం ఐదు ఇన్నింగ్సలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు.

**తడబడిన బ్యాటింగ్ ప్రదర్శన**

మొత్తం పరుగులు: 117
ఇన్నింగ్స్ల సంఖ్య: 5
బ్యాటింగ్ సగటు: 23.40
ఉత్తమ స్కోరు: 40

ప్రతి టెస్ట్ మ్యాచ్లో కరుణ్ తొలి ఇన్నింగ్స్లో డకౌట్ అవగా, రెండో ఇన్నింగ్స్లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్ట్లో 31, 26 పరుగులు చేయగా, మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్లో 40 పరుగులు చేసి తన బెస్ట్ స్కోరు నమోదు చేశాడు. ఇది కూడా అభిమానులను ఆకట్టుకునే విధంగా లేదు.

**గతంలో ట్రిపుల్ సెంచరీ.. ఇప్పుడు ఫామ్ గల్లంతు**

కరుణ్ నాయర్ టెస్ట్ కెరీర్లో 303 నాటౌట్ స్కోరు చేసి భారత క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన అరుదైన ఆటగాడిగా నిలిచాడు. మొత్తం 9 టెస్టుల్లో 491 పరుగులు చేసిన ఈ ఆటగాడు, ఇంగ్లాండ్పై గతంలో 62.42 సగటుతో 437 పరుగులు చేశాడు. కానీ ప్రస్తుతం అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడు.

**భారత్ బ్యాటర్లు రాణిస్తుండగా.. నాయర్ ఒంటరిగా తడబడుతున్నాడు**

ఇంగ్లాండ్తో టెస్ట్ సిరీస్లో కెప్టెన్ శుభ్మన్ గిల్ ఇప్పటివరకు 601 పరుగులు సాధించి అద్భుతంగా రాణిస్తున్నాడు. అతడి బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ 120.20 కాగా, రెండు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ నమోదు చేశాడు. అలాగే రిషబ్ పంత్, జైస్వాల్, రాహుల్ లాంటి వారు కూడా సెంచరీలతో ఆకట్టుకుంటున్నారు.

**టీమ్లో స్థానం నిలబెట్టుకోవాలంటే**

%ఈ నేపథ్యంలో కరుణ్ నాయర్కు ఈ సిరీస్లో మిగిలిన అవకాశాలు ఎంతో కీలకం. తదుపరి ఇన్నింగ్స్లో అతను పెద్ద స్కోరు చేయాల్సిన అవసరం ఉంది, లేకపోతే తిరిగి వచ్చిన అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఎదురవుతోంది. భవిష్యత్ టీమిండియా స్క్వాడ్లో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్లోనే తన ప్రతిభను రుజువు చేయాలి.

# రోహిత్, కోహ్లీ స్థానాలు గల్లంతు..

## షాకిస్తున్న ఐసీసీ వన్డే ర్యాంక్సింగ్..



టీమిండియా దిగ్గజ క్రికెటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ ఇప్పటికే అంతర్జాతీయ టీ-20, టెస్ట్ క్రికెట్కు వీడ్కోలు పలికారు. టీమిండియా తరఫున వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. వన్డే ఫార్మాట్లో అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. ఐసీసీ వారం రోజుల క్రితం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్లో రోహిత్ శర్మ ఏకంగా రెండో స్థానం దక్కించుకోగా, విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో నిలిచాడు. అయితే వారం రోజులు తిరిగే సరికి సీన్ మారిపోయింది. ఐసీసీ తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్లో మాత్రం వీరిద్దరికీ స్థానం దక్కలేదు

ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే బ్యాటర్ల లిస్ట్లో గత వారం మాదిరిగానే తాజాగా కూడా శుభ్మన్ గిల్ (784 పాయింట్లు) తొలి స్థానంలో ఉన్నాడు. గత వారం రోహిత్ శర్మ 756 పాయింట్లతో వన్డే ర్యాంకింగ్స్లో రెండో స్థానంలో ఉన్నట్టు ఐసీసీ ప్రకటించింది. అయితే తాజాగా రోహిత్ శర్మ పేరును పూర్తిగా తొలగించి గత వారం మూడో స్థానంలో ఉన్న పాక్ బ్యాటర్ బాబర్ ఆజామ్ను తాజాగా రెండో స్థానానికి ప్రమోట్ చేసింది. ఇక, గత వారం 736 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న కోహ్లీ పేరు కూడా తాజాగా గల్లంతైంది.

తాజాగా ఐసీసీ ప్రకటించిన వన్డే బ్యాటర్ల లిస్ట్లో శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ మాత్రమే టాప్ టెన్లో ఉన్నారు. ఇలా హఠాత్తుగా కోహ్లీ, రోహిత్ పేర్లు మిస్ అవడం చాలా మందికి అంతుపట్టడం లేదు. ఏదైనా సాంకేతిక లోపం కారణంగా ఇలా జరిగి ఉండవచ్చని చాలా మంది భావిస్తున్నారు. టెస్టుకు, టీ-20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్.. వన్డేల నుంచి కూడా వైదొలిగారని ఐసీసీ భావిస్తోందేమో అని కొందరు కామెంట్లు చేశారు.

# ఒక్కరికీ 'ఏ' కేటగిరి లేదు

## పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్.. 8 మంది ఔట్ 12 మంది ఇన్

పాకిస్థాన్ మెన్స్ 2025-2026 సెంట్రల్ కాంట్రాక్టులను లిస్ట్ వచ్చేసింది. 30 మంది సభ్యుల జాబితాతో కూడిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ పాకిస్థాన్ క్రికెట్ సౌతాఫ్రికా ప్రకటించింది. ఈ కాంట్రాక్ట్ లిస్ట్ లో ఒక్కరు కూడా ఏ కేటగిరిలో లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మూడు విభాగాలలో 30 మంది ఆటగాళ్లకు సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ లో చోటు సంపాదించారు. గత సంవత్సరం 27 మంది ఉండగా.. ఈ ఏడాది మరో ముగ్గురిని అదనంగా చేర్చారు. ఏ కేటగిరీలో ఉన్న బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ డెమోట్ అయ్యారు. మూడు ఫార్మాట్ లలో రెగ్యులర్ ప్లేయర్ కాకపోవడంతో ఈ స్టార్ క్రికెటర్లను బి కేటగిరిలో చేర్చారు.

బి, సి, డి కేటగిరీలో మొత్తం 10 మంది ఆటగాళ్లు ఉన్నారు. 12 మంది కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చగా.. ఎనిమిది ఆటగాళ్లను కాంట్రాక్ట్ లిస్ట్ నుంచి తొలగించారు. ఫాస్ట్ బౌలర్ షహీన్ అఫ్రిది ఒక్కడే కేటగిరీ బి లో తన పేరును నిలుపుకున్నాడు. అబ్రార్ అహ్మద్, హరిస్ రవూఫ్, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, షాదాబ్ ఖాన్ లకు కేటగిరీ సి నుండి కేటగిరీ బి కి ప్రమోషన్ లభించింది. టెస్ట్ కెప్టెన్ షాన్ మసూద్ ను డి కేటగిరిలో చేర్చడం షాకింగ్ కు గురి చేస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ కు ముందు షా మసూద్ ను టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పించనున్నట్టు తెలుస్తోంది. 12 మంది ఆటగాళ్లు అహ్మద్ డేనియల్, ఫహీమ్ అష్రఫ్ , హసన్ అలీ , హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మొహమ్మద్ అబ్బాస్, మొహమ్మద్ హరిస్, మొహమ్మద్ నవాజ్, సాహిబ్జాదా ఫర్హాన్, సల్మాన్ మీర్జా, సుఫ్యాన్ మోకిమ్ కొత్తగా కాంట్రాక్ట్ లిస్ట్ లో చోటు సంపాదించారు. మరోవైపు గత సంవత్సరం 27 మంది జాబితా నుండి తొలగించబడిన ఎనిమిది మందిలో అమీర్ జమాల్, హసీబుల్లా, కమ్రాన్ గులాం, మీర్ హంజా, మొహమ్మద్ అలీ, మొహమ్మద్ హురైరా, ముహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ ఉన్నారు.




**2025-26 పాకిస్తాన్ మెన్స్ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్:**

కేటగిరీ బి (10 ప్లేయర్లు): అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ, మహ్మద్ రిజ్వాన్, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, షాదాబ్ ఖాన్ మరియు షాహీన్ షా అఫ్రిది

**కేటగిరీ సి (10 ఆటగాళ్లు):** అబ్దుల్లా షఫీక్, ఫహీమ్ అష్రఫ్, హసన్ నవాజ్, మహ్మద్ హారీస్, మహ్మద్ నవాజ్, నసీమ్ షా, నోమన్ అలీ, సాహిబ్జాదా ఫర్హాన్, సాజిద్ ఖాన్ మరియు సౌద్ షకీల్

**కేటగిరీ డి (10 మంది ఆటగాళ్లు):** అహ్మద్ డానియాల్, హుస్సేన్ తలత్, ఖుర్రం షాజాద్, ఖుష్దిల్ షా, మహ్మద్ అబ్బాస్, మహ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ వసీం జూనియర్, సల్మాన్ మీర్జా, షాన్ మసూద్ మరియు సుఫ్యాన్ మొకిమ్

# ఆసీస్ ప్లేయర్‌కు అక్షింతలు




ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ ఆడమ్ జంపాకు ఐసీసీ అక్షింతలు వేసింది. సౌతాఫ్రికాతో జరిగిన తొలి వన్డే సందర్భంగా అభ్యంతరకర భాష వాడినందుకు ఓ డీమెరిట్ పాయింట్ అతని ఖాతాలో చేర్చింది. ఐసీసీ కోడ్ ఆఫ్ కాండక్ట్లో ఇది లెవెల్-1 ఉల్లంఘన కిందికి వస్తుంది. సాధారణంగా ఇలాంటి తప్పిదాలకు ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్లతో పాటు 50 శాతం వరకు మ్యాచ్ ఫీజ్లో కోత విధిస్తారు. అయితే గడిచిన 24 నెలల్లో జంపాకు ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం ఓ డీమెరిట్ పాయింట్తో సరిపెట్టారు.

**ఏం జరిగిందంటే..?** సౌతాఫ్రికా ఇన్నింగ్స్ 37వ ఓ : ౼ సందర్భంగా జంపా అభ్యంతరకర భాష వాడాడు. మిస్ ఫీల్డ్తో పాటు ఓవర్ త్రో చేయడంతో జంపా సహనం కోల్పోయి ఇలా ప్రవర్తించాడు. జంపా వాడిన భాష స్టంప్ మైక్లో రికార్డైంది. దీని ఆధారంగా జంపాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఈ శిక్షను స్వీకరించడంతో జంపాను తదుపరి విచారణ నుంచి మినహాయించారు. కాగా, సౌతాఫ్రికాతో జరిగిన ఈ మ్యాచ్లో ఆస్ట్రేలియా చిత్తుగా ఓడింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 296 పరుగులు చేయగా.. ఛేదనలో చేతులెత్తేసిన ఆస్ట్రేలియా 40.5 ఓవర్లలో 198 పరుగులకే ఆలౌటైంది. సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ఐదు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని శాశించాడు. అతనికి నండ్రే బర్గర్ (2/54), లుంగి ఎంగిడి (2/28), సుబ్రాయన్ (1/46) తోడయ్యారు.ఆసీస్ ఇన్నింగ్స్లో కెప్టెన్ మిచెల్ మార్ష్ (88) ఒక్కడే రాణించాడు. ట్రవిస్ హెడ్ (27), బెన్ ద్వార్షుయిస్ (33) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అంతకుముందు మార్క్రమ్ (82), బవుమా (65), బ్రీట్జ్కే (57) అర్ద సెంచరీలతో రాణించడంతో సౌతాఫ్రికా భారీ స్కోర్ చేసింది. ఆసీస్ బౌలర్లలో హెడ్ 4 వికెట్లతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్లో ఆడమ్ జంపా (10-0-58-1) పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. మూడు మ్యాచ్ల ఈ సిరీస్లో రెండో వన్డే ఆగస్ట్ 22న జరుగనుంది.

## ప్రపంచ నంబర్ వన్ బౌలర్‌గా కేశవ్ మహారాజ్



ఐసీసీ ఆగస్ట్ 20 న ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్లో ఓ ప్రధాన మార్పు చోటు చేసుకుంది. బౌలర్ల విభాగంలో సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు. నిన్న ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో సంచలన ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన మహారాజ్.. రెండు స్థానాలు మెరుగుపర్చుకుని అగ్రస్థానానికి చేరాడు.

ఈ క్రమంలో శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ, టీమిండియా చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ను రెండు, మూడు స్థానాలకు నెట్టాడు. టీమిండియా నుంచి కుల్దీప్తో పాటు రవీంద్ర జడేజా టాప్-10లో(తొమ్మిదో స్థానం) ఉన్నాడు. భారత పేస్ త్రయం షమీ, బుమ్రా, సిరాజ్ వరుసగా 13, 14, 15 స్థానాల్లో ఉన్నారు.

బ్యాటర్ల విభాగంలో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్మన్ గిల్ నంబర్ స్థానంలో కొనసాగుతుండగా.. బాబర్ ఆజమ్, డారిల్ మిచెల్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. భారత్ నుంచి గిల్తో పాటు శ్రేయస్ అయ్యర్ (6) టాప్ 10లో ఉన్నాడు.

ఈ జాబితాలో టీమిండియా దిగ్గజ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి పేర్లు కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉంది. గత వారం ర్యాంకింగ్స్లో రోహిత్ రెండు.. విరాట్ నాలుగు స్థానాల్లో ఉన్నారు. ఆకస్మికంగా వారి పేర్లు ర్యాంకింగ్స్ నుంచి మాయమైపోవడానికి కారణాలు తెలియాల్సి ఉంది.

ఆల్రౌండర్ల విభాగానికొస్తే.. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు అజ్మతుల్లా ఒమర్జాయ్, మొహమ్మద్ నబీ టాప్-2లో కొనసాగుతుండగా.. భారత్ నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే టాప్ 10లో (పదో స్థానం) ఉన్నాడు.

**మహారాజ్ మాయాజాలం :** మూడు మ్యాచ్ల సిరీస్లో భాగంగా ఆస్ట్రేలియాతో నిన్న జరిగిన తొలి వన్డేలో సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ అద్భుతమైన మాయాజాలాన్ని ప్రదర్శించాడు. 297 పరుగుల భారీ లక్ష్యాన్ని డిఫెండ్ చేసుకునే క్రమంలో 5 వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. ఫలితంగా ఈ మ్యాచ్లో సౌతాఫ్రికా ఆస్ట్రేలియాను 98 పరుగుల తేడాతో ఓడించి, సిరీస్లో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ ప్రదర్శనతో మహారాజ్ పలు రికార్డులను కొల్లగొట్టాడు. తాజాగా ర్యాంకింగ్స్లో అగ్రపీఠాన్ని దక్కించుకున్నాడు.

# శుభ్ మన్ వెసర్స్ హర్మన్ ప్రీత్



క్రికెట్ ప్రపంచంలో పురుషుల జట్టు, మహిళా జట్టు కెప్టెన్ల ఆదాయాలపై ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది. ఒకవైపు యువ కెప్టెన్గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన శుభ్ మన్ గిల్, మరోవైపు ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో అనుభవం ఉన్న హర్మన్ ప్రీత్ కౌర్ పేర్లు ట్రెండింగ్లో కొనసాగుతున్నాయి. వీరిద్దరూ తమ తమ రంగాల్లో అద్భుత ప్రదర్శనలతో పేరు సంపాదించారు. కానీ ఆర్థికంగా వీరి సంపాదనలో ఎంత తేడా ఉందో తెలుసుకోవాలనే కుతూహలం అందరిలోనూ ఉంటుంది. ఇదే విషయం ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది.

**శుభ్ మన్ గిల్ ఆదాయం :** మీడియా రిపోర్ట్స్ ప్రకారం, 2025 నాటికి శుభ్ మన్ గిల్ ఆర్థిక స్థితి గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ఆయన మొత్తం ఆస్తులు సుమారుగా రూ.34 కోట్లుగా అంచనా వేస్తున్నారు. గిల్ నెలకు 50 లక్షల రూపాయల కంటే ఎక్కువ సంపాదిస్తున్నారని సమాచారం. వార్షికంగా చూస్తే రూ. 5 నుంచి 7 కోట్ల వరకు ఆయన ఆదాయం ఉంటుందని చెబుతున్నారు. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులో గ్రేడ్ ఏలో ఉన్న గిల్కు బోర్డు వార్షిక వేతనం రూ.5 కోట్లు ఇస్తోంది. అదనంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్, ఎండార్స్ మెంట్లు, యాడ్వర్టైజ్ మెంట్లు, పెట్టుబడులు అతని ఆదాయ వనరులుగా ఉన్నాయి. ఇవన్నీ కలిపి అతనిని ప్రస్తుతం భారత క్రికెట్ లో అత్యధికంగా ఎదుగుతున్న స్టార్గా నిలిపాయి.

**హర్మన్ ప్రీత్ కౌర్ ఆదాయం :** మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కూడా ఆర్థికంగా బలంగానే ఉన్నారు, ఆమె మొత్తం ఆస్తులు సుమారు 3 మిలియన్ అమెరికన్ డాలర్లు, అంటే భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.26.3 కోట్లుగా లెక్కిస్తున్నారు. బీసీసీఐ నుంచి ఆమెకు వార్షిక వేతనం రూ.50 లక్షలు వస్తుంది. అదనంగా టెస్టు మ్యాచ్ ఆడితే రూ.15 లక్షలు, వన్డే మ్యాచ్కు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్కు రూ.3 లక్షలు మ్యాచ్ ఫీజుగా అందుకుంటుంది. మహిళా క్రికెట్లో అత్యధికంగా సంపాదిస్తున్న ప్లేయర్గా ఆమె పేరు నిలిచింది.

ఇద్దరి ఆదాయాలను పోలిస్తే, గిల్ ఆస్తులు హర్మన్ప్రీత్ కౌర్ కంటే కొద్దిగా ఎక్కువగా ఉన్నాయి. గిల్ యాడ్స్, ఐపిఎల్ లాంటి లీగ్ ద్వారా అధిక మొత్తంలో సంపాదిస్తున్నాడు. మహిళా క్రికెట్ లో వేతనాలు తక్కువగా ఉండటంతో, హర్మన్ ప్రీత్ కౌర్ ఆదాయం కొంత వెనుకబడి ఉంది. అయినప్పటికీ మహిళా క్రికెట్లో అత్యధికంగా సంపాదిస్తున్న ప్లేయర్ గా ఆమె స్థానం ప్రత్యేకం. ఈ పోలికలో గిల్ ముందున్నా, కౌర్ తన స్థాయిలో రికార్డు క్రియేట్ చేస్తోంది.

**భారత క్రికెట్ లో ఆదాయాల వ్యత్యాసం :** మరోవైపు పురుషుల జట్టు క్రికెటర్ల ఆదాయం, మహిళా జట్టు క్రికెటర్ల ఆదాయం మధ్య వ్యత్యాసంపై ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. బీసీసీఐ ఇటీవల మహిళా క్రికెటర్ల వేతనాలను పెంచినప్పటికీ, ఇంకా పెద్ద తేడానే ఉంది. మెన్ క్రికెటర్లకు లభించే ఐపిఎల్ కాంట్రాక్టులు, భారీ ఎండార్స్మెంట్ డీల్స్ మహిళా క్రికెటర్లకు దాదాపుగా దక్కడం లేదు. ఈ కారణంగానే మరికొందరు స్టార్ ప్లేయర్స్ కూడా గిల్ స్థాయి ఆర్థిక వనరులను పొందలేకపోతున్నారు. అలాగే బిసిసిఐ నుంచి మహిళా క్రికెటర్లకు ఇంకా మద్దతు రావాలనే డిమాండ్స్ సైతం పెరుగుతున్నాయి.

**మొత్తం మీద చూస్తే,** శుభ్ మన్ గిల్ ప్రస్తుతం రూ.34 కోట్ల నెట్ వర్త్తో కొనసాగుతున్నాడు. మరోవైపు హర్మన్ ప్రీత్ కౌర్ రూ.26 కోట్ల ఆస్తులతో భారత మహిళా క్రికెట్లో అగ్రస్థానంలో ఉంది. ఇద్దరూ తమ కెప్టెన్సీతో జట్లను విజయవంతంగా నడిపిస్తూ అభిమానుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు. రాబోయే కాలంలో మహిళా క్రికెట్ కు మరింత మద్దతు లభిస్తే, హర్మన్ ప్రీత్ వంటి స్టార్ లు కూడా మరింత సంపాదన సాధించే అవకాశం ఉంది.

### టీ20 వరల్డ్ కప్ లో

## శ్రేయస్ అయ్యర్‌ను ఆడించాల్సిందే



యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్లో శ్రేయస్ అయ్యర్కు చోటు కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ20 వరల్డ్కప్లో మాత్రం శ్రేయస్ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. 'టీ20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ20 మ్యాచ్లు ఆడనుంది. టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టులో ఉండాలి' అని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు.

# సూర్య సినిమా

## స్ట్రీమింగ్‌కి రెడీ అయిన
## హరి హర వీరమల్లు: పార్ట్ 1



పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభ వార్త! ఆయన తాజా చిత్రం హరి హర వీరమల్లు: పార్ట్ 1 స్వోర్డ్ స్పిరిట్ ఇప్పుడు ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కి అందుబాటులోకి వచ్చింది.. ఈ చిత్రాన్ని రాధాకృష్ణ జాగర్లమూడి మరియు జ్యోతి కృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించగా, ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం. ఎం. కీరవాణి అద్భుతమైన సంగీతాన్ని సమకూర్చారు. పీరియడ్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్‌తో పాటు నిధి అగర్వాల్, బాబీ డియోల్, సత్యరాజ్, సచిన్ ఖేడ్కర్, నాజర్, రఘుబాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. మొఘల్ కాలం నాటి ఈ కథలో, వీరమల్లు అనే ఒక ధైర్యవంతుడు చక్రవర్తి ఔరంగజేబు కోట నుండి ప్రసిద్ధ కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడానికి బయలుదేరుతాడు. రాజకీయ కుట్రలు, యుద్ధాలు మరియు సాహసాలతో ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది. కాని కథ ముందుకు వెళ్ళే కొలది కథ ధర్మ రక్షణ కోసం అనే మలుపుతో మరింత ఇంట్రెస్ట్ కలిగించింది. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ్, మలయాళంలో కూడా అందుబాటులో ఉంది. మీరు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా, ప్రైమ్ సభ్యులు ఈ సినిమాను చూడవచ్చు.

## 'కాంతార' చాప్టర్ 1 నుంచి కులశేఖరగా
## గుల్షన్ దేవయ్య



మోస్ట్ ఎవైటెడ్ బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీ కాంతార చాప్టర్ 1 నిర్మాతలు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. రిషబ్ శెట్టి బాక్‌బస్టర్ కాంతారకు ప్రతిష్టాత్మక ప్రీక్వెల్‌లో కులశేఖర పాత్రలో నటిస్తున్నాడు గుల్షన్ దేవయ్య. ఈ అనౌన్స్ మెంట్ ఫ్రాంచైజీ అభిమానులలో ఉత్సాహాన్ని నింపింది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. రిషబ్ శెట్టి రచన, దర్శకత్వం వహించి తానే మళ్లీ సెంట్రల్ క్యారెక్టర్‌గా నటిస్తున్న "కాంతార చాప్టర్ 1" మొదటి పార్ట్‌లో ఉన్న యూనివర్స్‌ని ఇంకా విస్తరించబోతోంది. తొలి సినిమా రా, ఫోక్‌లోర్, ఆధ్యాత్మికత, భావోద్వేగాలతో రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌కి కొత్త నిర్వచనం ఇచ్చింది. ఈ ప్రీక్వెల్ మాత్రం మూలాలను ఇంకా లోతుగా ఎక్స్‌ప్లోర్ చేస్తూ, మరింత ఇంటెన్సిటీ, భావోద్వేగం జోడించబోతోంది. ఈ సినిమా విజువల్ విజువల్ వండర్‌గా ఉండబోతోంది. సినిమాటోగ్రఫీని అర్వింద్ ఎస్. కాశ్యప్ అందిస్తుండగా, ఫస్ట్ పార్ట్‌లో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన బి. అజనీష్ లోక్నాథ్ మ్యూజిక్ ఇస్తున్నారు. హొంబాలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ నెక్స్ట్ లెవల్‌లో నిర్మిస్తున్నారు. కులశేఖర పాత్రలో గుల్షన్ దేవయ్య ఫస్ట్ లుక్ బయటికి రావడంతో సినిమా మీద మరింత హైప్ పెరిగింది. ఈ మోస్ట్ లవ్డ్ యూనివర్స్ లో అతని రోల్ ఎలాంటి మలుపులు తీసుకొస్తుందో అన్న ఆసక్తి పెరుగుతోంది. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ లో అక్టోబర్ 2, 2025న గ్రాండ్ గా వరల్డ్‌వైడ్ రిలీజ్ కానుంది.

## త్రివణ గురుపీఠం ప్రారంభోత్సవం

నిర్మాత హరిత గోగినేని, ఏఆర్ అభి ఆధ్వర్యంలో హైదరాబాద్ చిత్రపురి కాలనీలో త్రివణ గురుపీఠాన్ని ఏర్పాటు చేశారు. డివోషనల్, స్పిరిచువల్, ఆస్ట్రాలజీ కలిపి ఒక కొత్త మార్గాన్ని త్రివణ గురుపీఠం ద్వారా ఆవిష్కరిస్తున్నారు. ఈ రోజు త్రివణ గురుపీఠం ప్రారంభోత్సవ కార్యక్రమం పలువురు సినీ, రాజకీయ, ఇతర రంగాల ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్మాత హరిత గోగినేని మాట్లాడుతూ... త్రివణ గురుపీఠం విజయవంతంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. వివిధ పూజా కార్యక్రమాలను నిర్విఘ్నంగా పూర్తి చేశాం. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ఆ దేవుడి కృప దక్కిందని నమ్ముతున్నాను. రాలేకపోయిన వారికి కూడా మంచి జరగాలని ప్రార్థిస్తున్నాం. త్రివణ గురుపీఠం అనేది డివోషనల్, స్పిరిచువల్, ఆస్ట్రాలజీ కలిపిన ఒక కొత్త మార్గం. సమస్యలు ఉన్నవారికి, అర్థం కాని ప్రశ్నలు ఎదురైన వారికి సమాధానాలు ఇచ్చే విధంగా ఇక్కడ ప్రయత్నిస్తాం. నేను చేసిన మంత్రసాధనం, జ్యోతిష్య సాధనం పలువురితో పంచుకోవాలనే మంచి ఉద్దేశంతో ఈ త్రివణ గురుపీఠాన్ని ఏర్పాటుచేశాం. జీవితంలో ఇబ్బందులు ఉన్నవారు, జ్యోతిష్య పరంగా సమస్యలు ఉన్నవారు మా దగ్గరకు వస్తే ఆ సమస్యలు దూరం చేసేందుకు మా వంతు ప్రయత్నం అందిస్తాం. త్రివణ గురుపీఠం హైదరాబాద్ చిత్రపురి కాలనీలో ఉంది. ఇక్కడ నవగ్రహాలకు, నవగ్రహ దేవతలతో పాటు ఇతర దేవతా పూజలు రోజూ ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు పద్ధతి ప్రకారం జరుపబడతాయి. అన్ని దేవతలకు అర్చన, నైవేద్య, దీపారాధన చేస్తాం. వారానికోసారి అన్నప్రసాద కార్యక్రమం కూడా ఉంటుంది. అన్ని పూజలు అందరికీ అందుబాటులో ఉండవు, సౌకర్యాలు లేక చేసుకోలేరు. అలాంటి వారికి సహకారం ఇవ్వాలనే పూర్తి నిస్వార్థంగా త్రివణ గురుపీఠం ఏర్పాటు చేశాం అన్నారు.



## 'పెద్ది'లో రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'లో ఇప్పటివరకూ ఎన్నడూ చూడని కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ పెద్దిలో నెవర్ బిఫోర్ లుక్‌తో మెస్మరైజ్ చేయడానికి రెడీ అయ్యారు. టాప్ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలీం హకీం, రామ్ చరణ్ కోసం స్పెషల్ కేర్ తీసుకొని సరికొత్త లుక్ లో ప్రెజెంట్ చేయబోతున్నారు. రామ్ చరణ్ స్టైల్, స్వాగ్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేయనున్నారు. రీసెంట్‌గా స్టైలిస్ట్ ఆలీం హకీం, రామ్‌చరణ్‌తో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వి కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్.



## "వీరాభిమాని"లో నటించే అవకాశం రావడం దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నా

ప్రముఖ సినీ జర్నలిస్ట్, నిర్మాత సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా "వీరాభిమాని". ది డిజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనేది ఈ చిత్ర ట్యాగ్?లైన్. భూలోకం, యమలోకం నేపథ్యంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు రాంబాబు దోమకొండ. ఎస్?కే రహ్మాన్, కంద



సాంబశివరావు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము సంగీతాన్ని (పాటలు) అందిస్తున్నారు. ఈ అభిమాని సినిమాకు మెలొడీ బ్రహ్మ మణిశర్మ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందించడం విశేషం. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "వీరాభిమాని" సినిమా ఈ నెల 22న మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టిన రోజు సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఏపీ తెలంగాణలో మెగాభిమానుల కోసం 70 థియేటర్స్‌లో ఉచితంగా "వీరాభిమాని" సినిమా చూపించబోతున్నారు. హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీమియర్ షో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ షో నుంచి సినిమాకు సూపర్ హిట్ టాక్ వచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో నటుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ - మెగాస్టార్ చిరంజీవికి అభిమాని కాని వారు ఎవరుంటారు.

## 'చాయ్ వాలా' ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది

యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివ కందుకూరి హీరోగా 'చాయ్ వాలా' అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహించారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక బుధవారం (ఆగస్ట్ 20) నాడు ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు.



'నా చాయ్ విలువ రూ. 15.. అంతకన్న ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా.. నా విలువ పడిపోతుంది' అంటూ రాజీవ్ కనకాల చెప్పిన డైలాగ్‌తో టీజర్ అద్భుతంగా ఆరంభమైంది. 'ప్రతీ పేజీలో కల్కి స్టోరీ రాస్తే పాసైపోతామని తెలిస్తే.. ఎప్పుడో పాస్ అయ్యే వాళ్లం కదరా' అంటూ శివ కందుకూరి చెప్పిన డైలాగ్.. ఆ తరువాత తండ్రీ కొడుకుల మధ్య సీన్లు, లవ్ స్టోరీకి సంబంధించిన ట్రాక్ ఇలా అన్నింటిని చూస్తే 'చాయ్ వాలా' యూత్, ఫ్యామిలీకి సంబంధించిన అన్ని అంశాలను జోడించినట్టుగా అనిపిస్తుంది. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో.. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ .. "చాయ్ వాలా' టైటిల్‌ను నిర్మాత వెంకట్ గారే నిర్ణయించారు. అందరికీ కనెక్ట్ అయ్యే టైటిల్ ఇది. కథను నమ్మి ఈ ప్రాజెక్ట్‌ను చేశారు. థియేటర్లోనే వదిలేయకుండా ఇంటికి తీసుకెళ్లేలా ఉండే చిత్రాలు హిట్ అవుతాయి. 'చాయ్ వాలా' చిత్రాన్ని చూసిన తరువాత ఎమోషన్‌తో బయటకు వెళ్తారు. రాజీవ్ కనకాల గారు గొప్ప యాక్టర్. రెండేళ్ల క్రితం కథ చెప్పినప్పుడే రాజీవ్ కనకాల గారు తండ్రి పాత్రను పోషించిస్తారని డైరెక్టర్ ప్రమోద్ చెప్పారు. ఇమ్రాన్ రైటింగ్ చాలా అద్భుతంగా ఉంటుంది. తేజు అశ్వినికి తెలుగులో చక్కటి భవిష్యత్తు ఉంటుంది. ప్రమోద్ రాసిన మంచి కథకు, మంచి నటీనటులు కలిసి వచ్చారు. శివకు సురేష్ బనిసెట్టి మంచి పాటల్ని రాస్తుంటారు. శివ స్నేహితుడిగా ఇందులో కసిరెడ్డి చాలా చక్కగా నటించారు. క్రాంతి గారు చక్కటి విజువల్స్ ఇచ్చారు.

## ఫన్నీ ఇన్సిడెంట్స్‌ని "లిటిల్ హార్ట్స్" లో లైవ్ లీగా చూపించారు

"90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్



డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర టీజర్ ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ – టీనేజ్ లో ఉండే సరదా లైఫ్ మనందరికీ దాదాపు ఒకేలా ఉంటుంది. టీనేజ్ బ్యాక్ డ్రాప్ లో మూవీ చాలా బాగుంటుంది కదా అని డిస్కషన్ చేస్తున్న టైమ్ లో "లిటిల్ హార్ట్స్" టీజర్ నా దగ్గరకు వచ్చింది. ఈ టీజర్ లో చూపించినట్లు గల్లీలో కొట్లాటలు, ఇంట్లో పేరెంట్స్ తో చివాట్లు, అమ్మాయి చుట్టూ చక్కర్లు, ఎంసెట్ ఎగ్జామ్ టెన్షన్స్..ఇవన్నీ లైవ్ లీగా అనిపించాయి. టీజర్ నాకు బాగా నచ్చింది. కామెడీ మూవీని థియేటర్స్ లో చూస్తే ఆ వైబ్ అలా అందరికీ రీచ్ అవుతుంది. నా మూవీస్ ద్వారా నేనది ఎక్స్‌పీరియన్స్ చేశాను. ఈ యంగ్ టీమ్ తమ సినిమాను థియేటర్స్ లోకి తీసుకొస్తున్న గట్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ టీమ్ అందరినీ మీరు ఎంకరేజ్ చేయండి. "లిటిల్ హార్ట్స్" సినిమా మీ అందరికీ నచ్చుతుంది. బన్నీవాస్ కొన్ని సీన్స్ చెప్పినప్పుడు బాగున్నాయి అనిపించింది. లిటిల్ హార్ట్స్ అనేది మంచి టైటిల్, ప్రేమించుకుందాం రా సినిమాలో వెంకటేష్ గారు గుర్తొచ్చారు. అంత కనెక్ట్ అయ్యేలా టైటిల్ ఉంది. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" చూసినప్పుడు ఆదిత్య హాసన్ తో మాట్లాడాను. హెల్దీ, టిపికల్ కామెడీ టైమింగ్‌తో ఆ సిరీస్ చేశారు. జంధ్యాల స్టైల్‌లో మమ్మల్ని ఇన్స్ పైర్ చేసేలా ఆ సిరీస్ రూపొందించాడు. "లిటిల్ హార్ట్స్" లాంటి కంటెంట్ ప్రొడ్యూస్ చేసిన ఆదిత్యకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. డైరెక్టర్ సాయి మార్తాండ్ టేకింగ్, స్టైల్, టైమింగ్ చాలా బాగుంది. ఆయనకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. నీ కష్టం, నీ క్రియేటివిటీనే స్టేట్ మెంట్ గా భావించు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరణ చూపిస్తారు. శివానీ బిజీ హీరోయిన్ అవుతోంది. రాజీవ్ గారు ఈ అల్లరి కొడుకును భరించే తండ్రిగా ఆకట్టుకునేలా నటించారు. ఈటీవీ విన్ సాయి, నితిన్‌కు నా అభినందనలు, మంచి కంటెంట్ తీసుకొస్తున్నారు. మంచి కంటెంట్ థియేటర్స్‌లోకి రావాల్సిన అవసరం ఉంది. మీరు వీలైనన్ని ఎక్కువ మూవీస్ థియేటర్స్ కు తీసుకురావాలని కోరుతున్నా. వంశీ గారికి, బన్నీవాస్‌కి కంగ్రాట్స్ చెబుతున్నా, వాళ్లు ఈ మూవీతో హిట్ కొట్టినట్లే అన్నారు.

## టాప్3 ప్లేస్‌లో 'మయసభ'

'మయసభ రైజ్ ఆఫ్ టైటాన్స్' ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది, ఆగస్టు 1117, 2025 వారానికి గానూ ఓర్మాక్స్ మీడియా ఓ సర్వేని వెల్లడించింది. భారతదేశంలో అత్యధికంగా వీక్షించ బడిన స్ట్రీమింగ్ షోల జాబితాలో 'మయసభ' 3వ స్థానంలో ఉందని ఓర్మాక్స్ ప్రకటించింది. ఇప్పటికే ఈ సిరీస్ 2.8 మిలియన్ల వీక్షణలతో పాన్-ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టించింది. భాషా సరిహద్దుల్ని చెరిపేస్తూ అన్ని ప్రాంతాల ప్రేక్షకుల్ని 'మయసభ' మెప్పిస్తోంది. దేవా కట్టా, కిరణ్ జే కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మయసభ సిరీస్‌లో కాకర్ల కృష్ణమ నాయుడు (ఆది పినిశెట్టి పోషించారు), ఎంఎస్ రామి రెడ్డి (చైతన్య రావు) ప్రయాణాన్ని అందరూ చూసి ఆశ్చర్యపోయారు. వారిద్దరి మధ్య ఏర్పడిన బంధం, స్నేహంతో వేసిన అడుగులు, వారి గమ్యం, లక్ష్యం, రాజకీయ చదరంగం ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.



## క్రేజీ కింగ్స్ స్టూడియోస్ నూతన చిత్రం ప్రారంభం

రోహిత్ వర్మ కథానాయకుడిగా రియా సుమన్ నాయికగా నటిస్తోన్న నూతన చిత్రం మంగళవారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. క్రేజీ కింగ్స్ స్టూడియోస్ ఎల్.ఎల్.పి. బేనర్ లో నజీర్ జమాల్ నిర్మిస్తుండగా, గోవిందరెడ్డి చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. హీరో హీరోయిన్లపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి విజయ్ కనకమేడల క్లాప్ కొట్టగా, సీనియర్ దర్శకుడు రామ్ ప్రసాద్ కెమెరా స్విచాన్ చేశారు. మరో దర్శకుడు మల్లిఖార్జున గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కనకాల, ప్రగతి, వర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిత్రం గురించి నిర్మాత నజీర్ జమాల్ మాట్లాడుతూ.. తెలుగులో నాకిది మొదటి సినిమా. కథ విన్న తర్వాత బాగా నచ్చి సినిమా చేయడానికి ముందుకు వచ్చాను. రోహిత్ హీరోగా నటిస్తున్నాడు. ఇందులో పాటలు అద్భుతంగా వుంటాయి. దర్శకుడు కథకు అనుగుణంగా నటీనటుల ఎంపిక చేయడం జరిగింది. కథానాయకుడు రోహిత్ వర్మ మాట్లాడుతూ.. దర్శకుడు అద్భుతమైన కథ చెప్పారు. ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా వుంది. సినిమాకి సీనియర్ సాంకేతిక సిబ్బంది పనిచేస్తున్నారు. తెలుగు ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలని నా మనసులో కోరిక వుండేది. ఈ చిత్రంలో అది కుదిరింది. చిత్రం కోసం తెలుగు బాగా నేర్చుకుంటున్నాను. అందరూ మెచ్చే సినిమా అవుతుందని నమ్మకం ఉంది. నటుడు నిఖిల్ దేవేదుల మాట్లాడుతూ.. ఈ రోజు మంచి ముహూర్తంతో ప్రారంభించినందుకు ఆనందంగా వుంది. చక్కటి పాత్రను పోషిస్తున్నాను. అందరూ ఆశీస్సులు కావాలి. నటి అక్షర మాట్లాడుతూ.. సినిమాలో భాగమైనందుకు ఆనదంగా వుంది. అందరూ చూడతగ్గ సినిమా ఇది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044